# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 17, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- I నంబరు --3

శక సంవత్సరము - 1926, మాఘం - 28

## THURSDAY, THE 17th FEBRUARY, 2005

**12 L.A. III S. VOL-- I No. - 3**

28 - Magh , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మూడవ సమావేశపు : మూడవ రోజు )
గురువారము, ఫిబ్రవరి **17, 2005**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**17-2-2005**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రత్యేక ప్రస్తావన
4. సంతాప ప్రతిపాదనలు
    1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ మల్లాది స్వామి గారి మృతి పట్ల
    2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ యలమంచలి నాగేశ్వరరావు గారి మృతి పట్ల
    3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి. వెంగళ రావు గారి మృతి పట్ల
    4. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ రాజి రెడ్డి గారి మృతి పట్ల
    5. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. నారాయణ గారి మృతి పట్ల
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
6. సభా సమక్షంలో పెట్టబడిన పత్రములు
7. సభా కార్యక్రమము
8. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు


---------

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received Adjournment Motion given notice of by Sri Paturu Ramayya and others regarding the disconnection of power to the Scheduled Castes and Scheduled Tribes Colonies directly at the transformers effecting the supply of water for drinking and agricultural purposes is disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding the need to discuss the irregularities in recruitments and the implementation of Girglani Commission Report is also disallowed.

The other Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi regarding the theft of Alam-E-Mubarak from Ashurkhana in Hyderabad City and the need to restore the same before 10th Moharram is also disallowed.

The other Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the situation arising out of violation of G.O.Ms.No.610 and the Report submitted by the Girglani Commission is also disallowed.

The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding the implementation of African Agriculture Project of Mr.C.C.Reddy, Advisor to Government for sending the farmers to Africa is also disallowed with the request to Members to explore the possibilities of coming in a different form. Now, let us take up the question hour.

(ఈ సందర్భంగా సి.పి.ఐ., సి.పి.ఐ(ఎం), ఎమ్.ఐ.ఎమ్. సభ్యులు తమతమ సీట్లనుండి నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : సర్ గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ ఇంప్లిమెంట్ కాలేదు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్(కర్నూల్) : ఎస్.సి., ఎస్.టి. కాలనీల కరెంట్ కనెక్షన్ తీసేస్తున్నారు సర్.

MR. SPEAKER: We will find a way out. రూల్.304 మరియు రూల్.74 క్రింద చర్చలు త్వరలో టేకప్ చేస్తున్నాము. ఏ రూల్‌క్రింద రావాలో మీరు ఎక్స్‌ప్లోర్ చేయండి.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI ( chandrayanagutta): There was a theft of Alam-E-Mubarak from Ashurkhana.

MR.SPEAKER: Home Minister is not here Akbaruddin Owaisi Sab. Once, the Home Minister comes, I will call him to my office and I will sort it out with you.

(శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి ఈ సందర్భంగా తన స్థానంలో ఆసీనులయ్యారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ప్రభుత్వం నుండి స్పందన రావాలి. 610 జి.ఓ. విషయంలోగాని, ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు కరెంట్ సప్లై విషయంలోగాని కాంట్రవర్సీ ఏమీలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: ఆల్‌రెడీ గవర్నమెంట్ అంగీకరించింది. ఒక్క మాట చెప్పమనండి సర్.

మిష్టర్ స్పీకర్: చెబుతారు. మీరు రూల్ 304 లేక 74 క్రింద రండి. We will take up the Question Hour now. Kindly cooperate. Venkat Reddy Garu, you kindly explore the Rule position under Rule 304 and Rule 74. We will finalise the date. We will take it up. Yes, it is important. I agree with you. We will take it up under the right rule.

శ్రీ నోముల నర్సింహయ్య: చాలా టైమ్ పడుతుంది సర్. వారు చీకటిలో మ్రగ్గుతున్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అసెంబ్లీలో రిపోర్ట్ పెట్టారు. దానిపైన చర్చకు అవకాశం కల్పించండి.

(అంతరాయం)

MR. SPEAKER: Kindly take your seat. క్వశ్చన్ అవర్ చాలా ఇంపార్టెంట్. We will take it up. మీకు వేరే రూల్‌క్రింద ప్రొవిజన్స్ ఉన్నాయి. ఆ విషయం మీకు కూడా తెలుసు. వేరే రూల్‌క్రింద వస్తే నేను పర్మిట్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మేము కాదని అనటంలేదు. గవర్నమెంట్ ఇచ్చిన ఆర్డర్స్ ఫీల్డ్ లెవెల్లో ఇంప్లిమెంట్ కావటంలేదు.

MR. SPEAKER: We will take it up under different form. It is important. I understand. I am not disputing. దయచేసి వేరే రూల్‌క్రింద రండి. I will permit you.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: కరెంట్‌వారు వినటంలేదు. వారి కాలనీలు చీకట్లో మ్రగ్గుతున్నాయి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ప్రభుత్వం గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్ సభలో ప్రవేశపెట్టింది. ఆ రిపోర్ట్‌పై ఎప్పుడు చర్చిస్తారో చెప్పమనండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: సభ బయట ఒక మాట చెబుతున్నారు. అదే మాట సభలో కూడా చెప్పమనండి.

MR. SPEAKER: You explore different Rules available for you. We will find a way out. ఆ పరిష్కారం మీకు నేను చెబుతాను. మీరు దయచేసి కూర్చోండి. You have to cooperate now. Kindly take your seat. I have told you that we will explore the possibilities. ఏ రూల్‌క్రింద చర్చించటానికి వీలుందో మనం ఎక్స్‌ప్లోర్ చేద్దాము. Kindly take your seats. All the issues are important. రూల్ ప్రకారం టేకప్‌చేయాలి. ఏ రూల్‌క్రింద టేకప్ చేయాలో మాట్లాడి ఫైనలైజ్ చేద్దాము. Under the right rule, I will permit you.

శ్రీ నోముల నర్సింహయ్య: మీరు మా మాట వినటంలేదని అనటంలేదు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ఇంప్లిమెంట్ కావటంలేదనేదే మా బాధ. టీ బ్రేక్ తరువాత ఒక మాట చెప్పమనండి, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: We will take it up. During tea break you can discuss with me. Kindly take your seat. Now, let us take up the Question Hour. ఆల్‌రెడి 10 నిమిషాలు అయిపోయింది. We will sort it out. But not in Adjournment Motion. Now please take your seats.

శ్రీ నోముల నర్సింహయ్య: టీ బ్రేక్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: We will finalise it during tea break.

శ్రీ చాడా వెంకటరెడ్డి: గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్ పెట్టారు. ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయమనండి. అన్నీ కాంట్రవర్సీలేని విషయాలే. ప్రభుత్వం ఆలోచిస్తోన్న విషయాలే మేము మాట్లాడుతున్నాము.

MR. SPEAKER: Definitely, we will find a way out. Let us not lose the question hour. I cannot allow a Debate. Take your seats. You have to cooperate with the Chair.

ఉ.8.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్ అలౌ చేశారు కాబట్టి ముందుగా క్వశ్చన్ అవర్ కు వెళదాం. గవర్నమెంట్ ఏమి చర్యలు తీసుంటుందనేది క్వశ్చన్ అవర్ తరువాత చెప్పడానికి అభ్యంతరం లేదు.ముందుగా క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌గా సాగనిద్దాం.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### వెలుగు పథకం అమలు

ప్రశ్న నెం.11(2067)

Sri Devineni Uma Maheswara Rao(Nandigama) Sri N.Amarnatha Reddy (Punganur) and Sri E.Pratap Reddy (Atmakur) - Will the Minister for Rural Development, Rural Water Supply and Employment Generation be pleased to state:

a) The stage at which the implementation of Velugu Project stands at present in the State;
b) The number of persons benefited through the said project in each district, till now; and
c) The number of beneficiaries to whom assistance is being provided during the current year?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT, (SRI D.SRINIVAS):

a) Velugu Project is under implementation in 864 mandals in 22 districts for improving the living standards of the poorest of poor. The programme covered 6 districts in the first phase, in 2000 and later in 2002 extended to the remaining 16 districts. Programme covers 441580 SHGs, 27350 federation of SHGs, known as village organizations and 792 federation of village organizations, known as Mandal Samakhyas. The cumulative expenditure under the project upto December 2004 is Rs.723.41 crores. It has been decided to integrate and complement

activities under Velugu Programme with activities of SGSY under a new comprehensive programme called Indira Kranthi Patham.

b) 1572993 beneficiaries have been covered under the project upto December 2004. A statement indicating the district wise persons benefited under the project is placed on the Table of the House.

c) The targeted number of persons proposed to be assisted under the project during this year is 496000.

**Statement giving the district wise number of beneficiaries upto December 2004 as referred in answer (b) of Starred Question No.2067**

| Programme | District | No.of Beneficiaries |
|---|---|---|
| DPRP (Velugu Phase-I) | | |
| | Adilabad | 259286 |
| | Vizianagaram | 179339 |
| | Srikakulam | 161035 |
| | Anantapur | 78142 |
| | Chittoor | 163278 |
| | Mahabubnagar | 162373 |
| | Sub-total | 1003453 |
| R.P.R.P. (Velugu Phase - II) | | |
| | Nalgonda | 50735 |
| | Karimnagar | 24352 |
| | Nizamabad | 15442 |
| | Ranga Reddy | 18233 |
| | Visakhapatnam | 28953 |
| | Guntur | 79482 |
| | Medak | 19862 |
| | Krishna | 73447 |
| | West Godavari | 45838 |
| | Warangal | 58724 |
| | Kurnool | 31757 |
| | East Godavari | 6977 |
| | Khammam | 38067 |
| | Prakasam | 28401 |
| | Kadapa | 12330 |
| | Nellore | 36940 |
| | Sub-total | 569540 |

Grand Total 1572993

---

శ్రీ ఎన్. అమర్‌నాథ రెడ్డి : అధ్యక్షా, నేను మంత్రి గారిని స్ట్రెయిట్‌గా అడిగేది ఏమంటే రాష్ట్రంలో గ్రామీణ పేదల శాతం ఎంత? రాష్ట్రానికి, కేంద్రానికి ఈ విషయంలో వున్నటువంటి లెక్కల్లో తేడా వుందన్న మాట వాస్తవమేనా?, డ్వాక్రా, వెలుగు అనే పేరుతో గతంలో వున్న పథకాలను రెండింటినీ విలీనం చేసి కొత్తగా ఇందిరా క్రాంతి పథం అనే పేరు పెట్టడం జరిగింది కాబట్టి దీని ద్వారా గతంలో కంటేఅదనంగా ఆర్థిక సహాయం చేపడుతున్నారా? ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కాంప్రహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం క్రింద డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ ఎంత ఇచ్చారు. పావలా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పారు. ఈ రుణాలు ఎంత మేరకు ఇచ్చారు. మండలాని కోటి రూపాయల చొప్పున రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆ మేరకు ఒక్కొక్క మండలానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? అసలు పావలా వడ్డీకే రుణాలు ఇస్తున్నారా?

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, కాంప్రహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 52 శాతం ఫ్యామిలీస్ బిలో పావర్టీ లైన్ కింద వున్నట్లు తేల్చడం జరిగింది. అదేరకంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం ఈ విషయంలో వాస్తవంగా కూడా డిఫరెన్స్ వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం ఇది 26 శాతం మాత్రమే వుంది. ఈ వ్యత్యాసం వల్ల కొంత ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవమే. అదే రకంగా పావలా వడ్డీకే రుణాలిస్తున్నారా అనే మాట అడిగారు. మేము చాలా స్పష్టమైన నిర్ణయం తీసుకొని ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఫస్ట్ జూలై, 2004 నుండి తీసుకున్న రుణాలన్నిటికి కూడా కేవలం మూడు శాతం వడ్డీకే రుణాలివ్వాలన్న నిర్ణయంతో దానికి ఒక క్లాజ్ పెట్టడం జరిగింది. అదేమంటే ఫస్ట్ ఇన్స్టాల్‌మెంటు నుండి చివరివరకు ప్రాంప్ట్‌గా పే చేసే వారికే ఇది వర్తిస్తుంది. ప్రాంప్ట్‌గా కట్టకుండా ల్యాప్స్ అయిపోయిన వారికి ఇది వర్తించకుండా వుండడానికి మేము బ్యాంకర్స్‌కు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ఏమిటంటే వాళ్లు ఎనిమిది, తొమ్మిది శాతం ఇంటరెస్ట్ క్యాలిక్యులేట్ చేసినా దానిలో నుండి to keep it at 3% whether it is 5% or 6%, whatever it is . ప్రభుత్వం భరిస్తుంది కనుక లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్స్ ఏవైతే వున్నాయో అంతవరకు పూర్తిగా లోన్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టిన వారికి టు దట్ ఎక్స్టెంట్ ప్రభుత్వం డైరెక్ట్‌గా బ్యాంకుకు పే చేస్తుంది. ఖచ్చితంగా మూడు శాతం వడ్డీకే రాష్ట్ర ప్రభుత్వం అంకితమైందన్న విషయంలో ఏ మాత్రం సందేహం లేదు.

(అధికార పక్షం వైపు నుండి చప్పట్లు ప్రతిపక్షం వైపు నుండి మోసం .... మోసం.... అంటూ అరుపులు)

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారిని రిప్లై పూర్తిగా చెప్పనివ్వండి.......

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, మోసం అని ఎందుకంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇందులో మోసం అనే పరిస్థితి తలెత్తదు. జూలై ఫస్ట్, 2004 నుండి లోన్స్ తీసుకున్న గ్రూప్స్ అంతిమ ఇన్‌స్టాల్‌మెంట్ వరకు టోటల్‌గా డబ్బు కట్టిన వారి విషయంలో మేము బ్యాంకర్స్‌కు సబ్‌స్క్రైబ్ చేయకపోతే మోసం అనడంలో అర్థం వుంది. కాని వాళ్లేదో ఊహించుకుంటే ఎలా అధ్యక్షా? ఏ ఆధారం ద్వారా అలా చెబుతున్నారు? డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి గవర్నమెంట్ ఈజ్ కమిటెడ్ టు దిస్. ఇంతకుముందు మేము ప్రామిస్ చేసిన విధంగా పావలా వడ్డీకే ఖచ్చితంగా రుణాలిచ్చి తీరతాం. దీనికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టడం జరిగింది. అదేమంటే ప్రాంప్ట్ పేమెంట్ చేసి న్యాయబద్దంగా ఫైనల్ ఇన్‌స్టాల్‌మెంట్ వరకు కట్టేవారికే ఇది పరిమితం చేశాం తప్ప ఎగ్గొట్టే వారికి కాదు అధ్యక్షా, దానిలో తప్పేం లేదు. అదేవిధంగా ఈ సి ఐ పి క్రింద అలొకేషన్ 2004-2005 సంవత్సరానికి రు.304 కోట్లు, రివాల్వింగ్ ఫండ్ కింద రు.20 కోట్లు ఆల్‌రెడీ గ్రూప్స్‌కు రిలీజ్ చేయడం జరిగింది. వారు ఎస్ జి ఎస్ వై , వెలుగు రెండింటిని విలీనం చేయడం వల్ల అదనంగా వచ్చిన అడ్వాంటేజ్ ఏమిటనే మాట మాట్లాడారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత వీటన్నిటినీ బాగా స్టడీ చేసి, రెవ్యూ చేసినతరువాత వెలుగు పేరుతో ఒక ప్రోగ్రాం, పావర్టీ ఎలిమినేషన్ అనే పేరుతో మరొక

ప్రోగ్రాంవుండడం, అదేవిధంగా వెలుగు ప్రోగ్రాం కొన్ని మండలాలలో మాత్రమేఅమలు జరుగుతుండడం వల్ల కన్‌ఫ్యూజన్ వస్తున్న విషయాన్ని గుర్తించివీటన్నిటినీ కన్వర్జెన్స్ ద్వారా సినర్జైజ్ చేసి ఎఫెక్టివ్‌గా రాష్ట్రంలోని మహిళలు అందరినీ ప్రోత్సహించి గ్రూప్స్‌గా ఫార్మ్ అయిన వారికి సహాయం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ఏ రకంగా చేయాలన్నది గైడ్‌లైన్స్ ఆర్ వర్క్డ్ ఔట్ .

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలోని పూరెస్ట్ ఆఫ్ పూర్‌ను ఎలిమినేట్ చేసే ఒక మంచి కార్యక్రమం ఇది. నేను రెండు, మూడు విషయాలను చెప్పదలచుకున్నాను. మా కర్నూలు జిల్లాలో 54 మండలాలుండగా వెలుగు ప్రోగ్రాం క్రింద 8 మండలాలనుఒమిట్ చేసి కేవలం 46 మండలాలను మాత్రమే తీసుకోవడం జరిగింది. ఒమిట్ చేసిన 8 మండలాలను కూడా ఈ ప్రోగ్రామ్ క్రింద తీసుకుంటారా? ఈ ప్రోగ్రాం క్రింద కన్సల్టెంట్స్‌ను పెట్టి వేలాది రూపాయలను వారికి దారాదత్తం చేసిన మాట వాస్తవమేనా? వెలుగు ప్రోగ్రాం క్రింద ఎమ్ బి కేసులు, వి బి కేసుల క్రింద ఒక్కొక్క మండలంలో వేలాది రూపాయల చొప్పున చెల్లిస్తూ సుమారు రు.10, 12 లక్షలు ఖర్చు పెట్టిన విషయం వాస్తవమేనా? ఈ ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటారా?ఈ వెలుగు ప్రోగ్రాంను ఇంప్లిమెంట్ చేయడానికి మండల్ లెవెల్‌లో మండలాభివృద్ధి అధికారులకు అధికారం ఇస్తూ ఎమ్ ఎల్ ఎ ల కంట్రోల్‌లో చేయడానికి అవకాశముందేమో మంత్రిగారు తెలియచేస్తారా?
ఉ.8.50

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతాప్‌రెడ్డిగారు మాట్లాడుతూ left over mandals of Velugu Programme ను ఈ కార్యక్రమం క్రింద టేకప్ చేస్తారా? అని అడిగారు . థర్డ్ ఫేజు కొరకు వరల్డ్ బ్యాంకు అధికారులతో చర్చలు జరిగాయి and I am confident that will be successful. Meanwhile ఈ synergisation , convergence జరిగిన తర్వాత ఈ కార్యక్రమం లేకుండా వుండే మండలం ఏదీ కూడా వుండదు, ఎస్‌జిఎస్‌పై కార్యక్రమాలు ఉండే ఉంటాయి. ఈ రెండూ synergisation చేసిన తర్వాత ప్రతి మండలం కూడా కవర్ అవుతుంది. అదనంగా మనం అసిస్టెన్స్ తెచ్చుకోవడానికి వరల్డ్ బ్యాంకు టీముతో మనం మాట్లాడడం జరిగింది, చర్చలు జరిగాయి, వాళ్లు కూడా పాజిటివ్‌గా వున్నారు. ఆ మండలాలకు అదనంగా డబ్బు వస్తుందనే విశ్వాసం నాకుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉద్యోగస్తుల గురించి అడిగారు. వాస్తవంగా ఈ ప్రోగ్రాము Society for Elimination of Rural Poverty(SERP) ద్వారా ఇంప్లిమెంటు అవుతోంది. ప్రభుత్వం మరియు వరల్డ్ బ్యాంకు అధికారులు కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసి Poverty Elimination Programme లో ఏ రకమైన ఒత్తిడులకు లొంగకుండా జాగ్రత్తగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సొసైటీ ద్వారా అమలు చేయడం జరుగుతోంది . ఈవిధంగా జరుగుతున్న తరుణంలో గైడ్‌లైన్స్ ప్రకారం కొన్ని రిక్రూట్‌మెంట్స్ జరిగాయి. Women empowermet కు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఇదేదో కొత్తగా ఈనాడు వచ్చింది కాదు, రాజీవ్ గాంధీగారు కన్న కలలను పి.వి. నరసింహారావుగారు సాకారం చేశారు. 1992లో మహిళలకు సంబంధించి డ్వాక్రా కార్య క్రమం ఈ దేశంలో వచ్చింది. ఆ తర్వాత వారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు నేను రూరల్ డెవలప్‌మెంటు మినిష్టర్‌గా ఉంటిని. అన్ని జిల్లాలలో అది మెల్లమెల్లగా డెవలప్ అవుతూ వచ్చింది. మన దగ్గర 1994-95 లో అనుకుంటా, నెల్లూరు, కర్నూలు లో రెండు బ్రహ్మాండమైన ఎస్‌జిఎస్‌హెచ్ కార్యక్రమాలు జరిగాయి. కర్నూలు ప్రోగ్రాముకు పి.వి. గారు ప్రధానమంత్రి హోదాలో వచ్చి మీటింగులో అడ్రస్ చేయడం జరిగింది. అదే సందర్భంలో యాంటీ లిక్కర్ మూవ్‌మెంట్ గాని, ఇంకొకటి కానివ్వండి వీటికి సంబంధించి women movements వచ్చిన దృష్ట్యా ఒక ఎన్‌లైటెన్‌మెంటు వచ్చి మహిళలకు సంబంధించిన విషయాలపై ఫోకస్ వచ్చి ఎస్‌హెచ్‌జిఎస్ గ్రూపుల ఫార్మేషన్ పెద్ద ఎత్తున జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకునే కొన్ని రిక్రూట్‌మెంట్స్ జరిగాయి. ఇప్పుడు కన్‌వర్జెన్స్ జరిగి రెండూ ఒకటై కామన్ ప్రోగ్రాము అవుతోంది గనుక దానిలో భాగంగా review of the employees జరుగుతుంది. దీంట్లో సాధ్యమైనంతవరకు తగ్గించుకునే అవకాశాలున్నాయి. As far as Velugu is concerned,ఇది పర్మనెంట్ ప్రోగ్రాము కాదు గనుక , దీనికి సంబంధించిన పోస్టులన్నీ కూడా టెంపొరరీ పోస్టులే. ఏ రోజైనా దీన్ని

రెవ్యూ చేయక తప్పదు.  Basically our commitment is women empowerment అని చెప్పడమే కాదు , వారికి ఏవిధంగా నైతే స్థానిక సంస్థలలో  అధికారాలు ఇచ్చామే అదే రకంగా  అన్ని విధాలా వారికి పవర్ వచ్చే విధంగా వ్యవహారం చేయడానికి ఎంత స్టాఫ్ అవసరమో, ఏ రకమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలో ప్రభుత్వం వాటిని తప్పకుండా తీసుకుంటుంది .  ఒక్క రూపాయి కూడా వృధా పోకుండా  తప్పకుండా ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి : సార్, నేను – మీరు ఎంత శాతానికి మహిళలకు రుణాలు ఇస్తున్నారు? అని మంత్రిగారిని స్ట్రెయిట్‌గా క్వశ్చన్ వేశాను.  దానికి మంత్రిగారు  సమాధానం చెప్పకుండా తిరకాసు సమాధానం చెబితే ఎలా?   అదే విధంగా ఎంత మందికి ఈ నూతన విధానం ద్వారా  మీరు లోన్లు ఇచ్చారు?  2004–2005 లో ఎన్ని కోట్ల వడ్డీ రాయితీ మీరు తిరిగి ఇవ్వడం జరిగింది? ఈరోజు వరకు మహిళల దగ్గర టోటల్‌గా ఎంత కార్పస్ ఫండ్ వుంది?  దయచేసి మంత్రిగారు ఈ ప్రశ్నలకు కరెక్ట్‌గా, స్ట్రెయిట్‌గా సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, జవాబు చెబితే అది స్ట్రెయిట్‌గానే ఉంటుంది.  ఒక మాట క్లియర్‌గా చెబుతున్నాను,  ప్రభుత్వం కాదు వడ్డీకి ఇచ్చేది,  బ్యాంకర్స్ ఇస్తారు లోన్లు వడ్డీకి.  వాళ్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం లోన్లు  ఇస్తే, దానికి సంబంధించి మూడు శాతం వడ్డీని ప్రభుత్వం మహిళా గ్రూప్స్‌తో  పే చేయించి తక్కిన సుమారు ఆరు శాతం వడ్డీని బ్యాంకర్స్‌కు ప్రభుత్వం రియాంబర్స్ చేస్తుంది.  ఇది జూలై 01, 2004 నుంచి స్టార్ట్ అయింది, ఎంత ఇచ్చారు, ఎంత ఎమౌంట్ పే చేశారు, ఎంత రియాంబర్స్ చేశారనే ప్రశ్న ఇప్పుడే ఉత్పన్నం కాదు.  దాని కొరకు కావలసిన డబ్బును మా  కాలిక్యులేషన్స్ ప్రకారం కేటాయించి పెట్టడం జరిగింది.  కనుక దీంట్లో ఎటువంటి ఇబ్బంది ఉండదు.  ఫైనల్‌గా  మూడు శాతం కంటె ఎక్కువ వడ్డీని ఎస్‌హెచ్‌జి మహిళలు  కట్టే ప్రసక్తే లేదు.  ఈ సంవత్సరానికి సంబంధించి 4.96లక్షల టార్గెట్‌ను ఫిక్స్ చేసుకున్నాం .  దానికి సంబంధించి ఆల్‌రెడీ 70 శాతం అఛీవ్‌మెంట్ జరిగింది.  దానికి ఎలోకేట్ చేసిన డబ్బులో  2003–2004 లో ఎస్‌హెచ్‌జిఎస్ –బ్యాంకింగ్ లింకేజెస్ ద్వారా  752.99 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది.  అదే రకంగా 2004–2005కు సంబంధించి జనవరి, 2005 వరకు 852.13కోట్లు ఇవ్వడం జరిగింది.  మండలానికి సుమారుగా కోటి రూపాయల వరకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఇస్తామనే మాముఖ్యమంత్రిగారి కమిట్‌మెంటు వుంది కాబట్టి  దాన్ని బేస్ చేసుకుని రూ. 1100 కోట్ల నుంచి రూ. 1200 కోట్ల వరకు టార్గెట్ పెట్టుకున్నాం .  దాంట్లో  upto Rs.850 crores, we have achieved.  By  31st of March, Rs.1158 crores to Rs.1200 crores అఛీవ్ చేస్తామనే విశ్వాసం వుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) :  సార్, మీద్వారా రెండు విషయాలపై క్లారిటీ ఇవ్వాలని  మంత్రిగారిని అడుగుతున్నాను.  వారు తప్పకుండా క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది.  ఈ పావులా వడ్డీ విషయానికి సంబంధించి  ఈరోజు రాష్ట్రంలో  మహిళలందరూ చాలా కన్‌ఫ్యూజన్‌లో వున్నారు.  పావులా వడ్డీకి  రుణాలు ఇస్తామని ఒక జీ.ఓ . ఇచ్చి మీరు గొప్పగా చెప్పుకుంటున్నారే తప్ప దాని వల్ల ఎటువంటి ప్రయోజనం కలగడం లేదు.  మీరు పెట్టిన నిబంధనల వల్ల రాష్ట్రంలో ఒక్క సంఘానికి కూడా పావులా వడ్డీకి  రుణాలు వచ్చిన పరిస్థితి లేదు.  మీరు జూలై 01, 2004  నుంచి పావులా వడ్డీకే స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తామని చెప్పి జీ.ఓ. జారీ చేశారు కదా, ఇంతవరకు  ఈ రాష్ట్రంలో  ఎన్ని  మహిళా గ్రూపులకు  పావులా వడ్డీతో  రుణాలిచ్చారు?  మీరు అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలు పూర్తయింది.  మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత  ఏఏ జిల్లాలకు వెలుగు పథకం ద్వారా ఎంతెంత డబ్బులు కేటాయించారు?  మీరు ఈ వెలుగు పథకాన్ని  ఇందిరాప్రభ గా మార్చవలసిన అవసరం ఏమొచ్చింది?  ఇది మీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం కాదా?  చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్ :  అధ్యక్షా, క్లారిటీ అంటే ఏమిటో నాకర్థం కావడం లేదు.  నేను ఇంతకు ముందు చాలా  క్లారిటీతో చెప్పాను. జూలై 01, 2004 నుంచి ఎస్‌హెచ్‌జి లకు మూడు శాతం వడ్డీని వర్తింపజేయాలని నిర్ణయం తీసుకుని ప్రభుత్వం జీ.ఓ. జారీ

చేయడం జరిగింది. దాన్ని ఇంప్లిమెంటు చేయడం కోసం క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం . మూడు శాతానికే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం బ్యాంకర్స్‌కు చెప్పలేదు. Remaining 6% interest Government భరిస్తుందని చాలా క్లియర్‌గా చెప్పాను. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను, బ్యాంకర్స్ ఈ గ్రూపులకు లోన్స్ ఎడ్వాన్స్ చేయడానికి ఎంతో ధైర్యంగా ముందుకు వస్తున్నారు.
ఉ.9.00

రీపేమెంట్ అబౌట్ 95 శాతం కనుక ప్రభుత్వం ప్రాంప్ట్ పేమెంట్‌ను ఎంకరేజ్ చేయడానికి సమయస్ఫూర్తితో ఈ విధంగా చేశాము. లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రుణం తీసుకోవడానికి సంవత్సరం ఉంటుంది. జూలై నెల నుండి మొదలైంది. ఈ సంవత్సరం ఎంత డబ్బు ఇచ్చామని అడిగితే తప్పకుండా సమాధానం చెబుతాము. లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో అడ్జస్ట్‌మెంట్ ఉంటుంది. కనుక దట్ క్వశ్చన్ డజ్‌నాట్ ఎరైజ్ నౌ. రాజకీయ దివాలాకోరుతనం ఏమిటి? రాజకీయంగా ఉపయోగించుకోదలచుకోలేదు. టోపీలు ఇచ్చి కాన్‌ఫరెన్సులు పెట్టి, తెలుగుదేశం కార్యకర్తల్లాగా వినియోగించుకోదలచుకోలేదు. మీరు ఏమి చూసి కన్‌వర్‌జెన్సు అంటున్నారు. That is for proper implementation. This Government is for the upliftment of the poorest of the poor. దీని ద్వారా ఈ రాష్ట్రంలో బ్రహ్మాండమైన రిజల్ట్సు వస్తాయని ఈ సభకు మీ ద్వారా హామీ ఇస్తున్నాను.

/అంతరాయం/

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు ఒక మాట చెప్పారు. డ్వాక్రా సంఘాల రీపెమెంట్సు బాగున్నాయి, బ్యాంకర్సు ముందుకు వచ్చి డబ్బులు ఇస్తున్నారని చెప్పారు చాలా సంతోషం . డ్వాక్రా సంఘాలు భారత దేశంలో ఎన్ని ఉన్నాయి? అందులో ఆంధ్ర దేశంలో ఎన్ని ఉన్నాయి? ఎవరు పెట్టారని కాదు. మీరు పెట్టారని చెప్పుకుంటే మాకు నష్టం లేదు. ఎవరి పీరియడ్‌లో డ్వాక్రా సంఘాలు వచ్చాయో , ఏ విధంగా ముందుకు పోయాయో రాష్ట్రంలో ఉండే మహిళలకు తెలుసు. ఎంత సమర్థవంతంగా రన్ చేశారనేది ఇంపార్టెంట్. ఈ సంవత్సరం కార్పస్ ఫండ్ ఎంత వస్తుంది? మైక్రో క్రెడిట్ కోసం పెట్టడం జరిగింది. వాళ్లంతా పొదుపు చేసి ఆ డబ్బులను రొటేట్ చేసుకోవడం దానికి మనం కార్పస్ ఫండ్‌ను ఇవ్వడం . ఈ సంవత్సరం ఎంత పొదుపు చేశారు? ఈ సంవత్సరం ఎంత కార్పస్ ఫండ్ ఇచ్చారు? రివాల్వింగ్ ఫండ్ ఎంత ఇచ్చారు? ఎకానామిక్ కనెక్టివిటీ ద్వారా ఆర్థికంగా ముందుకు పోవడం కోసం వెలుగు ప్రాజెక్ట్ తీసుకువచ్చాము. ఆ ప్రాజెక్టు ఎవరు తెచ్చారో అందరికీ తెలుసు. రు.2200 కోట్లు వచ్చింది. ఈ సంవత్సరం మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని గ్యాస్ కనెక్షన్సు ఇచ్చారు? ఇంతకు ముందు ఎన్ని ఇచ్చారు? ఇప్పుడెన్ని ఇచ్చారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఏమి చెప్పారు? మీరు సబ్సిడీ ఇస్తామన్నారు, ఇచ్చారా? ఇవ్వకపోతే కారణం ఏమిటి? వెలుగు ఫండ్సు రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ ఎంత? ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని అడుగుతున్నాను. ఆల్ ఇండియా లెవెల్‌లో డ్వాక్రా పెట్టారని అన్నారు. డ్వాక్రా అంటే డెవలప్‌మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్ అని చాలా స్పష్టంగా పెట్టాము. ఆల్ ఇండియా లెవెల్‌లో డ్వాక్రా పేరుంటే ఇందిరా క్రాంతి అని పేరు పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది? పేర్లు మార్చినంత మాత్రాన ఏమి వస్తుంది? కావాలంటే ఒకటే కార్యక్రమం చేయవచ్చు. డిఆర్‌డిఎ, వెలుగు మార్చి డ్వాక్రాలో పెట్టాము. డ్వాక్రా సంఘాల యొక్క స్వయం ప్రతిపత్తి పోయేలా చేయవద్దు. మేము మీటింగ్సు పెట్టి మోటివేట్ చేసి ఏ రాష్ట్రంలో లేని విధంగా వాటిని అభివృద్ధి చేశామనేది వాస్తవము.

/అంతరాయం/

MR. SPEAKER : I request the Minister to answer the points which are relevant to the question. He may not answer the points, which are not relevant.

శ్రీ డి.శ్రీనివాస్ః వారు చాలా వివరంగా ప్రశ్న అడిగారు. అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాము. వారు ఇప్పుడు న్యూమరికల్ అడిగారు. I will have to collect and give it to him. So, it will take some time. డ్వాక్రా అనే స్కీము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబందించింది. డ్వాక్రా అనేది ఒక ప్రోగ్రామ్ పేరు, సర్ప్ మొదలైనవాటిలాగా. దానిలో అనుమానం లేదు. Convergence of these two programmes was done to avoid duplication. కొన్ని గ్రామాలలో ఆ రెండు గ్రూపులలో ఆదాయం పొందుతున్న వారున్నారు. అందుకని ఈ కార్యక్రమాన్ని ఎఫెక్టివ్‌గా చేయడానికి కన్వర్జెన్స్ చేయడం జరిగింది. ప్రభుత్వం కార్యక్రమాలు పెట్టినప్పుడు ఏ రకమైన పేర్లు పెట్టాలో, ఏమి చేయాలనేది ప్రభుత్వానికి అధికారం. So, that is left to the Government. మేము ఈ ప్రోగ్రామ్‌ను చిత్తశుద్ధితో చేస్తున్నాము.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, పి.వి. నర్సింహా రావుగారు ప్రధాన మంత్రిగా ఉండాగా డ్వాక్రా కార్యక్రమం పెట్టడం, బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు 1997లో డ్వాక్రా పేరును తీసి వేయడం వారికి తెలియదేమో, కాని ప్రజలకు తెలుసు. తెలియకపోతే ఇప్పుడైనా తెలుసుకోండి. ఈ పావలా వడ్డీ అనే కాన్సెప్ట్ ఎలా వచ్చిందంటే, మేము ప్రతిపక్షంలో ఉండి చాలాసార్లు ప్రజలలోకి వెళ్లినపుడు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు చెందిన మహిళలు అడగడం జరిగింది. తాము నానా కష్టాలు పడి ఒకటి లేక రెండు రూపాయలు పొదుపు చేసుకుంటే వాటిపై బ్యాంకు కేవలం 25 పైసలు మాత్రమే వడ్డీ ఇస్తుంది. తాము బ్యాంకు వద్ద అప్పు తీసుకుంటే రు.1.25 పై. ముక్కు పిండి వసూలు చేస్తున్నారని , ఇంత అన్యాయమేమిటని అన్నారు. తమ సంపాదన వడ్డీ కట్టడానికి కూడా చాలడం లేదని వాపోయారు. తాము పొదుపు చేసిన వాటిపై బ్యాంకులు ఎంత వడ్డీ ఇస్తున్నాయో, తమకు కూడా అప్పు ఇచ్చేటప్పుడు అంతే వడ్డీకి అప్పు ఇప్పించే ఏర్పాటు చేయమని ప్రజలలోకి వెళ్లినప్పుడు చాలాసార్లు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, మహిళలు అడిగారు. ఎన్నికలకు ముందు వాగ్ధానం చేశాము. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే పదవిలోకి వచ్చిన వెంటనే బ్యాంకుల ద్వారా డబ్బు ఇప్పించే ఏర్పాటు చేస్తామని అన్నారు. మే 14వ తేది అధికారంలోకి వచ్చాము. వచ్చిన నెలన్నరకు ఈ కార్యక్రమం మొదలు పెట్టాము. పోయిన సంవత్సరం జూలై నెల నుండి ఈ కార్యక్రమం అమలు పెట్టాము. బ్యాంకులకు నిర్ద్వందంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఉత్తర్వు ఇవ్వడం జరిగింది. జూలై 1 వతేది నుండి ఇచ్చిన బాకీలపై కేవలం 25 పైసలు వడ్డీ ఇచ్చేట్టు ఏర్పాటు చేయండని చెప్పాము. డ్వాక్రా గ్రూపులకు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుండి వసూలు చేసేటప్పుడు పావలా వడ్డీ తీసుకోమని చెప్పాము. లోన్ రీపేమెంట్ ప్రాంప్ట్‌గా చేసిన వారికి 25 పైసలు వడ్డీ వసూలు చేయండి. మిగిలిన వడ్డీ ఎంత అవుతుందో చెబితే ప్రాంప్ట్‌గా రీపేమెంట్ చేస్తామని చెప్పడం జరిగింది.

ఉ.9.10

అధ్యక్షా, పోయిన సంవత్సరం జూలై నెల 1వ తారీఖు నుండి ఇచ్చాము. వీటికి సంబంధించి ఈ సంవత్సరము జూలై 1 నుండి రీపేమెంట్స్ మొదలు అవుతున్నాయి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఈ సంవత్సరము జూలై 1వ తారీఖు నుండి ప్రతి నెలా ఎంత అయితే ఏఏ మేరకు, ఏఏ బ్యాంకులకు ఇవ్వాలో ఆ మేరకు ఇస్తాము. దీని వల్ల, ఈ పావలా వడ్డీ కట్టే దాని వలన ఎంత ఎక్కువ లాభం వచ్చినది అనే విషయాన్ని ఆ రోజు చంద్రబాబు నాయుడికి తెలియకపోయినా కనీసం ఈ రోజు అయినా తెలుసుకోమని కోరుతున్నాను. పావలా వడ్డీకి రుణం ఇస్తున్నామని అంటే అది కూడా ప్రాంప్ట్ రీపేమెంట్‌గా ఇస్తున్నామని అంటే రుణం తీసుకొనే వారిలో డిసిప్లెయిన్ వస్తుంది. రుణం సక్రమంగా కడితే పావలా వడ్డీనే వర్తిస్తుందంటే రుణగ్రహీతలు ఏ ఒక్కరు కూడా రుణాన్ని ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా కట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ విధంగా కడుతున్నారు కాబట్టే బ్యాంకర్లు మరింత ఎక్కువగా ముందుకు వచ్చి రుణాలను ఇచ్చే ఏర్పాట్లను చేస్తున్నారు. పోయిన

సంవత్సరము ఒక్కొక్క మండలములో సగటున ముప్ఫయి, నలభై లక్షల రూపాయిలు కూడా రుణం ఇవ్వకపోతే ఈ సంవత్సరము ఖచ్చితంగా రాజీవ్ పావలా వడ్డీకి అంటే మూడు శాతం వడ్డీకి ఇవ్వడం వల్లనే ఒక్కొక్క మండలములో బ్యాంకులు కోటి నుండి కోటిన్నర రూపాయల నుండి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంవత్సరము పన్నెండు వందల కోట్ల రూపాయల టార్గెట్ పెట్టుకున్నాము. ఈ విధంగా రెగ్యులర్ టార్గెట్‌గా రుణం ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది కాబట్టి ఈ సంవత్సరము పన్నెండు వందల కోట్ల రూపాయల టార్గెట్ అవుతుంది. వచ్చే సంవత్సరము మరొక యాభై, అరవై శాతం అంటే 1800 నుండి 2000 కోట్ల రూపాయలను డ్వాక్రా మహిళలకు రుణం ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. Bankers are very eager to give away loans. చాలా ముందుకు వస్తున్నారు. ఇది టోటల్‌గా ఒక మంచి సిస్టం, ఒక మంచి డిసిప్లయిన్ సిస్టంగా తయారైనది. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. ఈ సంవత్సరము పన్నెండు వందల కోట్ల రూపాయలను మేము టార్గెట్‌గా పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రుణాలుగా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తే, అందులో 8,530 కోట్ల రూపాయలను ఇప్పటికే ఎఛీవ్ చేశాము.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ఖచ్చితంగా 850 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేశాము. 1200 కోట్ల రూపాయలు ఖచ్చితంగా పూర్తి చేస్తాము. మేము ఇంతకు ముందు వున్న the so called Dwacra -- డ్వాక్రా అనే కార్యక్రమాన్ని 97వ సంవత్సరములో ....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

You can thank your B.J.P. Government. మీకు సపోర్ట్ చేసిన బి.జె.పి., గవర్నమెంట్‌కి థ్యాంక్స్ చెప్పండి. 97వ సంవత్సరములోనే డ్వాక్రా అనే పేరు తీసివేశారు. మీకు తెలియదేమో గాని అయిపోయింది. ఇప్పుడు వున్న ప్రోగ్రాం ప్రకారం సెల్ఫ్-హెల్ప్ గ్రూప్స్‌ను, వెలుగు గ్రూపును, వెలుగుకు సంబంధించిన గ్రూపులను కన్‌వర్జ్ చేసి దానికి సెనర్జీ చేయడం కోసం, సెనర్జిటిక్ ఎఫెక్ట్ కోసం మేము ఇందిరా ప్రభ పేరు పెట్టుకుంటే ఎవరు ఇచ్చారు అధికారం అని అంటారు. ఎవరు ఇచ్చారు చంద్ర బాబు అధికారం ఇది? మీరు చేసిన మోసాలు మహిళలు చూసి ఇక మాకు చంద్రబాబు నాయుడు పరిపాలన వద్దు అంటే ఆ ప్రజలు ఇచ్చిన అధికారం చంద్రబాబు. ఎవరు ఇచ్చారు అంటే మీ తండ్రిగారు ఇవ్వలేదు, మా తండ్రి గారు ఇవ్వలేదు, ప్రజలు ఇచ్చారు చంద్రబాబు. అధ్యక్షా, మేము చెప్పిన మాట మేరకు ఈ పావలా వడ్డీ అనే మాట మేరకు కమిట్ అయ్యి వున్నాము. తప్పకుండా చేస్తాము అనే విషయాన్ని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : I cannot allow debate on this. ఇది క్వొశ్చన్ అవర్. క్వొశ్చన్ అవర్‌ను డిబేట్‌గా మారిస్తే ఎట్లా? Already we have lost 45 minutes. ఈ రోజు ఫస్ట్ డే ఆఫ్ ఎజెండా స్టార్ట్ చేశాము. దీనిని చర్చించడానికి మీకు అనేక ఆప్షన్స్ వస్తాయి. ఇది ప్రశ్నోత్తరాల సమయం. It is not a debate. Take your seats now.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ప్రశ్న నెం.12( 2081)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా,...

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : I cannot allow a debate on this. The Leader of Opposition has made a query, to which the Chief Minister has responded. Let us close it here. This is question hour. If you want to debate on this, there are other ways left for you. But question hour cannot be converted into a debate. Let us leave it here. ఇది ప్రశ్నోత్తరాల సమయం. ఇంకా తొమ్మిది ప్రశ్నలు వున్నాయి. kindly cooperate. బడ్జెట్ వుంటుంది, గవర్నర్ అడ్రస్ వుంటుంది.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

MR. SPEAKER : The Leader of Opposition wanted the Chief Minister to react. The Chief Minister has reacted to it.

{Interruptions}

మీరు కూర్చోండి, నేను చెబుతాను. please take your seats. please sit down. మీరంతా గౌరవ సభ్యులు. దయచేసి గమనించాలి. ఇది ప్రశ్నోత్తరాల సమయం. We have to close it some where. In question hour, you can try to elicit answer but you cannot convert the question hour into a debate. ప్రశ్నోత్తరాల సమయంలో మీరు లేవనెత్తిన వాటిపైన మినిష్టరు గారు మాట్లాడారు, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడారు. If you feel that the issue is important for you, you can come in a different form. There has to be some procedure.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్థన్నపేట) : అధ్యక్షా, ప్రతిపక్షముగా మాకు మాట్లాడే అవకాశం లేదా? అది కూడా మేము అడగాలి.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి) : అధ్యక్షా, మాకు టైం లేదు అంటారు, ఇది చాలా అన్యాయం. మాకు ఎప్పుడు అవకాశం ఇస్తారు?

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. One minute, let me complete. క్వొశ్చన్ అవర్‌లో పది ప్రశ్నలు వుంటాయి. పది ప్రశ్నలు పూర్తి కావాలంటే by 9.30 we have to complete the question hour. ఒక్క గంటలో పూర్తి చేయాలి. ఒక్కొక్క ప్రశ్నకు మనం అరగంట చర్చిస్తే మిగతా ప్రశ్నలు మిగిలిపోతాయి. ప్రశ్నోత్తరాల సమయంలో డిబేట్ మాట్లాడడానికి వీలుండదు. అందువలన మీరు అడిగిన ప్రశ్నలకు, సూటిగా ఏవైతే ప్రశ్నలు అడిగారో దానికి మినిష్టరు గారు సమాధానం చెప్పాలని డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రశ్నను దాటి ఇర్రెలెవెంట్‌గా కూడా ఏదైనా అడిగితే మినిష్టరు గారి దగ్గర సమాచారం వుంటే వారు ఇవ్వడానికి వీలుంటుంది కాని ప్రతి ఒక్క ప్రశ్నను డిబేట్‌గా మారిస్తే ఒకే ప్రశ్నతో సమయం అంతా అయిపోతుంది. I request the House to cooperate on this matter.
ఉ.9.20

మనకు షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి, 304లు, 74లు అన్నీ ఉన్నాయి. ఎవరి పేరైతే లిస్ట్‌లో ఉంటుందో వారినే పిలవాలి. ఒక ప్రశ్నకు గంటల తరబడి మాట్లాడితే ఎట్లా? What about the other issues? This applies to every body.

(ఇంటరప్షన్స్)

ఒక్క నిమిషం కూర్చోండి కిషన్‌రెడ్డి గారు, kindly take your seat . Why should everything turn into conversy? మనం డిస్కస్ చెయ్యవలసినవి చాలా ఉన్నాయి. దీనితోనే పూర్తి కాదు కదా! మనకు గవర్నర్స్ అడ్రెస్ ఉంది, బడ్జెట్ ఉంది అన్నీ ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

I am sorry, I request everybody to kindly cooperate with the chair. Now onwards, preference will be given to the Members listed only. Almost one hour has taken for this question. దయచేసి మీరు కూర్చోండి. Please take your seats.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, మా రిక్వస్ట్ ఏమిటంటే, క్వశ్చన్ వరకు ఎలవ్ చెయ్యండి. పొలిటికల్ స్పీచెస్ కాదు.

MR. SPEAKER: I have given a very clear direction to the Minister. మినిస్టర్ గారు జవాబు చెప్పినప్పుడు చెప్పాను, క్వశ్చన్ అవర్‌లో డిబేట్ జరగదు. క్వశ్చన్‌కి రిలవెంట్‌గా ఉన్న దానికే మినిస్టర్ గారు జవాబు చెప్పాలి. If your are not satisfied with the reply, you are left with various options. This rule applies to every body. ఒక ప్రశ్నకు ఒక గంట తీసుకుంటే మిగతా ప్రశ్నలు వెనకబడిపోతాయి. మీరు కూర్చోండి. కిషన్ రెడ్డి గారు కూర్చోండి. I am sorry, if this trend continues, you will be losing the remaining questions. I am requesting the Leader of Opposition, all Floor Leaders and all the Members of the House that kindly see that the question hour is not converted into a debate. One question has taken one hour time. దయచేసి మీరు కోపరేట్ చెయ్యండి. I have to seek the opinion on this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్మక్షా, ఇప్పుడు నేను చాలా బాధ పడుతున్నాను. మీరు నాకు మైక్ ఇచ్చారు. మైక్ ఇచ్చినప్పుడు వాళ్లు అన్నారని నన్ను కూర్చోమంటున్నారు. అందుకు నేను చాలా బాధ పడుతున్నాను.

MR. SPEAKER: One minute Chandrababu Naidu garu, I will come back to you. The reason is that some objections have come. After clarifying to them, I am again giving you the mike. The question is that there was some disturbance in the House. I have to clarify, I have to set the record straight about the procedure of question hour. వారికి క్లారిఫై చేసి -- again I gave mike to you. క్వశ్చన్ అవర్‌కి ప్రొసీజర్ ఉంది. క్వశ్చన్ అవర్‌ని డిబేట్ క్రింద మార్చకండి. We should stick to it. It applies to everybody. I have made it very clear.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను కొన్ని క్వశ్చన్స్ అడిగాను. మంత్రి గారేమో, నా దగ్గర కొన్నింటికి ఆన్సర్స్ లేవు, కొన్నింటికి ఉన్నాయని చెప్పారు. తరువాత ముఖ్యమంత్రి గారు లేచారు. అయిదారు సార్లు నా పేరు తీసారు. నేను దాని పైన అడిగాను మిమ్మల్ని, నేను అడిగితే, with great difficulty మీరు నాకు అవకాశం ఇస్తానన్నారు. ప్రతిపక్షం ఇక్కడ మాట్లాడుతుంటే మీరు వేరే క్వశ్చన్‌కి వెళ్తున్నారు. ఒక ప్రతిపక్ష నేత పట్ల వ్యవహరించవలసిన తీరు ఇదేనా? మీరు ఆలోచించండి! ముఖ్యమంత్రి గారు గంటల తరబడి మాట్లాడవచ్చు, మంత్రులు గంటల తరబడి మాట్లాడవచ్చు, ప్రతిపక్ష నాయకుడు మాత్రం ప్రశ్నలు అడగకూడదు. మీరే చెప్పండి. మీరు ఏ విధంగా చెబుతారో చెప్పండి. ఆ విధంగా వెళ్దాము. నాకేమి అబ్జక్షన్ లేదు. ఈ హౌస్‌కి నేనేమి కొత్త కాదు. నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పనిచేసాను. ఈరోజు ప్రతిపక్ష నాయకునిగా ఉన్నాను. ఒక ప్రతిపక్ష నాయకునికి ఈ విధంగానే ఉంటుంది అనండి, నాకేమి అభ్యంతరం లేదు. దాని ప్రకారమే పోదాము.

MR. SPEAKER: I want to make you very clear. Ever body gets the opportunity, more so the Leader of Opposition definitely gets preference compared to other Members. That is the set parliamentary procedure, which is being followed. But at the same time, it is the equal responsibility of the entire House and more so from the leaders to ensure that the House continues and functions in a manner in which, we are supposed to function. For this I request all the Members to cooperate and definitely, the Leader of Opposition gets preference. There is no doubt about it. మీకు అటువంటి అనుమానాలు రావడానికి వీలు లేదు. Definitely, you will get an opportunity as and when you ask for the mike. But at the same time I have the responsibility towards the entire House. My responsibility is to ensure that the listed business for the day is completed. I request the cooperation of the entire House i.e., both sides of the House. I request all of you to support me on this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు ప్రతిదానికి పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి మాట్లాడుతుంటారు. ఈరోజు జరిగింది ఒకసారి ఆలోచించుకోండి. మంత్రి గారు చెప్పిన తరువాత నేను లాస్ట్‌లో స్పెసిఫిక్‌గా నాలుగైదు ప్రశ్నలు వేసాను. అందులో కూడా నేను అడిగింది, డ్వాక్రా పేరు ఈ విధంగా ఉంది Development of Women and Children in Rural Areas. ఈ పేరును ఎందుకు మార్చవలసి వచ్చింది, ఇది కరెక్టా అని అడిగితే, ఎవరు అధికారం ఇచ్చారు మీకు, మీ తండ్రి ఇవ్వలేదు, మా తండ్రి ఇవ్వలేదు అన్నారు. ఇలాంటివి అన్నీ తీసుకొచ్చి, డ్వాక్రా సంఘాలు మేమే పెట్టామని మాట్లాడారు. మీరు రికార్డ్స్ ఒకసారి చూడండి. నేను ఏమి మాట్లాడానో, ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడారో, మీరు ఏ విధంగా రూలింగ్ ఇచ్చారో, మీరే ఒకసారి చూడండి. నేను అడిగింది ఏమిటంటే, ఈ డ్వాక్రా పేరు ఎందుకు మార్చవలసి వచ్చిందని అడిగాను. ఆల్ ఇండియా లెవల్‌లో మాట్లాడారు, ఈ డ్వాక్రా సంఘాలకి డబ్బులివ్వకుండా మానేసారు. మనమే ఇప్పుడు వెలుగు ప్రాజెక్టు ద్వారా ఇవన్నీ తీసుకొచ్చాము, వారు ఇంకొక మాట చెప్పారు. డ్వాక్రా అనేది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ యొక్క యాక్టివిటీ, అదే మాదిరిగా వెలుగు కాని, డి.ఆర్.డి.ఎ లాంటి కొన్ని స్కీమ్స్ ఉన్నాయి. కన్వర్జెన్స్ అని మాట్లాడారు. ఎప్పుడో కన్వర్జెన్స్ తీసుకొచ్చారు. నేను అడిగేదేమిటంటే, ప్రభుత్వం మారితే, పేర్లు మార్చాలా? వారికి ఏ పేర్లో తెలియడం లేదు, ఇందిర ప్రభనా, ఇందిర క్రాంతినా డిఫరెన్స్ తెలియడం లేదు. ముఖ్యమంత్రి గారు, మంత్రులు మాట్లాడుతూ, ఇందిర ప్రభ అంటున్నారు. ఇందిర ప్రభ ఇంకో దానికి పెట్టారు. ఇందిర క్రాంతి ఇంకో దానికి పెట్టారు. ఈ విధంగా పేర్లు మార్చి ....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను మీ దృష్టికి తీసుకొచ్చాను. నేను అవుట్ అఫ్ రికార్డ్ ఏమి మాట్లాడాను? ఒక పద్ధతి ప్రకారం మీరు హౌస్‌ని రన్ చెయ్యండి. అట్లా కాకుండా, ట్రెజరీ బెంచెస్‌కి తప్ప మాకు అవకాశం ఇవ్వకపోతే బాగుండదని మిమ్మల్ని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, కొంత మంది ఇందిర ప్రభ అన్నారు, కొంత మంది ఇందిర క్రాంతి అన్నారు, కన్‌ఫ్యూజన్ వాళ్లకుంది అని అన్నారు. మాకు ఏ విధమైన కన్‌ఫ్యూజన్ లేదు. ఇందిర ప్రభ అనే కార్యక్రమమేమో 500 కోట్ల రూపాయలు నాబార్డ్ దగ్గర లోన్ తీసుకొచ్చి ...

(ఇంటరప్షన్స్)

గడచిన 20,30,40 సంవత్సరాతలుగా, దళితులకు, బలహీన వర్గాలకు ఇచ్చిన భూములు అభివృద్ధికి నోచుకోకపోతే, టైం బౌండ్ ప్రోగ్రామ్‌లో వాటిని అభివృద్ధి చేసి, వాటి వల్ల ప్రొడక్టివిటీ పెంచి , దళితులకు, బలహీన వర్గాలకు, ఇంతవరకూ భారతదేశంలో ఎక్కడా కూడా జరగనటువంటి విధంగా, పెద్ద కార్యక్రమం ఇది. భూముల అభివృద్ధి కోసం చేసిన అభివృద్ధి ఇందిర ప్రభ.
ఉ. 9.30

అధ్యక్షా, ఈ సోకాల్డ్ డ్వాక్రా, వెలుగులకు సంబంధించి అన్ని గ్రూప్స్‌ను ఒకే స్కీము క్రిందకు తెచ్చి, దాని వల్ల పావలా వడ్డీకి రుణాలు ఇప్పించి, ప్రభుత్వం తరఫున రివాల్వింగ్ ఫండ్, గ్రాంట్స్ పూర్తిగా ఇచ్చి, వారిలో మహిళా సాధికారత పెంచి, వారి యొక్క భర్తల ఆదాయానికి వీరి ఆదాయం కూడా తోడు చేసి, బీద కుటుంబాలను ఆర్థికంగా, సాంఘికంగా ముందుకు తెచ్చే కార్యక్రమం ఇందిరా క్రాంతి కార్యక్రమం. Government being a dynamic process - ఎక్కడయినా, ఎప్పుడయినా ఇంతకు ముందు జరుగుతున్న కార్యక్రమాలలో మేలయిన విధంగా మార్పులు తేవడం తప్పనిసరిగా అవసరం. 4 సంవత్సరాల క్రితం జరిగిన కార్యక్రమానికి, ఆ రోజు మొదలు పెట్టిన కార్యక్రమానికి సంబంధించి లోటు పాట్లు ఉంటే, వాటిని సవరించి, మేలయిన విధంగా కార్యక్రమాన్ని మలచడంలో తప్పు పట్టుకోవడానికి ఏ ఒక్కరికీ అవకాశం లేదు. Government being a dynamic process - అవసరమయిన మేరకు మార్పులు తెచ్చి, సామాన్య మానవులకు ఏ మేరకు ఉపయోగిస్తుంది అనే విధంగా చేసుకోవడం అవసరం. రిఫార్మ్స్ విషయంలో కానీ మరొక విషయంలోకానీ ఎక్కడయినా సరే అవసరమయిన మార్పులు చేసుకోవడంలో తప్పు లేదు. 1991లో మొదలు పెడితే, దాని వల్ల అవసరమయిన మేలు జరుగుతోందా, లేదా, ఎక్కడయినా ఒక వర్గానికి మేలు జరగకపోతే, మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేసుకోవాలి. అవసరమయిన విధంగా మార్చుకోవడంలో ఏ ఒక్కరికీ అభ్యంతరం కాకూడదు.

ఈ రోజున చంద్రబాబు నాయుడు గారు ప్రతి దానికీ ఇందిర పేరు పెడతారేమిటి అన్నారు. 1978వ సంవత్సరంలో కేవలం ఇందిరమ్మ బొమ్మ పెట్టుకుని శాసన సభ్యులుగా ఎన్నికయిన వారు కూడా ఈ రోజు ఇందిరమ్మ పేరు పెట్టుకుంటే అభ్యంతరం పెట్టడమేమిటి? ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రభుత్వం, ప్రజల విశ్వాసం పూర్తిగా తీసుకున్న ప్రభుత్వం, ప్రజలలోకి వెళ్లినప్పుడు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ప్రజలకు మాట చెప్పి, ఆ మేరకు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ పేరు పెట్టుకుంటే ఆయనకు ఎందుకు బాధ? 1978లో ఇందిరమ్మ బొమ్మ తప్ప ఏ విధమైన క్వాలిఫికేషన్ లేకుండా శాసన సభ్యుడిగా చంద్రబాబు నాయుడు గారు అయిన విషయం అవాస్తవమా? కాదని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తెలుగు దేశం పార్టీలో రామారావుగారి పేరుతో ముఖ్యమంత్రి అయ్యారా, లేదా చెప్పమనండి. రామారావుగారిని వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారా, కాదా చెప్పమనండి. కాదని చెప్పమనండి. నేను అన్న మాటలో ఒక్క ఆవగింజంత అబద్ధం ఉంటే చెప్పమనండి. ఇందిరమ్మ పేరు చెబితేనే తేళ్లు, జెర్రులు పాకుతున్నాయి. ఇందిరమ్మ కంటే గొప్ప విప్లవకారిణి భారతదేశంలో ఉద్భవించలేదు. తప్పకుండా ఇందిరమ్మ పేరు పెట్టుకుంటాము. It is a right that has been flowing over us. ప్రజలలోకి పోయినప్పుడు చెప్పాము ఇందిరమ్మ రాజ్యం తెస్తామని. ఇందిరమ్మ రాజ్యం కోసం ఇందిరమ్మ పేరు పెడుతున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ''వెలుగు'' గురించి కానీ మరొక దాని గురించి కానీ మాట్లాడదలుచుకోలేదు. సభలో జరుగుతున్న తీరు గురించి మాట్లాడదలుచుకున్నాను. తీరు అంటే '' మీ కథ, వారి కథ '' ఉంటుంది. ఒక మేజర్ రాజకీయ పార్టీలకు ఎక్కువ మంది శాసన సభ్యులుగా ఎన్నికయి, సభలోకి వచ్చిన తరువాత సభలో ఉన్నటువంటి మన ముందు గల ఎజెండాను ఆసరాగా చేసుకుని మాట్లాడవలసి ఉంటుంది. తెలుగు దేశం పార్టీ వారు 9 సంవత్సరాల పాటు చాలా కాలం ప్రభుత్వంలో ఉన్నారు. కాంగ్రెస్ వారు ఇప్పుడు అధికారానికి వచ్చారు. మేము అనేది వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పేర్ల మార్పులు, వీరు అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన మార్పుల గురించి సమస్య కాదు. ప్రతిపక్షంలో ఉండి ఇప్పుడు వచ్చిన

సమస్యకు సంబంధించి ప్రత్యేకంగా, విడివిడిగా తీసి, ఈ లోపాలు జరుగుతున్నాయి అని ప్రభుత్వానికి చెప్పి, వాటిని సరిచెయ్యడానికి వాడుకోవలసిన వేదిక ఈ శాసన సభ. ఇప్పుడు జరుగుతున్నది, ఇటువైపు నుండి ప్రొవొకేషన్, అటు నుండి ఉపన్యాసాలు. మా వైపు నుంచి చెబుతున్నాము. నేను అనేది ఈ రోజు గల పరిస్థితులలో .....

( తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

ఈ పేర్ల మార్పిడికి సంబంధించి ఎందుకు? '' తెలుగు మహిళా బహిర్భూమి'' '' తెలుగు మాగాణి సమారాధన'' అని ఆ నాడు అన్నారు. వీరు వద్దన్నారు. పేర్లతో ఎందుకు? ఇప్పుడు చెప్పవలసింది, దీనిలో తప్పులు జరుగుతున్నాయి అనేది. అప్పుడు చైతన్యం కొంత వచ్చింది, ఆ డబ్బులు రావడం లేదు,సక్రమంగా లేదు అని తేల్చి చెప్పండి. పేర్ల మార్పిడికి, దీనికి ఎందుకు సంబంధం? దీంతో ఒక గంట సమయం పోయింది. నిన్న మొత్తం పోయింది. చిన్న పార్టీలు రావద్దని రూలింగ్ ఇవ్వండి. రాము. ఏదో ఒకటి ఎంపిక చేస్తే తప్పు కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, గత రెండు సార్లు జరిగిన శాసన సభా సమావేశాలలో కూడా మా వైఖరి స్పష్టంగా చెప్పాము. ప్రశ్నావళికి సంబంధించి మీకు విశేషాధికారాలు ఉన్నాయి. దానిని ప్రశ్నించడం కాదు. సింగిల్ సప్లిమెంటరీస్, రిలేటెడ్‌గా అడగాలని అంటున్నారు. ప్రస్తుతం ఇప్పుడు పరిస్థితి పొలిటికలైజ్ అవుతోంది. వీరు ఇటు నుండి కొంచెం గెలుగుతారు. వారు ఎక్కువగా మాట్లాడతారు. గతంలో వారు ఉండగా తెలుగుతో చేర్చి పేర్లు పెట్టారు. వెలుగు పథకం అన్నారు. అట్లాగే ఇప్పుడు కాంగ్రెస్ వారు ఇందిరా క్రాంతి అన్నారు. వారు ఆ రకంగా పేర్లు పెట్టుకుంటున్నారు. ఇప్పుడేం వచ్చింది? సంక్షేమ పథకాల వల్ల మేలు జరిగిందా అనేది ముఖ్యం. ఎవరు అధికారంలో ఉంటే వారు వారి ఆలోచనల మేరకు పేర్లు పెట్టుకుంటున్నారు. దానికి సంబంధించి మేము అభిప్రాయ పడేది వాద ప్రతివాదాల వల్ల సమయం వృధా అవుతుంది. దాని వల్ల ప్రజా సమస్యలు చర్చించబడడం లేదు. మేము అడిగితే సమయం లేదు అన్నారు. ఇటు సైడ్, అటు సైడ్ సమయం ఇస్తున్నారు. డిబేట్ అవుతోంది. సమస్యలు చర్చించడం లేదు. మా వంటి వారు ఇక్కడ ప్రేక్షక పాత్ర వహించి కూర్చోవాలా? దీని మీద సమగ్రంగా ఆలోచించి, సభా సమయం వృధా పోకుండా సవ్యంగా, సరైన పద్ధతులలో, సాంప్రదాయంలో ప్రజా సమస్యలు చర్చించే విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః వెలుగు పథకం మీద అడగాలనుకుంటున్నారా? ఆ తరువాత వచ్చిన చర్చ మీద అడగాలా?దేని మీద మాట్లాడాలి?

మిస్టర్ స్పీకర్ః క్వశ్చర్ అవర్ క్రింద మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ పేర్ల మీద చర్చ జరుగుతోంది. చాలా ఆలోచన చెయ్యవలసి ఉంది. రాజీవ్ యువశక్తి, రాజీవ్ పల్లె బాట, రాజీవ్ నగర బాట, రాజీవ్ గృహ కల్ప,రాజీవ్ సాగర్, ఇందిర క్రాంతి – సునామీ బాధితుల సహాయం కోసం చేసేది..........

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఉ 9.40

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ ఒక్క నిముషం వినండి. మీరు అందరూ కూర్చోండి. కిషన్ రెడ్డి గారూ నేను మిమ్ములను మీ ఒపీనియన్ అడిగాను. క్వశ్చన్ అవర్ రెగ్యులేషన్ పైన అడుగుతున్నాను. మీరు వెలుగు కానీ మిగతా పేర్లు కానీ లేకుండా మాట్లాడండి. మీరు ఒకవేళ మాట్లాడాలంటే వేరే ప్రశ్న వచ్చినప్పుడు అడగండి. మీరు ఒక పార్టీకి రిప్రజెంటేటివ్‌గా, లీడర్‌గా ఉన్నారు. క్వశ్చన్ అవర్ రెగ్యులేషన్ పైన నేను అడిగాను. ఒపీనియన్ లేకుంటే that is O.K.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- నేను చాలా కన్‌స్ట్రక్టివ్‌గా వెలుగు పథకానికి సంబంధించి అప్పటి నుంచీ తమరిని అడుగుతున్నాను. నేను నిజంగా ఈ రోజు వరకూ కూడా ఈ క్వశ్చన్ అవర్‌లో కానీ నా యొక్క ఉపన్యాసాలలో కానీ మీరు ఒక్కసారి రికార్డులు చూడండి. ఒక్కటి అయినా వయొలేట్ అయ్యానా? చూడండి. నేను అప్పటి నుంచీ అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు బాగా చెబితే, ఎక్కడా వయొలేట్ కాకుండా ఉంటే అందరూ మిమ్ములను ఆదర్శంగా తీసుకుంటారు. నో ప్రాబ్లమ్.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- క్వశ్చన్ అవర్‌లో ప్రశ్న వస్తే రాజకీయపరమైన అంశాలు పాలకపక్షాన్ని ప్రతిపక్షంగా అడుగుతాము. వారు సహనంతో జవాబు చెప్పాలి. అంతే తప్ప వారు కూడా రెచ్చ గొట్టే విధంగా మాట్లాడితే ఎలా? పాలకపక్షానికి మా బాధను వ్యక్తం చేసినప్పుడు సహనంతో జవాబు చెప్పే ప్రయత్నం చేయాలి. చిన్న పార్టీలను కూడా చూడవలసిన బాధ్యత, మాకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఉంది.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Speaker Sir, regarding this Question Hour, this House should be a battle-ground fighting for the people and debating on the real issues which are related to the people of the State. In stead of that, the Ruling Party and the Opposition Parties have made this House as a political ground of battle-field fighting for the names and for their own political gain.

We are all Representatives of the people. We should not waste time. All Parties should get their chance in Question Hour once or twice in three or four days. Yesterday our MIM Party Question was there, but it was sacrificed because of the Adjournment Motion given by the Leader of Opposition. Today also, by now, more than one hour has elapsed. Just we are discussing about the names. These Leaders of the Nation did great work and their work has brought fame. We need not fight for names and waste precious time of the House.

Through You, I request the Ruling Party as also the Opposition to have a serious debate and serious discussion rather than wasting time. Thank you.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ రోజు ప్రారంభంలో ప్రశాంతంగా ప్రారంభింపబడితే నేను చాలా సంతోషించాను. దురదృష్టం ఏమంటే ఆ సంతోషం అరగంట కన్నా ఎక్కువ మిగలకుండా పోయింది. ప్రధాన ప్రతిపక్షం కానీ, ప్రతి పక్షాలు కానీ ఎవరైనా శాసన సభలో తప్పనిసరిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి తగు విధంగా సమాధానం కోసం ప్రయత్నం చేయవచ్చు. ప్రభుత్వం కూడా ప్రశ్నోత్తరాల సమయంలోనే అన్నీ శాసన సభా వేదిక మీదే పరిష్కారం చేయడం గతంలో జరగలేదు. ఎప్పుడూ జరగదు. భవిష్యత్తులో జరిగేది కాదు. ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టడానికి క్వశ్చనవర్ ఉంది. ప్రభుత్వాన్ని ఏదైనా హితోధికమైన సమాచారం కావలసి వచ్చి అడగడానికి ఉపప్రశ్నలకు అవకాశం ఉంటుంది. కానీ క్వశ్చనవర్ ప్రారంభం కాగానే దీనిని జనరల్ డిబేట్ క్రించ మార్చి వేస్తే ఇది ఎలా నడుస్తుంది? తమరూ ఆలోచించాలి. మేము అందరమూ కూడా ఆలోచించాలి. నా రిక్వెస్ట్ ఏమంటే – మీరు పిన్న వయస్కులు. అయినప్పటికీ కూడా మీరు చూపించే సంయమనం, ఓర్పు చూస్తుంటే నేను వయస్సులో పెద్దవాడిని

అయినా కూడా నా వరకు అబ్బ ఎంత సంయమనంతో ఉన్నారో అనిపిస్తుంది. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారిని చాలా గౌరవించే వారిలో నేను కూడా ఒకడిని. నాకు వ్యక్తిగతంగా ఏ రకమైన అభిప్రాయం లేదు. వారు నాకు మంచి స్నేహితుడు. దక్షత కలిగిన నాయకుడు. ఒక పార్టీ నడిపిస్తున్నారు. 9 సంవత్సరాలు పరిపాలన చేశారు. పరిపాలనా అనుభవం చాలా ఎక్కువగా ఉన్న వారిలో వారు ఒకరు. బ్రహ్మానంద రెడ్డి గారి కంటే మించిన పిరియడ్ వారికి ఉంది.

అధ్యక్షా, వారు అడిగిన ఉప ప్రశ్నలో భారత దేశంలో ఎన్ని డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి అని? ఇది రిలవెంట్ ప్రశ్నా అని అడుగుతున్నాను. ఎట్లా ఇది చెప్పమనండి. రెండవ మాట – దయచేసి నేను కానీ వారు కానీ ఒక మాట గుర్తు పెట్టుకోవాలి. మీరు ముఖ్యమంత్రిగా ఇక్కడ కూర్చునప్పుడు ---

మిస్టర్ స్పీకర్:– రోశయ్య గారూ, రిలవెంట్ క్వశ్చన్ ఉంటేనే జవాబు ఇవ్వాలని మినిస్టర్ గారికి డైరెక్షన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. రోశయ్య:– మీరు ఇచ్చారు. మీకు ధన్యవాదాలు. నేను వారిని ఒక స్నేహితుడిగా అడుగుతున్నాను. మీలాంటి ఇంత అనుభవం కల వారు ఉప ప్రశ్న పేరుతో ఇది అడగడం ధర్మమా? మీరే ఆలోచించండి.

SPEAKER: The conclusion is క్వశ్చన్ అవర్‌లో రిలవెన్స్ ఉన్న ప్రశ్నలకు, ఉప ప్రశ్న అడిగితే సమాధానం వస్తుంది. Question Hour can't be converted into Date. క్వశ్చన్ అవర్‌లో మీకు రావలసిన సమాచారం రాకపోతే if you are not satisifed, మీకు తగు విధంగా ఆప్షన్స్ ఉన్నాయి. ఆ ఆప్షన్స్ త్వరగా వాడుకుంటే సభా సమయం వృధా కాదు. With this, I request all the Members to close the subject and let us go to the next question.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్):– అధ్యక్షా, మొత్తం సభ యొక్క వ్యవహారం చూస్తుంటే మేము పొరపాటు చేసినందుకే సభా సమయం అంతా పోతోంది అన్నట్లుగా చెబుతున్నారు. అపోజిషన్ పార్టీగా మా ప్రశ్న మేము వేశాము.

SPEAKER: Let us not get into this subject. It is already closed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– నేను స్టార్ట్ చేయకుండానే మీరు - మేము ఏమీ మాట్లాడకుండానే, ఏమి మాట్లాడతామో మీరే డిసైడ్ చేస్తే ఎట్లా? మా మనసులోది మీరు ఎలా చెబుతారు? మీరు hours together ఇచ్చారు. ముఖ్య మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. వారికి ఎంతో సమయం ఇచ్చారు. అపోజిషన్ పార్టీగా ప్రశ్నకు సంబంధించి మేము ఉప ప్రశ్న అడిగాము. beyond the point కూడా కొంతమంది అడుగుతాము. ఇది సామాన్యంగా it is the tradition of the House. మేము అడిగినప్పుడు వారు సమాధానం లేదు నాకు ఇన్‌ఫర్మేషన్ ఇంతవరకే ఉంది అని చెప్పవచ్చు. లేకపోతే రెండవ ప్రశ్న వేయమని చెబుతారు. ఆ విధంగా చెబితే ఫర్వాలేదు. మేము కూర్చున్నాము చాలాసార్లు. ముఖ్యమంత్రి గారు మధ్యలో లేచి మొత్తం రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, సోనియా గాంధీ అంటూ అందరి పేర్లు చెప్పుకుంటూ మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము అనే ధోరణిలో మాట్లాడుతుంటే ఎట్లా? Is it proper on his part? He is the Leader of the House. ముఖ్యమంత్రి గారు బాధ్యత గల వ్యక్తిగా ఉన్నారు. చాలా సామాన్యంగా ఇది ఊత పదం. ఎవరు ఇచ్చారు అధికారం అన్నది ఎవరైనా వాడుతుంటారు? మీ బాబు ఇచ్చాడా, మీ తండ్రి ఇచ్చారా, మా తండ్రి ఇచ్చారా అని చెప్పడం - is it the way of talking? ఇది మాత్రం మీరు వాడతారా? ఇది పద్ధతి కాదు అని ఆయనకు చెప్పి ఉంటే డెఫినెట్‌గా మీకు కూడా మమ్ములను మందలించే అధికారం ఉండేది. బాబులు, తండ్రులు గురించి ఆయన ఆవిధంగా మాట్లాడుతుంటే, మీ నాయన ఇచ్చాడా అధికారం అని అడుగుతుంటే ఇది పద్ధతి కాదు. Is it the way? ఆయన అడిగే పద్ధతి democracy అన్నది కూడా మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత వారి పైన ఉంది.

ఆ విషయాన్ని మర్చిపోవద్దని మేము గుర్తు చేయదలచుకున్నాము. ఆయన ఊడిగం చేస్తున్న పేర్లు పెట్టుకోమనండి. మాకు అక్కర్లేదు. తెలుగు వాడికి, తెలుగు ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడకూడదు. ఇది మంచి పద్ధతి కాదు.

SPEAKER: I once again advise all the Members to be restraint. The questions which are relevant only should be asked by the Members. Now Question No. 2081. Single Supplementary only from now onwards.

ఉ.9.50

## శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వారికి ఉపాధి

ప్రశ్న నం .12 (2081)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి – గౌరవనీయులైన భారీ సాగునీటిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిర్వాసితులైన వారిలో కొంతమందిని ప్రభుత్వ శాఖలలో నియమించడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) నిర్వాసితులైన వారందరికీ ప్రభుత్వం ఉపాధి కల్పించిందా?

(ఇ) లేనట్లయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

(అ) అవునండీ. సంబంధిత ప్రాజెక్టులలోని ఖాళీలలో 50 శాతానికి మాత్రమే పరిమితం చేస్తూ అర్హులైన నిర్వాసితులకు ఉపాధి కల్పించడానికి 18.4.1986 తేదీగల ఎంఎస్ నంబర్ 98 జీవోను జారీ చేయడం అయింది.

(ఆ) లేదండీ. నిర్వాసిత కుటుంబాలన్నింటికి ఈ పథకం క్రింద ఉపాధి లభిస్తుందనే గ్యారంటీ లేదు. సంబంధిత ప్రాజెక్టులలో ఖాళీ ఏర్పడే జూనియర్ అసిస్టెంట్స్, టైపిస్టులు, అంతకులోపు పదవులకు సమానమైన కేటగిరీలలో గరిష్టంగా 50 శాతం ఖాళీలను మాత్రమే అర్హులైన నిర్వాసితులతో భర్తీ చేయాలి. ఇప్పటివరకు 85 మంది అర్హులైన నిర్వాసితులకు ఉపాధిని కల్పించడమయింది. ఖాళీలు లేనందున ఇంకా 1714 మంది వెయిటింగ్ లిస్టులో వున్నారు.

(ఇ) ఖాళీలు ఏర్పడినప్పుడల్లా అర్హులైన వారి అభ్యర్థనను పరిశీలించడమవుతుంది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎంతోమంది యువతీ యువకుల భవిష్యత్తుకు సంబంధించింది. శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన వారికి ప్రభుత్వ శాఖలలో నియామకం చేయడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చిందా అని అడుగుతే ' ఔను' అన్నారు. ఎంతమందికి యిచ్చారని అడుగుతే ' 85 మందికి' అని చెప్పారు. ఖాళీలు లేనందున అర్హులైన వారు 1714 మంది వెయిటింగ్ లిస్టులో వున్నట్లుగా చెబుతున్నారు. 1981లో భూములను కోల్పోతే జీవోయంయస్ నంబర్ 98 ని 1986లో యిస్యూ చేయడం జరిగింది. ఈజీవో వచ్చి 18 సంవత్సరాలు అయింది. ఇంకా భూములు, ఇళ్లు, సర్వం కోల్పోయిన వారు 1714 మంది వున్నారు. వీరంతా దయనీయ పరిస్థితుల్లో వున్నారు. వారు ఎక్కడబడితే అక్కడ హంగర్ స్ట్రైక్స్ చేస్తున్నారు. ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం, నిరుద్యోగుల సంక్షేమం కోసం పాటుపడే మన ప్రభుత్వం తప్పకుండా వీరికి ఉద్యోగాలను యివ్వడం ద్వారా రక్షణ కల్పించాలని తమ ద్వారా కోరుతున్నాను. జీవోయంయస్ నంబర్ 153ను 2000 సంవత్సరంలో యిచ్చారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సర్‌ప్లస్ ఎంప్లాయీస్ వున్నందున రిఆర్గనైజ్ చేస్తున్నారని, రిఆర్గనైజేషన్ పూర్తయిన తరువాత జీవో నంబర్ 98 ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయాలని డైరెక్షన్ యిచ్చారు. ఈ రిహాబిలిటేషన్ పూర్తయిందా, లేదా? కర్నూల్ జిల్లా కలెక్టర్ ముంపు బాధితులకు ఎపి జెన్కో,

ఎపి ట్రాన్స్‌కో, ఆర్కియాలజీ, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్స్‌లో, గ్రామపంచాయత్ సెక్రటరీలుగా కూడా తీసుకోవలసిందిగా 2003లో లెటర్ వ్రాశారు. ఆవిధంగా లెటర్ వ్రాసిన విషయం వాస్తవమా? ప్రస్తుతం ఆ యిస్యూ ఏ పరిస్థితిలో వుంది? నేను తమ ద్వారా మంత్రిగారిని ఒక విషయం కోరుతున్నాను. విలేజ్ సెక్రటేరియట్‌లో ఎక్కువమంది లేరు. ఆరేడు వేలమంది కంటే ఎక్కువ లేరు. ఈ పద్దెనిమిది సంవత్సరాల్లో ఏజ్ బార్ అయినవారు చాలామంది వున్నారు. 40 సంవత్సరాలు క్రాస్ అయినవారికి రు.5 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందా అని అడుగుతున్నాను. మూడు విడతలుగా ఆ నష్టపరిహారం చెల్లించవలసిందిగా సూచిస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: జీవోలో చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఆయా ప్రాజెక్టులలో ముంపుకు గురైన వారికి , నిర్వాసితులకు ఆ ప్రాజెక్టులలో ఏర్పడే ఖాళీలలో 50 శాతం భర్తీ చేయాలనేది ఆ జీవో సారాంశం . 1986 సంవత్సరంలో 16, 1987 సంవత్సరంలో 10, 1988 సంవత్సరంలో 1, 1989 సంవత్సరంలో ఏమీలేదు, 1990 సంవత్సరంలో 1, 1991 సంవత్సరంలో 16, 1992 సంవత్సరంలో 6, 1993 సంవత్సరంలో 1, 1994 సంవత్సరంలో 2, 1995 సంవత్సరంలో 7, 1996 సంవత్సరంలో 13, 1997 సంవత్సరంలో 12, ఈవిధంగా మొత్తం 85 ఉద్యోగావకాశాలు ఏర్పడితే వెంటనే భర్తీ చేయడం జరిగింది. ముఖ్యంగా డిజైన్స్ అండ్ యిన్‌స్పెక్షన్స్ సర్కిల్, శ్రీశైలంలో 5, యస్‌ఆర్‌బిసి సర్కిల్ వన్‌లో 10, సర్కిల్ టు లో 16, డైరెక్టర్ ఆఫ్ ఎకౌంట్స్‌లో 6, యస్‌ఆర్‌బిసి వన్‌లో 18, మరొక సర్కిల్‌లో 30, ఈ విధంగా ఖాళీలు ఏర్పడినప్పుడల్లా భర్తీ చేయడానికి నిర్దేశించబడిన జీవో ప్రకారం ఆయా ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి వుంది. ఈజీవో ఎప్పుడు విడుదల అయినప్పటికీ ఖాళీలను భర్తీ చేయడానికి యిప్పటికీ సిద్ధంగా వున్నాము. వేరే డిపార్ట్‌మెంట్స్‌లో వచ్చే ఖాళీలను కూడా వీరితో భర్తీ చేయాలని రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. దానిని సంబంధిత శాఖలకు పంపించాము. ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: గత 18 సంవత్సరాలుగా యాజిటేషన్ జరుగుతోంది. వారి జీవితాలను గురించి ఆలోచించండి. జెన్‌కో, ట్రాన్స్‌కో, ఆర్కియాలజీ, ఎండోమెంట్స్, విలేజ్ సెక్రటేరియట్‌లలో యన్‌యంఆర్‌లను పెట్టారు. ఉద్యోగాలు ఖాళీ లేకపోవడం కాదు. మీకు చిత్తశుద్ధి వుంటే వీరికి ఉద్యోగాలు యివ్వడానికి అవకాశం వుంది. మీరు ఉద్యోగాలను యివ్వలేని పక్షంలో నిరుద్యోగులకు రు. 5 లక్షలు నష్టపరిహారం యిస్తారా ? వారిని ఏ రకంగా ఆదుకుంటారు? ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాజెక్టులు తెచ్చి 65 లక్షల ఎకరాల భూమిని యిరిగేట్ చేయాలనే వుద్దేశంతో వుంది. ప్రజల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయకపోతే ప్రజలు పొలాలు యివ్వడానికి ముందుకు రారు. ఉద్యోగాలు యివ్వలేకపోతే రు. 5 లక్షలు కాంపెన్‌జేషన్ పే చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: 1986లో ఈ జీవో విడుదల అయింది. జీవో విడుదల చేయకముందు, చేసిన తరువాత ఖాళీలు ఎన్ని వుంటాయో , ఎన్ని యివ్వగలం అనే అంశం అధ్యయనం చేశారో లేదో తెలియదు. జీవోను తూచా తప్పకుండా అమలుచేసే పరిస్థితిలో ప్రభుత్వం వుంది. సభ్యులు మంచి పాయింట్ లేవనెత్తారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపడుతున్న తరుణంలో ప్రజలలో ఎలా నమ్మకం కల్పిస్తారని వారు అడిగారు. 2003 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం తెచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ని ఈ రాష్ట్ర ప్రభుత్వం యితర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న రిసెటిల్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజ్‌తో అనుసంధానం చేసి కొత్త పథకం త్వరలో తెచ్చే విధంగా రూపకల్పన చేస్తోంది. దీని ద్వారా అనేక విధాలుగా నిర్వాసితులకు ట్రైనింగ్ యివ్వడం, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్ట్యూనిటీస్ వచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాము. దీనిమీద అనుమానాలు అవసరం లేదు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అర్హులైన వారికి ఖాళీలు ఏర్పడినప్పుడల్లా ఈ పథకం అమలుచేసే విధంగా చేస్తాము.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి: అధ్యక్షా, వారు ఎంతసేపూ నీటిబుడగ ఆన్సర్ యిస్తున్నారు. ఎప్పటిలోపల ఖాళీలను భర్తీ చేస్తారు? ఇప్పటికి జీవో వచ్చి 18 సంవత్సరాలు అయింది. 40 సంవత్సరాలు దాటినవారు, చనిపోయిన వారు వున్నారు. రు.5 లక్షలు కాంపెన్‌జేషన్ గురించి అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను వాస్తవాలు తప్ప అవాస్తవాలు చెప్పేవాడిని కాదు. వాస్తవాలు మాత్రమే చెబుతున్నాను. అవాస్తవాలు చెప్పడానికి ఆస్కారం లేదు. ఆ అవసరం కూడా లేదు. జీవో లక్ష్యం ఖాళీలు ఏర్పడితే అందులో 50 శాతం భర్తీ చేయాలనేది. గౌరవసభ్యులు 5 లక్షలు నష్టపరిహారం యివ్వాలని అడుగుతున్నారు. ఇది యిప్పటికిప్పుడు నిర్ణయించి చెప్పగలిగిన విషయం కాదు. పరిశీలిస్తాము, ఆలోచన చేస్తాము.

SRI E PRATAPA REDDY : Sir, it is not correct.

SRI PONNALA LAXMAIAH : Sir, I am only telling the truth.

MR. SPEAKER : Minister for Major Irrigation, kindly convene a meeting with the Legislators from displaced areas and sort out the issue.

SRI PONNALA LAXMAIAH : Yes Sir. I will do that.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నంబర్ 1970 (13) ని సభ్యుని రిక్వెస్ట్ మేరకు వాయిదా వేస్తున్నాను.

( ప్రశ్న నం . 1970 వాయిదా వేయడం జరిగింది )

ఉ.10.00

## విజయవాడ వద్ద ఆంధ్రా సిమెంట్స్ వారి భూమి విక్రయం

ప్రశ్న నెం. 14(1940)

సర్వశ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), బి.వేదవ్యాస్(మల్లేశ్వరం) – గౌ. భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) మెస్సర్సు ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్‌కు చెందిన విజయవాడ వద్ద ఉన్న సుమారు 54.00 ఎకరాల ఖాళీ భూమిని అమ్మివేయడానికి, ఆ వచ్చిన మొత్తం నుండి అమ్మకపు పన్ను బకాయిల కింద రూ. 10.57 కోట్లను చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని పునరావాస పథకానికి వినియోగించుకోవాలనే షరతుకు లోబడి ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా?

(ఆ) పైన పేర్కొన్న షరతులను నెరవేర్చడమయిందా?

(ఇ) పునరావాస పథకం విఫలమయిందని బిఐఎఫ్ఆర్ ప్రకటించిన విషయం వాస్తవమేనా?

(ఈ) అయితే , ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ):**

(అ) అవునండీ ! వివిధ షరతులకు లోబడి పట్టణ భూగరిష్ఠ పరిమితి రెగులేషన్ చట్టం కింద గరిష్ఠ పరిమితికి అదనంగా ఉన్నట్టి విజయవాడ గ్రామంలోని 2,30,300 చ.మీటర్లు విస్తీర్ణం గల మినహాయింపు ఇచ్చిన భూమిని విక్రయించడానికి మెస్సర్స్ ఆంధ్రా సిమింట్స్ కంపెనీ లిమిటెడ్ వారికి 26-10-2002 తేదీ రెవిన్యూ.(యు.సి. III .2 శాఖ,) ఎం.ఎస్.నంబరు 786 జి.ఓ.లో ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది.

(ఆ) రూ. 10.57 కోట్ల అమ్మకపు పన్ను బకాయిలను చెల్లించాలనే షరతును నెరవేర్చారు. బిఐఎఫ్ఆర్ కంపెనీని మూసి వేయాలని ఉత్తరువు చేసినందున, కంపెనీ పునరావాసం జరగలేదు.

(ఇ)అవునండీ. అయినప్పటికీ, కంపెనీ యాజమాన్యం బిఐఎఫ్ఆర్ (పారిశ్రామిక ఆర్థిక పునర్‌నిర్మాణ సంస్థ ) ఇచ్చిన ఉత్తర్వులపై పారిశ్రామిక ఆర్థిక పునర్‌నిర్మాణ సంస్థ అప్పిలేట్ అథారిటీ వారికి ఒక అప్పీలును దాఖలు చేసింది. ఈ కేసు ఇంకా పెండింగులో ఉంది.

(ఈ) పారిశ్రామిక ఆర్థిక పునర్‌నిర్మాణ సంస్థ అప్పిలేటు అథారిటీ నుండి ఉత్తర్వులు అందిన పిదప ప్రభుత్వం అవసరమయిన చర్య తీసుకుంటుంది.

శ్రీ బి. వేదవ్యాస్ : అధ్యక్షా, ఆంధ్రా సిమెంట్స్ కంపెనీ చాలా పురాతనమైనది. దానికి విజయవాడలో సుమారు 54 ఎకరాల భూమి ఉంది. బిఐఎఫ్ఆర్ కంపెనీని మూసివేయాలని ఉత్తర్వు చేసినందున కంపెనీ పునరావాసం జరగలేదని మంత్రిగారు చెప్పారు. అయితే కంపెనీ 10 కోట్ల రూ.లను అమ్మకపు పన్ను బకాయిలు చెల్లించిందని చెప్పారు. పునరావాసం జరగకపోతే, ఈ భూమంతా అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కింద ప్రభుత్వానికి దఖలుపరచవలసి ఉంటుంది. ఈ భూమి విలువ దాదాపు 240 కోట్ల రూ.లు ఉంటుంది. అయితే కొంత మంది ప్రయివేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆ భూమినంతా లేఅవుట్ చేసి, ప్లాట్లుగా అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం ఈ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. అట్లాగే గతంలో కేంద్ర లేబర్ మినిస్టర్‌గా పనిచేసిన వి.వి. గిరిగారు అక్కడ లేబర్ కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. అందులో 102 మంది కార్మికులు నివాసం ఉంటున్నారు. వాళ్లను కూడా విస్మరించి, వాళ్ల ఇళ్లను కూడా పడగొట్టేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు వాటిని ప్లాట్లుగా అమ్ముకుంటున్నారు. మంత్రిగారు చెప్పినట్లుగా బిఐఎఫ్ఆర్ 5-4-2004వ వ తేదీన ఆర్డర్ ఇచ్చింది. దానిని మంత్రిగారు ఉదహరించలేదు. ఈ కంపెనీ భూమి విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. ఈ భూమి కొంత మంది చేతుల్లోకి వెళ్లకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మంత్రిగారు పూర్తి సమాచారం ఇవ్వడం లేదు. నా దగ్గర బిఐఎఫ్ఆర్ ఆర్డర్స్ పూర్తిగా ఉన్నాయి. మంత్రిగారు దీని మీద సమగ్రమైన విచారణ జరిపిస్తారా లేదా?

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వేదవ్యాస్‌గారు చెప్పారు. 2002వ సంవత్సరంలో భూగరిష్ఠ పరిమితి చట్టం కింద అనుమతించడం జరిగింది. కంపెనీ పనిచేయడం లేదు కాబట్టి పునరావాస ప్యాకేజీకి బిఐఎఫ్ఆర్ అనుమతించలేదు. అయితే ప్రభుత్వానికి బకాయిపడిన అమ్మకం పన్నును చెల్లించాలని చెప్పడం జరిగింది. ఆ విధంగానే కంపెనీ బకాయిలు చెల్లించడం జరిగింది. అయితే ఈ వ్యవహారం ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది. అక్కడ కేసు ఫైనలైజ్ అయ్యాక తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా స్వర్గీయ వి.వి.గారు ప్రారంభోత్సవం చేసిన లేబర్ కాలనీని కూడా తొలగించి, భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నారని గౌ.సభ్యులు చెప్పారు. అక్కడ అటువంటి అవకతవకలు జరిగాయని చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తదుపరి విచారణ జరిపి, గౌ.సభ్యులకు అన్ని విషయాలు తెలియపరుస్తాను. అంతేకాకుండా, అక్కడి వాసులందరికీ న్యాయం జరిపిస్తామని తమరి ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

## పోలీసు స్టేషన్ల నిర్వహణ

ప్రశ్న నెం. 15(1959)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, జి.దేముడు(చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ(విజయవాడ పశ్చిమ), ఆర్.రవీంద్రకుమార్(దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) :

గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

(అ)ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక పోలీసు స్టేషనుల నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

(ఆ)పోలీసు స్టేషన్ల సిబ్బంది ప్రజల నుండి చట్ట వ్యతిరేకంగా బలవంతంగా నిధులను వసూలు చేస్తున్నదా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి? ప్రజల నుండి నిధులు వసూలు చేస్తున్న సిబ్బందిపై తీసుకున్న చర్య ఏమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

(అ) లేదండీ

(ఆ)లేదండీ

(ఇ) ఈ ప్రశ్నం ఉత్పన్నం కాదు

శ్రీ చాడా వెంకటరెడ్డి : మంత్రిగారు జవాబు చాలా చిత్రంగా ఉంది. వాస్తవం అందరికీ తెలుసు. పోలీసు స్టేషన్ల నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారా అని ప్రశ్న వేస్తే, లేదు అన్నారు. అంటే నిధులు విడుదల చేస్తున్నట్లా లేదా? నిధులు విడుదల చేస్తే, ఏయే పోలీసు స్టేషన్లకు ఎంతెంత ఇస్తున్నారు? రెండవది, వాస్తవానికి బాధ్యత గల పౌరులు ఎవరైనా ఫిర్యాదు ఇవ్వడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లితే, స్టేషనరీ మెటీరియల్, ఇతర వస్తువులు తీసుకొని రమ్మని పోలీసులు ఒత్తిడి చేస్తుంటారు. అది వాస్తవమా కాదా? దీనికి అవసరమైన సమాధానం మా దగ్గర ఉంది. ఋజువులున్నాయి. అనేక మంది పేద వాళ్లు వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఈ విషయాన్ని మంత్రిగారు లోతుగా ఎగ్జామిన్ చేస్తే బాగుంటుంది. అట్లాగే, ఒకవేళ నిధులు విడుదల చేయకపోతే, మనం ఇన్‌డైరక్టుగా పోలీసుస్టేషన్లోనే అవినీతిని ప్రోత్సహిస్తున్నట్లు కాదా? అందువల్ల పోలీసు స్టేషన్లకు కావలసిన కాగితం, కలం వంటి స్టేషనరీ కొనుగోలుకు నిధులను విడుదల చేస్తే బాగుంటుంది. ఈ విషయాలన్నీ మంత్రిగారికి తెలియనవి కాదు, అందరికీ తెలిసినదే. నిధులను కనుక విడుదల చేయకపోతే అక్కడ అవినీతి స్టార్ట్ అవుతుంది. కాబట్టి సరైన చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : గౌరవ సభ్యులు, అవసరమైన నిధులు మంజూరు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా అని అడిగితే లేదు అన్నాను. అంటే విడుదల చేస్తున్నామని అర్థం. సంవత్సరానికి 7 కోట్ల 64 లక్షల రూ.లను మంజూరు చేస్తున్నాము. 2002, 2003, 2004-2005 సంవత్సరంలో వరుసగా 44, 47, 31 పోలీసు స్టేషన్ బిల్డింగులకు మరమ్మతులు చేయించాము. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 10 లక్షల రూ.లు విడుదల చేశాము. అయినప్పటికీ, ఆయా జిల్లాల్లో అవసరాన్ని బట్టి, వారు పంపే రిక్వైర్‌మెంట్‌ను బట్టి అలాట్ అయిన బడ్జెట్‌లో కొంత మొత్తాన్ని పంపుతున్నాము. అట్లాగే, వారు చెప్పినట్లుగా రిజిస్టర్స్‌ను, కలం కాని, కాగితం కాని, ఇతర ఖర్చుల కొరకు నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పోలీసులు బయటి వ్యక్తుల నుండి కలెక్షన్ చేస్తున్నట్లుగా చెప్పారు. అట్లా లేదు. అధ్యక్షా, 2003-04 సంవత్సరంలో 2 కోట్ల 60 లక్షల రూ.లవిలువ గల రిజిస్టర్స్, కాగితం వంటి స్టేషనరీ సామగ్రిని రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లకు పంపడం జరిగింది. అంతేకాకుండా నిర్దిష్ట ఫారాలను కూడా ముద్రించి పంపించడం జరుగుతున్నది.

ఇంకొకటి అధ్యక్షా, బయట వ్యక్తుల నుండి కలెక్షన్ చేయవద్దని చెప్పి ఆర్డర్స్ ఇచ్చి ఉన్నాము. అట్లా చేయవలసి వస్తే ముందుగా ప్రభుత్వం నుండి పర్మిషన్ తీసుకోవాలి. అట్లా కాకుండా కలెక్షన్ చేసినట్లయితే, తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కాని గౌ.సభ్యులు ఊహించిన ప్రకారం ఎక్కడా జరగడం లేదు. As per the requirement, చాలా వరకు చేస్తున్నాం అనే మాట వాస్తవము. ఒకవేళ గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడైనా జరిగితే, దానిని మా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ ......

శ్రీ చాడా వెంకటరెడ్డి : సార్ ....సార్ .. ఆన్సర్ సరిగా రాలేదు.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. మీ దగ్గర ఇంకా ఫర్దర్ ఇన్‌ఫర్మేషన్ ఉంటే పాస్ ఆన్ చేయండి...

శ్రీ చాడా వెంకటరెడ్డి : ఒక్క నిమిషం ఇవ్వండి సార్.....

మిస్టర్ స్పీకర్ : ఎస్ .....వెంకటరెడ్డిగారూ....

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు నన్ను సమాచారం ఇవ్వమని చెపుతున్నారు. నేను శాసనసభ్యుడిని అయినప్పుడు గ్రామాలను సందర్శించినపుడు ప్రయివేట్ వ్యక్తుల జీపులను అక్రమంగా పోలీసులు వాడుకుంటున్న విషయం నా దృష్టికి వచ్చింది. నేను అడిగితే, నిధులు లేవంటూ మా మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, మా జీపులను వాడుకుంటున్నారని అక్కడి ప్రజలు చెప్పారు. అంటే అవినీతి అక్కడి నుండే స్టార్ట్ అవుతున్నదన్నమాట. పోలీసుస్టేషన్లో ఈ విధంగా పోలీసులు ప్రజల మీద జులం చేస్తున్నారు. కాబట్టి వారికి నిధులు ఇస్తే జులుం చేయరు, ఒత్తిడి చేయరు అన్నది నా అభిప్రాయం. ఇందులో నేనే ప్రత్యక్ష సాక్షిని, దానికి వేరే చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ప్రశ్న పోలీసు స్టేషన్ల నిర్వహణకు సంబంధించినది. నిర్వహణ కొరకు నిధులు విడుదల చేస్తున్నాము. అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిధులు విడుదల చేస్తున్నాము. ఒకవేళ ఎక్కడైనా గౌ.సభ్యులు చెప్పినట్లుగా అక్రమంగా పోలీసులు కలెక్షన్స్ చేస్తున్న సంఘటనలను మా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. అవసరమైన మేరకు నిధులు విడుదల చేస్తాము. అవినీతి జరగకుండా చూస్తాము.

ఉ.10.10

## సాగర్ కాలువలో పూడిక తీయుట

ప్రశ్న నెం.16 (2350)

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు(పర్చూరు):

గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. గత 3,4 సంవత్సరాలుగా సాగరు కాలువలో ఒండ్రును తొలగించని విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, తక్షణమే ఆ పనిని చేపట్టడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?

**భారీ నీటి పారుదల శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ) :**

అ. అవునండీ. గత 3,4 సంవత్సరాలుగా నాగార్జున సాగరు కాలువలలో ఒండ్రును తొలగించలేదు. అక్కడ అక్కడ కాలువ ప్రవాహానికి విపరీతమైన ఆటంకం ఉన్న చోట్ల అడ్డంకులను, విఘాతాలను తొలగించడం జరిగింది.
ఆ. ఎ.పి.ఇ.ఆర్.పి. కింద నాగార్జున సాగరు కాలువలలో ఒండ్రును తొలగించే ప్రతిపాదన ఉంది.

పై పనికి అదనంగా, రెండు కాలువలలోను ఒండ్రును తొలగించడంతో సహా ఎన్.ఎస్.పి. కింద పునరావాసం, ఆధునికీకరణ పనులను చేపట్టే ప్రతిపాదన ఉంది. ఈ విషయంలో ప్రతిపాదనలను రూపొందించడమవుతున్నది. పనులను వెంటనే చేపట్టడం జరుగుతుంది.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఈ ప్రశ్న వేసిన కారణం ఏమిటంటే, సాగరులో ఈ సంవత్సరం నీరు ఉన్నప్పటికీ మేము చాలా ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడింది. సాగరులో నీళ్లు వదలినప్పటికీ కూడా ప్రకాశం జిల్లాలో 4-5 నియోజకవర్గాలలో చివరి వరకూ నీరు రాని పరిస్థితి ఉంది. ఉదాహరణకు, అద్దంకి ప్రాజెక్టు కెనాల్ 38 కి.మీ. హెడ్ వద్ద ఫుల్ ఛార్జి 2400 క్యూసెక్కు ఉంటే వదలినప్పుడు కేవలం 1600 క్యూసెక్కు రాని పరిస్థితి ఉంది. ఎక్కువ వదిలితే కట్టలు పొర్లి పగిలిపోయే పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం మెయిన్ కెనాల్ 2-3 సార్లు ఆపేరు. నీళ్లు పొర్లుతున్నాయని, లీకేజీ ఉందని మధ్యలో ఆపేరు. ఇంకోచోట 18వ మైలు వద్ద హైట్ 7.6 అడుగులు ఉంటే ఫుల్ చార్జి. అంటే 1700 క్యూసెక్కు రావాలి. కాని 1000 కూడా రాలేదు. 9 అడుగులు హైట్ ఉన్నప్పటికీ రాలేదు. ఈ పరిస్థితులలో షట్టర్సు ఒక చోట లేని పరిస్థితి ఉంది. షట్టర్సు లేకపోవడం వల్ల 50 క్యూసెక్కు రావలసిన చోట 100 లేక 70 క్యూసెక్కు పోవడం వల్ల కింద అనేక నియోజకవర్గాలలో నీరు రావడం జరిగింది. పూడిక తీయని మాట వాస్తవం అని మంత్రి గారన్నారు. పూడిక తొలగించే కార్యక్రమం ఎ.పి.ఇ.ఆర్. పి. కింద చేస్తామన్నారు. మంత్రి గారిని కోరేది, ఈ పథకం కింద వరల్డు బ్యాంకుకు సంబంధించి కార్యక్రమం ఏదైనా ఉందా? రూ.1500 కోట్ల వరకూ ఈ కాలువ యొక్క మరమ్మతులు చేయడానికి లైనింగ్ చేయడానికి, ఆధునికీకరణ చేయడానికి ప్రయత్నాలున్నాయని అంటున్నారు. ఉంటే అవి ఎప్పటిలోగా ప్రారంభం అవుతాయి? స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఒకవేళ లేట్ అయితే వచ్చే సంవత్సరం ఇదే మాదిరిగా ఉంటే చాలా ఇబ్బంది వస్తుంది. నీళ్లు ఉన్నప్పటికీ అందని పరిస్థితి ఈ రోజు ఉంది కాబట్టి స్పెసిఫిక్‌గా వచ్చే సంవత్సరానికి ముందుగానే ఏర్పాటు చేయడానికి ఎంత నిధులు కేటాయిస్తున్నారు? వరల్డు బ్యాంకు ప్రోగ్రాములో ఉంటే ఆది ఎప్పుడు ప్రారంభం అవుతుందో చెప్పాలి.

రెండవది, ఈ సంవత్సరం నీరు ఈ నెలాఖరు వరకూ ఇస్తామని చెబుతున్నారు. ఈ నెలాఖరు వరకూ ఇచ్చేటట్లయితే ఇంకా సగం కంటే ఎక్కువ పంట రైతు వద్దకు రాని పరిస్థితి ఉంది. ఈ నీటి విడుదల మార్చి 15 వరకూ పొడిగించవలసిన అవసరం ఉంది. సగం పంట అలానే ఉంది. ఈ నెలాఖరుకు వచ్చే నీరు సరిపోదు. మరో 15 రోజులు, అంటే మార్చి 15వ తేదీ వరకూ నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గతంలో ప్రారంభించిన పనులకు సుమారు రూ.24 కోట్ల 96 లక్షల పనులు వివిధ దశలలో ఉన్నాయి. ఈ సంవత్సరం సుమారు 218 పనులకు గాను రూ.63 కోట్ల 19 లక్షలతో ఈ కాలువలో నీటి సరఫరా ఆగిపోయేక పనులు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గౌరవ సభ్యులు అడిగినట్లు శాశ్వతంగా ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ఇబ్బందులను చూసి ప్రభుత్వం ఒక పథకం తయారు చేసింది. రూ.1480 కోట్లతో నాగార్జున సాగరు మోడర్నయిజేషను, రిహేబిలిటేషన్ కింద ఈ సిస్టం చేపట్టడానికి తయారు చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు పంపించడానికి త్వరలోనే ఏర్పాటు చేస్తాము. శాశ్వతంగా నాగార్జున సాగరు సిస్టం మోడర్నయిజేషను చేయడానికి పథకం తయారు చేశాము.

నీరు నెలాఖరు వరకూ ప్రభుత్వం ఇస్తుందని గతంలో చెప్పాము. ఏమైనా ఈ మొదటి పంట కాపాడటానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పేరుతో నీరుని దుబారా చేయడం, రెండవ పంటకు వాడటం వంటివి ప్రభుత్వం అదుపు చేయాల్సివుంది. ఈ మొదటి పంటను కాపాడతామని తెలియజేస్తున్నాను.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, సెకండ్ జోన్‌లో జనవరిలో నాట్లు మొదలు పెట్టారు. నీళ్లు లేట్‌గా ఇచ్చారు. మొదటి పంటను కాపాడతామంటున్నారు. కాబట్టి మార్చి 15వ తేదీ వరకూ నీరివ్వాలని మరొకసారి తెలియజేస్తూ ఈ సంవత్సరం సిల్టు తీయడానికి, ఆధునికీకరణ చేయడానికి ఎంత నిధులు పెట్టారో మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ సంవత్సరం రూ.63 కోట్లతో ప్రతిపాదనలు తయారయ్యాయి. కాలువలలో నీటి సరఫరా ఆగేక ఈ కార్యక్రమాలు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నాము. ఆలస్యంగా నీరు ఇచ్చామంటున్నారు. ప్రభుత్వం ఆగస్టు మాసం నుంచి గతంలో మాదిరిగా నీళ్లిస్తున్నాము. మొదటి పంట కాపాడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనికి అవసరమైన తరహాలో ప్రభుత్వం స్పందిస్తుంది.

MR. SPEAKER: Q.No.1944 (17) is postponed at the request of the Member.

## వెటరినరీ పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు

ప్రశ్న నెం.18(2247)

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత), శ్రీ వంశీకృష్ణ, (అచ్చంపేట) శ్రీ పి. లక్ష్మారెడ్డి(జడ్చర్ల):

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలో పశువైద్య పాలిటెక్నిక్‌లను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు) :**

అ. అవునండీ.

ఆ. మహబూబునగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలోని మడకసిర, పశ్చిమ గోదావరి జిల్లాలోని వెంకట రామన్న గూడెం, కరీంనగరు జిల్లాలోని కరీం నగరు, విజయనగరం జిల్లాలోని గరివిడిలలో ఐదు పశువైద్య పాలిటెక్నిక్‌లను నెలకొల్పే ప్రతిపాదనలు వ్యవసాయ శాఖ పరిశీలనలో ఉన్నాయి.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, అధికారంలోకి వచ్చేక కాంగ్రెసు ప్రభుత్వం తీసుకున్న ఒక మంచి నిర్ణయం ఈ పశు వైద్య పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం. నేను కోరేది, రాష్ట్రంలో దాదాపు 609 వెటర్నరీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే మాదిరిగా పేరా వెటర్నరీ మెడికల్ స్టాఫ్‌లో దాదాపుగా 931 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంత పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేయాలంటే ఈ నాడు మనం 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పాసైన యువకులకు ఒక సంవత్సరం పాటు శిక్షణ ఇచ్చి, ఎపాయింట్ చేస్తున్నాము. వారి సంఖ్య ఏమాత్రం సరిపోవడం లేదు. అదే విధంగా వెటర్నరీ కళాశాలల నుంచి పాసైన వెటర్నరీ

గ్రాడ్యుయేట్స్ కూడా ఈ ఖాళీలను నింపడానికి సరిపోవడం లేదు. అందువల్ల ఈ కళాశాలల ఏర్పాటు అనేది ఒక మంచి ఆలోచన. మన రాష్ట్రంలో 6 జోన్లు ఉన్నాయి. ఆంధ్రలో 3, రాయలసీమలో 1, తెలంగాణాలో 2 జోన్లున్నాయి. ఆ ప్రకారంగా 5 కళాశాలలు కాకుండా జోన్‌కి ఒకటి చొప్పున 6 పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఆ రకంగా ఆలోచన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఈనాడు ఏర్పాటు చేసిన ఈ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు వ్యవసాయ శాఖ పరిశీలనలో ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. వ్యవసాయ మంత్రి రఘువీరారెడ్డి గారు సభలో ఉన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఈ పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు చేస్తున్నారు. నేను కోరేది, ఈ కళాశాలల్లో అడ్మిషను పొందడానికి కావలసిన విద్యార్హతలు ఏమిటి? ఇది ఎన్ని సంవత్సరాల కోర్సు? ఒక్కొక్క కళాశాలలో ఎన్ని సీట్లు గరిష్టంగా తీసుకోబోతున్నారు?
ఉ 10 . 20

ఏ సంవత్సరం నుండి పనిచేయడం మొదలుపెడుతుందో తెలియజేయాలని తమద్వారా పశుసంవర్ధక శాఖమంత్రిగారు వారి దగ్గర వివరాలు ఉంటే చెప్పమనండి, లేకపోతే వ్యవసాయ శాఖమంత్రిగారు కూడా సభలో వున్నారు కాబట్టి ఈ వివరాలు తెలియజేస్తే బాగుంటుందని తమద్వారా మనవిచేస్తున్నాను .

శ్రీ జి. సూర్యారావుః అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుండి చిత్తూరు జిల్లాలోని పలమనేరులో ఒకే ఒక్క వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల మనకు ఉంది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 5 ప్రదేశాలలో ఈ పాలిటెక్నిక్ కళాశాలల ఆవశ్యకత గుర్తించి, రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీలు, రాబోయే సంవత్సరాలలో వీటి ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని ఈ 5 కళాశాలలు పెట్టాలనే ప్రతిపాదన తీసుకున్నాము . దీనికి అర్హత పదవ తరగతి పాసైతే సరిపోతుంది . రెండు సంవత్సరాల కోర్సులో ఒకటిన్నర సంవత్సరాలు కళాశాలలో చదువుతారు . 6 మాసాల కాలం హౌస్ సర్జన్‌గా వివిధ పశు వైద్యశాలల్లో వాళ్లు పనిచేయడానికి ఉద్దేశించడం జరిగింది . ఒక్కొక్క కళాశాలలోనూ సుమారు 25 మంది విద్యార్థులు చదువుకోడానికి కావలసిన అన్ని వసతులు ఏర్పాటుచేయడం జరిగింది . ఈ విధంగా వచ్చే విద్యా సంవత్సరం నుండే విద్యార్థులను తీసుకోవడం జరుగుతుంది . 5 కళాశాలలు ప్రారంభించబడతాయనే విషయం మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## హస్తకళల పరిశ్రమ ఆధునికీకరణ

ప్రశ్న నెం . 19 (1930)

శ్రీ టి దేవేందర్ గౌడ్, ఎ . ఎస్ మనోహర్ (చిత్తూరు) శ్రీమతి ఎ. శ్రీదేవి(ఆసిఫాబాద్) – గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ రాష్ట్రంలో హస్తకళల పరిశ్రమను ఆధునీకరించే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా ?
ఆ అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి ? అందుకు కేటాయించిన మొత్తం ఎంత ?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ)ః**

అ అవునండీ
ఆ రాష్ట్రంలో హస్తకళల పరిశ్రమను ఆధునీకరించడానికి ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఈ క్రింది చర్యలను తీసుకున్నది .

1 లేపాక్షి మార్కెట్ విక్రయ కేంద్రాలను పటిష్టపరచి, పునరుద్ధరించడం .

2. చేతిపనివారల హస్తకళల మార్కెటింగ్ కోసం నియతకాలికంగా హస్తకళల బజార్లు/ ఎగ్జిబిషన్లు ఏర్పాటుచేయడం .
3. హస్తకళల ఎగుమతుల అభివృద్ధి కోసం అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొనడం .
4. రాష్ట్రంలో హస్తకళల పరిశ్రమ అభివృద్ధి కోసం 2004-05 సంవత్సరంలో సంస్థ రు . 105 లక్షలు ఖర్చుచేసింది
5. సంస్థ తమ అంతర్గత వనరుల నుండీ, రాష్ట్రప్రభుత్వ/కేంద్రప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ సహాయంతోనూ వ్యయాన్ని భరిస్తున్నది .

శ్రీ ఎ . ఎస్ మనోహర్ : అధ్యక్షా, మంత్రిగారు హస్తకళలను బాగా డెవలప్ చేయాలని రాష్ట్రంలో వున్న కళాకారులు బాగా అభివృద్ధిలోకి తేవాలని చెప్పడం చాలా సంతోషం . అయితే, రు . 1 కోటి 5 లక్షలతో అభివృద్ధి జరుగుతుందా అనేది ప్రశ్నార్థకంగా వుంది . రాష్ట్రంలో రకరకాల హస్తకళలు వున్న మాట వాస్తవం . ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో అయితే కాళహస్తి, కలంకారీ, టెర్రకోట మట్టితో చేసే బొమ్మలు, చేతితో చేసే ఎంబ్రాయిడరీ చీరలు, అలాగే నిర్మల్ లో చేసే బొమ్మలు, విశాఖ జిల్లా కొప్పారంలో చేస్తున్న బొమ్మలు వంటివి ఉన్నాయి . 2004-05 ఇచ్చిన రు . 1 కోటి 5 లక్షల కంటే వచ్చే ఆర్థిక సంవత్సరం 2005-06 లో బడ్జెట్ పెంచుతారా ? చేతివృత్తుల కళాకారులు ప్రస్తుతం రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో వున్నారు . అన్ని వస్తువుల రేట్లు పెరిగాయి . టూల్స్‌తో, మెషినరీతో లక్షలాది ప్రొడక్ట్స్ తయారు చేయవచ్చు కానీ హస్తకళలు చేసే కళాకారులు ఎక్కువ చేయలేని పరిస్థితి ఉంది . వారికి కావలసిన మెటీరియల్, ఎక్స్‌పెండిచర్ విషయంలో వేరే రాష్ట్రాలు ఏ విధంగా పోటీ పడుతున్నాయో అదేవిధంగా ఆంధ్రరాష్ట్రంలో కూడా సమాయత్తం కావాలి . ఇండియాలో కాకుండా, ఇతర దేశాలలో కూడా ఆంధ్రరాష్ట్రానికి చెందిన కళాఖండాలు బాగా అమ్ముడు పోతున్నాయి . అందువలన ఇతర దేశాలకు పంపే విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చేసిన సూచన తప్పకుండా స్వీకరించి, హస్తకళల అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తాము . వారు చెప్పినట్లు రాష్ట్రంలో ఒక లక్ష 50 వేల మంది ఆర్టిజన్స్ వున్నారు . రు 1 కోటి 5 లక్షల కాకుండా ఇంకా ఎక్కువ పెంచడానికి, రాబోయే సంవత్సరాలలో ప్రయత్నం చేస్తున్నాము . వారు చెప్పినట్లు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కొన్ని దేశాలలో హస్తకళలు ప్రమోట్ చేయాలనే ఆలోచనతో చికాగో, రోమ్, స్పెయిన్‌లో హస్తకళల ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది . అక్కడ ఫ్రాన్‌ఛైజ్ ఇవ్వాలనే ఆలోచనతో కూడా వున్నాము . తప్పకుండా వారి సూచనను స్వీకరిస్తాము . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత హస్తకళలు అభివృద్ధి చేయాలని, గత ప్రభుత్వం ఈ సంస్థను మూసివేయాలని ఆలోచన చేస్తే ఈ ప్రభుత్వం వచ్చి, కాదు, హస్తకళల మీద ఆధారపడి వున్న కళాకారులు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఆ కళాకారులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉందని తెలియజేస్తున్నాను .

శ్రీ ఎ . ఎస్ మనోహర్ : అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేశాము . డ్వాక్రా గ్రూపుల ద్వారా కళలు అభివృద్ధి చేసి, డ్వాక్రా బజార్లు ఏర్పాటుచేసినపుడు బిల్‌క్లింటన్‌గారు కూడా కొనుగోలు చేసిన పరిస్థితి ఉంది . ఆ పద్ధతిలో పోవాలని నేను ప్రతిపాదిస్తున్నాను . వెలుగు కార్యక్రమం ద్వారా మహిళా గ్రూపులను ఏర్పాటుచేసి హస్తకళలను ఇంకా అభివృద్ధి చేసిన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను .

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు తప్పకుండా ఇంతకు ముందు మీరు చేసిన కార్యక్రమాల కంటే ఇంకా బాగా చేయాలనే ఆలోచనతో, హస్తకళల షోరూంలను అభివృద్ధి చేస్తున్నాము . విశాఖపట్టణం, విజయవాడలలో వున్న షోరూంలను త్వరలో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించాము . గన్‌ఫౌండ్రీలోని షోరూం ఇప్పటికే

రెనోవేట్ చేశాము . రాబోయే కాలంలో ఈ బిజినెస్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామనీ, రాబోయే కాలంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందని నా ఆలోచనలో ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

**విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలంలో భూ ఆక్రమణ**

ప్రశ్న నెం .20(2255)

Sri T. Venkata Rao (Guntur -2) - Will the Minister for Revenue be pleased to State:

(a) Whether it is a fact that the land worth of Rs. 5.00 crores in Sy. No.53/2B, 110/2B, 120/4/A8, 4/A10, 4/7, 4/8 and 7/1 in Anandapuram Mandal, Gudilova Village, Visakhapatnam District has been encroached and put up for sale by the encroachers; and
(b) If so, the action taken by the Government in the matter?

**MINISTER FOR REVENUE, RELIEF& REHABILITATION(SRI DHARMANA PRASADA RAO):**

(a) No, Sir.
(b) Does not arise.

శ్రీ టి వెంకట రావుః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వ పరిపాలనలో వేలాది ఎకరాల ప్రభుత్వభూమి అన్యాక్రాంతం కావడమే కాకుండా గత ప్రభుత్వం లో వున్న రాజకీయనాయకుల సహకారంతో, ప్రోద్బలంతో ప్రత్యక్షంగా వేలాది ఎకరాల భూమి కబ్జా చేసి, ప్లాట్లు చేసుకుని అమ్ముకోవడం జరిగింది . ఇటీవల చాలా భూములలో ఇటువంటి అవకతవకలు జరిగినట్లు, కబ్జా చేసినట్లు చాలా పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చింది . విశాఖపట్టణం జిల్లాలోని భీమునిపట్నం నియోజకవర్గంలోని ఆనందపురం మండలం లో స్థానిక తెలుగుదేశం పార్టీ ఎంపిపి రాజాబాబు అనే అతను, రు 5 కోట్ల విలువైన ప్రభుత్వభూమిని కబ్జాచేయడమే కాకుండా, ప్లాట్లు చేసి అమ్మాలని ప్రయత్నం చేస్తే స్థానిక పోలీసులు, ఎంఆర్వో రెవిన్యూ అధికారులు ఆ ప్రభుత్వభూమిని కబ్జా నుండి రక్షించి కేసు పెట్టడం జరిగింది . మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను . రాష్ట్రవ్యాప్తంగా ఎన్నివేల ఎకరాల ప్రభుత్వ ఆస్థులు, భూములు కబ్జాలో వున్నాయి ? వీటి వెనుక ఉన్న నాయకులు ఎవరు ? వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? పోలీసుల ద్వారా తీసుకున్న చర్యలు ఏమిటి ? అటువంటి ప్రభుత్వ ఆస్థులను సత్వరమే ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, సభ్యులు ఈ ప్రశ్నలో సర్వే నెం . 53/2/బి, గురించి అడిగారు గురించి అడిగారు . ఇది 7 . 84 సెంట్లు . ఇది గవర్నమెంట్ గంభీరు రిజర్వాయరు క్రింద అవసరం మేరకు ఎక్వయిర్ చేయడం జరిగింది . ఇది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కంట్రోల్లోనే ఉంది .

ఉ.10.30

అట్లాగే సర్వే నెం.110/2 బి, 120/4/ఎ8 లకు సంబంధించి, ఈ రెండు సర్వే నెంబర్లు ఈ విలేజ్లో లేవు. అందుకని ఎవరూ ఆక్రమించడానికి అవకాశం లేదు. అట్లాగే సర్వే నెం.4/ఎ10, 4/ఎ11, 4/8 లలో వున్న భూమిని గురించి గౌరవ సభ్యులు అడిగారు. అది 1.90 ఎకరాల భూమి చెరువు క్రింద వుంది. అదే విధంగా సర్వే నెం.7/1 గురించి కూడా అడిగారు. అది

గుడిలోవ గ్రామంలో వుంది. అది ఇంకా సబ్–డివైడ్ కాలేదు. దాని క్లాసిఫికేషన్ డ్రై క్రింద వుంది. దాని ఎక్స్‌టెంట్ 10.25 ఎకరాలు. అది దేవాదాయ శాఖకు సంబంధించిన భూమి.

అర్బన్ ఏరియాలో వుండే ప్రభుత్వ భూములకు ఇటీవలి కాలంలో ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆక్రమణలకు గురవతున్న విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వస్తోంది. ఆయా ప్రాంతాలలో వుండే సంబంధిత అధికారులను చర్యలు తీసుకోమని, అందుకు అవసరమైతే పోలీసుల సహాయం కూడా తీసుకోమని ఆదేశిస్తున్నాము. మేము ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం మీరు చూస్తూనే వున్నారు. ఈ పర్టిక్యులర్ సర్వే నెంబర్లలో భూమిని గురించి గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం వుంది, దానిపైన సంబంధిత రెవిన్యూ అధికారులు ప్రాపర్‌గా యాక్ట్ చేసారు.

భూమి ఎవరి ఆధీనంలోకీ వెళ్లకుండా సరియైన చర్యలు తీసుకోవడం జరిగింది, అన్యాక్రాంతం చేయాలని ఎవరైతే ప్రయత్నం చేసారో, వారి మీద కేసు నమోదు చేయడం జరిగింది, ప్రస్తుతం కేసు నడుస్తోంది. ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడానికి వీలు లేదనే ఉద్దేశ్యంతో డిపార్ట్‌మెంట్‌ను అలెర్ట్ చేసి అన్యాక్రాంతానికి పాల్పడుతున్నటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటున్నాము. ఇంకా మా దృష్టికి వచ్చినట్లయితే అటువంటి వాటి మీద కూడా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం వైపు నుంచి 610 జి.ఒ.కు సంబంధించిన వయొలేషన్స్‌కు సంబంధించి గిర్‌గ్లానీ కమీషన్ నివేదికను సభ ముందుంచారు. ఆ విషయానికి సంబంధించి ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే, 610 జి.ఒ.కు వున్న వయొలేషన్స్ మీద రకరకాలుగా ఆందోళన చెందుతున్నారు. ప్రాంతీయ పరమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సమస్యను ఏదో విధంగా పరిష్కరించడానికి, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టి కాని, లేక సభలో చర్చించడం ద్వారా కాని ఒక మార్గాన్ని కనుక్కోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, నిన్ననే తమరి అనుమతితో సభలో గిర్‌గ్లాని రిపోర్ట్‌ను పెట్టడం జరిగింది. ఈ సమస్య ఒక్క రోజుతో పోయేది కాదు, దానికి చాలా హిస్టరీ వుంది. గిర్‌గ్లాని రిపోర్టే కాకుండా, అంతకు ముందు జి.ఒ.124 వుంది, జి.ఒ.610 వుంది, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఒకటుంది, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరక్షన్ వుంది, కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ ఒకటుంది. అవన్నీ దృష్టిలో వుంచుకుని, ఈ అంశాన్ని మొత్తం డిటెయిల్డ్‌గా పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వుంది, అందులో రెండో అభిప్రాయానికి తావు లేదు.

అనవసరమైన అపోహలకు అవకాశం లేకుండా ఎక్కడ పొరపాటు జరిగింది, దానిని ఎట్లా సరిదిద్దాలి అనేది ప్రశాంతంగా ఆలోచించాలి. అందుకని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. రిపోర్ట్‌ను సభ్యులందరూ చదువుకోవడానికి వీలుగా సభలో వుంచాము. మా ఆలోచన సాధ్యమైనంత త్వరలో ఆల్ పార్టీ మీటింగ్‌ను ఏర్పాటు చేసి, అవసరమైతే ఒక ఫుల్ డే డిస్కషన్ పెట్టి, ఆ సమయంలో కూడా సంబంధిత అధికారులను – అంటే జి.ఎ.డి., సర్వీసెస్ వారిని, లా డిపార్ట్‌మెంట్ వారినీ కూడా పిలిపించి మాట్లాడడానికి అభ్యంతరం లేదు. దాని గురించి టి.ఆర్.ఎస్. మిత్రులు కూడా నాతో మాట్లాడారు. థరోగా పరిశీలన చేయాలనే ఆందోళన వారికి కూడా వుంది.

ఆంధ్ర ప్రాంతం నుంచి వున్న మిత్రులు కూడా ప్రాంతీయపరమైన విభేదాలకు, అపోహలకు ఇది దారి తీయకుండా ప్రశాంతంగా మాట్లాడాలనే మాట అంటున్నారు. మేము త్వరలోనే మిత్రులతో మాట్లాడి, వారి కన్‌వీనియంట్ డేట్ చూసి,

సమగ్రంగా చర్చించే నిమిత్తం మీటింగ్ పెడతాము. దీని మీద ఆల్‌రెడీ క్యాబినెట్ సబ్‌కమిటీ పనిచేస్తోంది. వారికి కూడా గిర్‌గ్లాని రిపోర్ట్‌ను స్టడీ చేయడానికి కొంత సమయం ఇవ్వాలి, ఆలోగా వారు స్టడీ చేసి వస్తారు. దీనిని తీవ్రమైన సమస్యగా ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. దీనికి సముచితమైన రీతిలో పరిష్కారమార్గం కనుక్కోడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఎప్పటిలోగా మీటింగ్ ఏర్పాటు చేస్తారో, డేట్ చెప్పండి.

శ్రీ కె.రోశయ్య ః డేట్ ఇప్పుడే చెప్పడం కరెక్ట్ కాదు. నేను మాట్లాడి ఏర్పాటు చేస్తాను.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మల్లాది స్వామి గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri Malladi Swamy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Malladi Swamy represented Kakinada Assembly Constituency from 1978-1983 and again 1989 to 1994. He was Chairman, Backward Classes Corporation. He became Minister for Fisheries in Sri Kotla Vijaya Bhaskara Reddy's Cabinet. He was Editor, Monthly Magazine "Jala Saradhi." He tried a lot for the upliftment of Backward Class people in general and fishermen in particular.

He was 73 years old. He died on 26th December, 2004.

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ యలమంచలి నాగేశ్వరరావు గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri Yalamanchili Nageswara Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Yalamanchili Nageswara Rao was a Member of Andhra Pradesh Legislative Assembly from 1999-2004 representing Kankipadu Constituency in Krishna District. He used to advocate that public representative should be ideal and transparent. He tried to develop his Constituency.

He was 69 years. He died on 2nd January, 2005.

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి. వెంగళ రావు గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri P.Vengal Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri P.Vengal Rao represented Kavali Assembly Constituency, Nellore District during 1983-1985. He tried to develop his Constituency.

He was ailing for some time and breathed his last on 9th January, 2005. He was 61 years.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి .రాజీరెడ్డి గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri G.Raji Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri G.Raji Reddy represented Peddapalli Assembly Constituency, Karimnagar District during 1978-1983. He was very simple and distributed his lands to the poor. He tried to develop his Constituency.

He died on 19th January, 2005. He was 69 years old.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కె. నారాయణ గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri K.Narayana, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri K.Narayana was a Member of Andhra Pradesh Legislative Assembly during 1972-1978. He represented Jangaon Assembly Constituency. He fought against Nizam's rule. He tried to develop his Constituency.

He died on 8th February, 2005. He was 75 years old.

We shall observe two minutes silence as a mark of respect to the departed souls.

(The House observed silence for two minutes nem con)

MR.SPEAKER: All the papers are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the 45th Annual Report of the Andhra Pradesh State Warehousing Corporation for the year 2002-03, as required under Section 31(11) of the Warehousing Corporations Act, 1962 and

2. A copy of the 40th Annual Report of Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619(A)(2) of the Companies Act, 1956.

## సభా సమక్షములో పెట్టిన పత్రములు

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16th February, 2005.

MR.SPEAKER: Now Tea Break for ten minutes.

(The House adjourned at 10.39 for Tea Break for ten minutes)

( సభ ' టీ ' విరామం అనంతరం తిరిగి ఉ.11.06 ని.లకు ప్రారంభమైనది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## సభా కార్యక్రమము

MR. SPEAKER : The next item on the agenda is motion of thanks to the Governor's Address. We will continue the discussion on that.

శ్రీ పి. కేశవ్‌: మీతో కోఆపరేట్ చేయాలనే మైక్ అడుగుతున్నాము...

MR. SPEAKER : Mr. Keshav, you always have submissions to make. But you also know that there certain limitations with regard to the matters relating to the Chair. You are all Senior Members and are well aware of the rules and regulations and the procedures which were followed earlier. Here, the issue is pertaining to the Chair.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: నేను ప్రస్తావన చేస్తున్న అంశం హౌజ్‌కి సంబంధించిన అంశం. నిన్న, మొన్న బి.ఏ.సి మీటింగ్‌కి పిలిచారు. సజెషన్స్ ఇచ్చాము. ఈ లైవ్ టెలికాస్ట్‌కి సంబంధించినంతవరకూ మా పార్టీ అభిప్రాయం చెప్పడం జరిగింది. గౌరవ స్పీకర్‌గారు చెబుతారని ఊహించాము. ఏమి చేస్తే బాగుంటుందో మేము అభిప్రాయం చెప్పాము. మా ఉద్దేశ్యం ఒకటే. దీనిని

ప్రవేశపెట్టినప్పుడు, ఈ సభలో జరుగుతున్న అన్ని అంశాలు ప్రజలందరికి స్పష్టంగా తెలియాలనే ఉద్దేశ్యంతో ఒక మంచి విప్లవాత్మకమైన మార్పును తీసుకువద్దామని సిస్టం పెట్టాము.

మిస్టర్ స్పీకర్: మిమ్ములను నిన్న బి.ఏ.సికి పిలిచాను. Here, there are two things. One is the subject related to the Chair. Since, it is a subject related to the Chair, the Chair in consultation with the BAC has taken a decision. Definitely, I would like to convey the information to all the political parties today itself with regard to the same. You kindly, wait till I give a ruling on that.

In the BAC, you have expressed your opinion and subsequently, we took a decision as to how we can ensure and regulate the proper functioning of the House, a functioning which is going on for a long time. Same policies and same practices would continue. Since you have raised it here, I personally inform and also write a letter to all the Floor Leaders on the decisions taken by the BAC. నేను చెప్పాను. ఏమి నిర్ణయం తీసుకున్నామో చెప్పాము. మీకు లిఖితపూర్వకంగా పంపిస్తాను. దానికిగాను అందరూ సహకరించండి. You have kindly understand the things as the matter is related with the Chair. దీనికి సంబంధించి గతంలో కూడా డైరెక్షన్స్ ఇచ్చారు. కాబట్టి దయచేసి సహకరించండి. హౌజ్ అయిన తరువాత I will call you on this.

( అంతరాయం )

Earlier, rulings have been given on this. I need not quote those rulings again.

ఉ.11.10

మిస్టర్ స్పీకర్ :- గతంలో చెప్పిన విషయాలేచెప్పి సమయాన్ని వృథా చేయకండి. I do not want to waste the time of the House. This is a matter concerning the chair, kindly understand and kindly cooperate. I will call you and inform the decision taken in the B.A.C.

SRI CH. RAJESWARA RAO (Siricilla): Speaker sir, I am on a point of order.

MR. SPEAKER: There cannot be a point of order on an issue relating to the chair. You are a senior Member. Now, we are on Motion of Thanks on Governor's Address. Kindly take your seats. tel.

{Interruptions}

Rajeswar Rao garu, you are a senior Member and all others are senior Members. Kindly understand that I cannot allow you to discuss on this subject. The issue relating to the chair cannot be discussed. This is based on rules, this is based on earlier rulings and directions. Let us not deviate from this. If you have any thing, you can definitely meet me and I will convey the decision taken in the B.A.C.

{Interruptions}

I am sorry, your point of order has been over-ruled because the matter related to the chair. As you are aware, the matter pertaining to the chair cannot be discussed. I request you to take your seats.

{Interruptions from Sri Ch. Rajeswara Rao}

Kindly, listen to me. This is an issue, which is related to the chair. In view of the earlier rulings, directions and also because of the existing rules the matter cannot be discussed in the House. We have to go by rules, rulings and earlier directions. These are the normal parliamentary practices, which have to be maintained with the cooperation of the entire House. If you still want to say any thing, I will be available in my chambers, you can come and discuss with me. Now, allow the debate on Motion of Thanks on Governor's Address. Kindly understand the position. బి.ఎ.సి.లో కూర్చొని డిస్కస్ చేసి నిర్ణయం తీసుకొన్నాము. మీరు ఇంకా ఏమైనా చెప్పదలచుకొంటే నా ఛేంబర్‌కి వచ్చి మాట్లాడండి. We will sit and sort it out. But this matter cannot be discussed here.

SRI CH. RAJESWARA RAO: A point of order is a point of order. It cannot be over-ruled.

MR. SPEAKER: Kindly understand. బి.ఎ.సి.లో కూర్చొని డిస్కస్ చేసి నిర్ణయం తీసుకొన్నాము. మీరు ఇంకా ఏమైనా చెప్పదలచుకొంటే I will be available for all the Members. If you have any grievance or issues relating to the chair, you can definitely come and meet me. We have to follow the parliamentary practices.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ :- ఇదే అంశంపై నిన్న వారు సభా సమయాన్ని వృధా చేశారు. ప్రతిరోజు ఈ విధంగా వారు (తెలుగుదేశం) సమయాన్ని వృధా చేస్తే ఎట్లా? చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, the issue has already been discussed twice in the B.A.C. and the Speaker has given assurance on this matter.

మిస్టర్ స్పీకర్ :- బి.ఎ.సి.లో చర్చించుకొన్నాము. I cannot allow such discussions here. You are all welcome to meet me at any time. మిమ్మల్ని నా ఛేంబర్‌కి పిలుస్తాను. దయచేసి కూర్చోండి.We are always open for discussion. You can meet me in my chambers.

{Interruptions}

I am sorry, it is an issue related to the chair.

SRI P. KESAV (Uravakonda): It is an issue related to the entire House.

MR. SPEKAER: I am inviting you all to my chambers and you can discuss it with me. I will call you right now. Let the discussion begin so that I will call you immediately. The House has to function. Kindly take your seats. What more do you want? This is not fair.

{Interruptions}

We have discussed it in the B.A.C. Rajeswara Rao garu; I made my stand very clear. There was no discussion for a point of order. Where is the question of point of order now? In order to arise any point of order; there must be some discussion. No debate has taken place now. So there is no point of order. Kindly understand this. Once again, I request all the Members, whoever have any grievance or suggestions to make, please meet me in my chambers and we can sort it out. I will call you immediately. దయచేసి కూర్చోండి. I will be available in my chambers immediately, where you can meet me. We are guided by certain principles, we are guided by certain rules, and we are guided by certain directions. So we have to go with this. These are normal practices, which is for all of us. I request all of you to cooperate.

{Interruptions}

I would have permitted your point of order, provided there was a discussion. Now, there is no need for a point of order. గవర్నర్ ప్రసంగంపై ధన్యవదాలు తెలిపే చర్చ ప్రారంభమైన వెంటనే మీరు నా ఛేంబర్‌కి రండి. అక్కడ డిస్కస్ చేద్దాము.

{Interruptions}

I appreciate your concern. But I welcome you to my chambers, we can sort it out there. You are all senior Members and you are aware of the rules, directions and rulings etc. Kindly understand this. I have to run the House, please take your seats.

SRI CH. RAJESWARA RAO: I am on a point of order.

MR. SPEAKER: I am not permitting. I have made my point very clear.

ఉ.11.20

(అంతరాయం )

MR. SPEAKER: The issue is very clear. నిన్న కూడా నేను ఈ విషయమై చెప్పాను. Since the issue related to the chair, I said I would call for B.A.C. meeting. బి.ఎ.సి లో మాట్లాడేందుకు అందరినీ పిలిచాం . అక్కడ మాట్లాడాము. I request the Members to kindly cooperate. You are all seniors and I need not reiterate rules, regulations and parliamentary practices. You are all well versed with the procedures. ఇవన్నీ నేను తమకు మళ్లీ చెప్పే అవసరం ఉండకూడదు. I have given ruling on this making it clear that matter relating to the chair and issues relating to the chair cannot be discussed here in the House. You can sort it out in the chambers of Speaker. If you have any suggestions or grievances, you are welcome to meet me. I cannot allow you on this because it is not before the House. The business before the House is discussion on Motion of Thanks on Governor's Address, which has to be taken up now. Kindly cooperate with the chair.

{Interruptions}

Once again I am calling you to my chambers.

{Interruptions from Sri M.A. Gafoor & Sri Nomula Narasimhaiah}

నర్సింహయ్య గారూ there are certain limitations here. మనం నిర్ణయం తీసుకున్నాము. బి.ఎ.సి లో సర్టెన్ నిర్ణయం తీసుకున్నాము. దానిని పాటించ వలసిన బాధ్యత అందరిపైన ఉంది. తీసుకున్న నిర్ణయం పైన ఇంకా ఫర్దర్‌గా మీకు ఏమైనా అభిప్రాయం ఉంటే, ఇంకా మీరు ఏమైనా సూచనలు ఇవ్వాలనుకుంటే, మీకు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే , బికాస్ ఇష్యూ రిలేటెడ్ టుది ఛైర్ కాబట్టి నేను మిమ్మల్ని నా ఛాంబర్‌కు మళ్లీ పిలుస్తాను రండి. But the matter cannot be taken up in the House. నర్సింహయ్య గారూ దయచేసి ఈ ఇష్యూకు సంబంధించి మీరు మీ సలహా ఇవ్వండి.

( అంతరాయం )

ఆయన సజెషన్ ఇస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మీరు ఇచ్చిన అష్యూరెన్స్‌కు సంబంధించే , తమరు బి.ఎ.సి లో ఒక హామీ ఇచ్చారు. సభలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ యాజిటీస్ హౌస్‌లో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అన్నీ లైవ్ వెళ్లి

పోతాయి అన్నారు. ఇక్కడ ఏదీ కూడా కట్ అయ్యే పరిస్థితి లేదని చెప్పారు. పంచాయతీ అంతా దాని గురించే. నిన్న పూర్తి వివరాలు వినకుండా ప్రధాన ప్రతిపక్షం నుంచి వాళ్లు వెళ్లిపోయారు. ఈ రకంగా సభను స్టాల్ చేస్తూ పోతే మనకు ఇబ్బంది అవుతుంది. కాబట్టి ఒక వేళ ప్రతిపక్షం వారు చెబుతున్న దానిలో కూడా వాస్తవాలు ఉండి ఉండవచ్చు. ఖచ్చితంగా మనం వాటిని పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. మీరు నిన్న దానికి ఒప్పుకున్నారు. బాధ్యత తీసుకుంటామని అన్నారు. వారంటున్న విధంగా, ఆ రకంగా కాదని అష్యూరెన్సు ఇచ్చారు. ఇప్పుడు తమరి ద్వారా మా సూచన ఏమంటే ఈ విధమైన ఆందోళన లేకుండా ఉండేలా చూడాలి. ఒకవైపు 6 ఛానెల్స్ నుంచి ప్రొసీడింగ్స్ బైటకు పోతున్నాయి. ఆ ఛానల్స్ వద్ద ఇబ్బంది అవుతోంది, అందులో అన్ ప్రొఫెషనల్స్ కొందరు ఉన్నారు. దీనిలో కొంత బయాస్ ఉంది అన్నారు. పంచాయతీ అంతా ఇక్కడే. నేను అనేది మీరు ఏమైనా చేయండి. మీరు ఒక మీడియా అడ్వయిజరీ కమిటీని పిలవండి. వాళ్లు ఇస్తున్న ఫీడింగ్‌లో ఏమైనా తప్పు ఉందేమో చూడండి. అందులో తప్పు ఉంటే ఆ అడ్వయిజరీ కమిటీని పిలచి, మీరు ఆల్ పార్టీలను కూడా పెడతామని అన్నారు. ఆ ప్రతిపాదన తమరి ముందు ఉంది. అందువల్ల ఆల్ పార్టీ వారిని పిలచి, ఈ ప్రొఫెషనల్‌లో అన్ బయాస్డ్‌గా ఉండే అవుట్‌పుట్‌గా ఉండే దానికి, మీరు కాంకరెంట్‌గా విషయాన్ని చేసి దాన్ని చర్చకు తేవాలి. ఆ విధమైన దానికి ఇక్కడికిక్కడ ఇప్పుడు చర్చించడం సాధ్యం కాదు. మీరు చేస్తున్న ఏ విషయాన్ని మేము క్వశ్చన్ చేయడం కూడా న్యాయం కాదు. కాబట్టి మీరు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోండి. అలా పరిగణ నలోకి తీసుకున్న తర్వాత రేపుగానీ, లేకపోతే ఈ రోజు హౌస్ అడ్జోర్న్ అయిపోయిన తర్వాత దీనికి పరిష్కారం కనుగొంటే బాగుంటుంది. ఏదైనా ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా ఉండాలని అనుకుంటున్నాను. మా వైపు తప్పు జరిగినా, ప్రభుత్వం వైపు తప్పు జరిగినా బయట ప్రజలు చూడటానికి అవకాశం ఇవ్వాలి. దాని దగ్గర మనం ఎవరినీ కూడా గొంతు నొక్కే పరిస్థితి ఉండకూడదని నా అభిప్రాయం .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, బి.ఎ.సి లో రెండు సార్లు ఈ అంశాన్ని గురించి చర్చించడం జరిగింది. ప్రత్యక్ష ప్రసారానికి సంబంధించి ఎలాంటి ఆటంకాలూ జరుగకుండా ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకూ జరిగే ప్రొసీడింగ్స్‌లో మీరు పూర్తిగా సెన్సార్ జరుగకుండా , ఎడిటింగ్ లేకుండా అందజేస్తామని చెప్పారు. దాని గురించి ఏదైనా డీవియేషన్ ఉంటే, ప్రధాన ప్రతిపక్షం గానీ, ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉన్నాయంటే వాటిని బి.ఎ.సి.లో కూర్చుని చర్చించుకోవచ్చు. అవసరం అనుకుంటే ఒక వేళ నిజంగా తప్పులు జరిగి ఉంటే, వాటిని రెక్టిఫై చేసుకోవడానికి, ఇంకా జరుగకుండా చూసుకోవడానికి మీరు చర్యలు తీసుకుంటే బాగుంటుంది. హౌస్ నడవకపోవడం వల్ల , హౌస్‌ను స్టాల్ చేయడం మూలంగా బిజినెస్ జరగడం లేదు. సమస్యలు చర్చకు రావడం లేదని మేము మా ఆవేదన వ్యక్తం చేశాము. అందువల్ల మీరు బాధ్యత వహించాలి. ప్రత్యక్ష ప్రసారానికి ఎటువంటి ఆటంకం ఉండదని, ఎట్టిపరిస్థితులలోనూ అడ్డంకు కలిగించరని మీ పైన మాకు విశ్వాసం, నమ్మకం ఉన్నాయి. మీరు ఈ సభను నడపవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ , సభలో అందరూ అనుభవం గలవారే ఉన్నారు. అనుభవం లేని వారు ఎవరూ లేరు. కాబట్టి దానికి సంబంధించి సభా సమయం వృథా కాకుండా చూడాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, this issue has already been discussed not once but twice in your chambers. We have discussed the subject in B.A.C. Meeting for two and half-hours. Because of this issue, no other matter could have been discussed in the House. There is much to be discussed. After discussing the matter with all Leaders, we were given brief about it stating that this procedure has been adopted and continuing for a long time. You have informed us that this system has been carried out since 2001 by an agency. However, there were some objections and apprehensions. The Leader of Opposition said that editing has been done in telecast of the House Proceedings and you have given an assurance in the B.A.C. stating that you will personally look into the matter and see to it that no editing will be done and proper telecast will take place. In the B.A.C., meeting you have also made it clear that this matter would be referred to the General Purpose Committee that would consist of all the Floor Leaders, Chairmen of all the Committees, which would function under the chairmanship of the Speaker.

I think the Hon'ble Leader of Opposition should respect and trust the chair. We all have to respect the chair because individuals may come and go but the chair will be there. We are law makers and we have to abide by it. Our Leader of Opposition is familiar for his very good statesmanship. I am really surprised for the last 4-5 days because the Leader of Opposition is behaving like any other politician and politicising the issue and wasting the time of the House. The rule books are very clear. The issue has been discussed in the B.A.C. and all parties have been convinced with the word of the Speaker. I do not understand as to why the Leader of Opposition is still not allowing the House to run. The Hon'ble Speaker has given assurance, we have to believe the Speaker and we have to trust the word given by the chair. There are many important issues viz., suicides of farmers, power problem and minorities problem etc. We have to discuss them in the House. We do come here for taking part in the serious business. I appeal to them that the issue is closed and I request the chair that no further permission for discussion on the subject should be allowed because all the parties have reached a consensus and decided on it. The issue is closed and cannot be discussed here. Thank you.

ఉ.11.30

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఈ యొక్క డెమాక్రటిక్ సిస్టమ్‌లో సభలో జరుగుతున్నటువంటి వ్యవహారం చర్చ కాని లేకపోతే సభ్యుల ప్రవర్తన కాని ఒక దిక్కు. మనం ప్రింట్ మీడియాకు అనుమతి ఇచ్చినప్పుడు ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి ఏ రకమైన సెన్సార్‌కాని ఎడిటింగ్ కాని పోవలసిన అవసరం లేదు. టోటల్‌గా ప్రజలు చూడాలి, ప్రజలు నిర్ణయించాలి, సభలో ఏ రకమైన ప్రవర్తన చేస్తూ ఉన్నామో, పాలక, ప్రతిపక్ష పార్టీ కాని, మేము వ్యవహరించే విధానం ప్రజలు నిర్ణయించాలి. నిన్న కూడా ఇంత చర్చ జరిగిన తరువాత కొంత ప్రొటెస్టు చేస్తే అది టి.వి.ల్లో రాలేదు. అన్‌సెన్సార్, అన్‌ఎడిటెడ్‌గా పోవడం కోసం వయా మీడియా ప్లానింగ్ చేయవచ్చు. వయా మీడియా ప్లాన్ చేసే కమిటి వేసి అప్పగించినట్లయితే తప్పకుండా ఈ సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంటుంది. కాబట్టి మనం ఎవరం కూడా దీనిని రిస్ట్రిక్టు చేయకుండా సభలో జరిగేటటువంటి వ్యవహారం అంతా ప్రజలు చూసి నిర్ణయించాలి. దయచేసి మీరు ఆలోచన చేసి ఇక్కడ నుంచి ఏ రకమైన సెన్సార్ కాని ఎడిటింగ్ కాని లేకుండా చూడవలసిన అవసరం వున్నది. ఇక్కడ క్వాలిటి పెంచవలసిన అవసరం వున్నది, అవసరం అయితే టెక్నీషియన్సును మార్చ వలసిన అవసరం వున్నది. మీరుఅనుమతి ఇచ్చినట్లయితే వ్యయా మీడియాగా ఉన్నటువంటి సిస్టమ్‌లో ఏ రకమైన ఇబ్బంది లేకుండా ఐడియాస్ ఇస్తాము, సెషన్ అయిపోయిన తరువాత మీరు పిలవండి మేము వచ్చి ఐడియాస్ ఇస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లుగానే చాలా విలువైనటువంటి శాసన సభ సమయాన్ని ఏ మాత్రం వృధా కాకుండా ఒకరినిఒకరు అర్ధం చేసుకుని అవగాహనతో సులభంగా సమస్యను పరిష్కరించే అవకాశాలు ప్రయత్నించే వాళ్లలో నేను ఒకణ్ణి. నేను లేవతీసే సమస్య, మీరు బిజినెస్ అడ్వైజరీ కమిటిలో చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చారు. అది స్పీకర్‌గారి సొంతం సంబంధించిన విషయం . హౌస్‌లో లేవనెత్త అక్కరలేదు అనే దృష్టితో మీరు మాట్లాడుతుంటునే అర్దం అయింది. బిజినెస్ అడ్వైజరీ కమిటిలో ఇలా అభిప్రాయానికి వచ్చాము, పారదర్శకంగా మన చర్చలు ప్రింటు మీడియాతోబాటు ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా సంపూర్ణంగా వెళుతుందనే విశ్వాసపూర్వకమైన ప్రకటనచేస్తే అందరికంటే మొదలు సంతోషంతో మీ అభిప్రాయాన్ని గౌరవించే వాళ్లలో మేము ఒకరం . నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి అయిన సమయం సాధించుకుందాము హక్కు కదా అని చెప్పి లేస్తే నన్ను ఆపారు, మిత్రుల సలహా తీసుకున్నారు. మనస్సులో మీకు ఉన్న అభిప్రాయం, లేక మీ మనస్సులో ఉన్న అభిప్రాయాన్ని వూహించో వారు చెప్పిన దానిని మీ నిర్ణయంగా భావించవలసిన పరిస్థితిలో మేము ఉన్నాము. బాగానే చెప్పారు. వారు చెప్పిన దాంట్లో స్థూలంగా నేను ఏకీభవిస్తున్నాను.ఇవాళ అందరం ఏకాభిప్రాయంతో ఈ ఎలక్ట్రానిక్ మీడియాను పూర్తి వినియోగించుకొని దాని ద్వారా విచక్షణారహితంగా సంపూర్ణ అభిప్రాయాలు ప్రసారంద్వారా వెళ్లిపోయే ఏర్పాట్లు మీరు చేస్తానంటే అంటే కమిటి వేసిన వేయకపోయినా ఇంకా ఒకటి కాదు రెండు చేర్చినా ఉన్నటువంటి పరిస్థితుల్లో కాంపిటీషన్ పెట్టి లేక కమిటి అయినా పెట్టి ఎదో విధంగా సంపూర్ణ సత్యాన్ని బయటకు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పోవాలనేదే మా ఆకాంక్ష. దాని పైన ఏ మాత్రం అభ్యంతరం లేదు. స్పీకర్‌గారు సబ్జెక్టుకుపోవచ్చు,

స్పీకర్‌గారు మన అందరికి అధిపతి, హౌస్ ప్రాపర్టీ అయిపోయింది. చర్చకు వచ్చేసింది, ఇంతమంది మిత్రులు చెప్పారు. హౌస్ ప్రాపర్టీ వచ్చిన తరువాత మీరు మీ నిర్ణయాన్ని ప్రకటించండి, దాని పైన ప్రకటన చేస్తే ఇప్పుడు చర్చ పూర్తి చేసుకుందాము. ఎవరు కూడా రాజకీయం చేయడం లేదు, ఎవరుకూడా దీనిని అపార్థం చేయడం లేదు. అనవసరంగా దీనిని రాజకీయంగా ఒక పార్టీ పైన దుమెత్తిపోయడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. మీకు సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నది. మీరు మాత్రం అభిప్రాయాన్ని మర్చిపోండి, మా అభిప్రాయాన్ని స్వీకరించండి, నిర్ణయం చేయండి.

శ్రీ కొమి రెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, బిఎసిలో డిసైడ్ అయిన తరువాత కూడా మళ్లీ అదే కంటిన్యూ అయిపోతుంది పరిస్థితి చూస్తే . తెలంగాణాలో ఒక సామెత ఉన్నది '' ఎవరి చేతిలో కట్టె వుంటే వాళ్లు బర్రెను కొట్టుకు పోతారు మాదగ్గర'' ఎన్నిసార్లు మీ దగ్గరకు వచ్చినప్పుడల్లా, ఇక్కడ వచ్చినప్పుడు సమయం ఇచ్చుడు, మళ్లీ, మళీ.మీకు, దయాకరరావుకు, అందరికి సలహా చెబుతున్నాను. మేము కూడ ఎన్నికై వచ్చినాము, సమయం లేనప్పుడు మీరు కూర్చొమంటే చప్పుడు కాకుండా కూర్చొని పోతున్నాము. రేపటి నుంచి మేము కూడా ఇట్లానే లాటి పట్టుకొని వచ్చేసి స్పీకర్‌గారి దగ్గర నిలబడితే సమయం వస్తుంది అంటే, దయచేసి రిస్ట్రైన్ చేసుకోవాలి, మీరు ప్రతిసారి ఒక చిన్న దానికి స్పీకర్ దగ్గర నిలబడిపోతామంటే మంచిది కాదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు రిస్ట్రైన్డు ఒకటి గ్రహించి డెమోక్రటిక్ నార్మ్స్‌లో నడిచేటట్టు ఏర్పాటు చేయాలని నేను మనవిచేస్తున్నాను. మొత్తం స్టాల్ అయిపోతుందంటే మంచిది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ విషయం బిఎసిలో ఫస్టు డే, గవర్నర్ అడ్రస్ అయిన తరువాత ఈ సమస్య అంతా ఎందుకు వచ్చింది ఒకసారి మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ ఇష్యూ మనం బిఎసిలో ముందు మాట్లాడికొత్త సిస్టమ్‌లో పోవాలని అనుకుంటున్నాము ఈ విధంగా వుంటే బాగుంటుంది, మీరు చెప్పండి అంటే మేము సజెషన్ ఇచ్చే వాళ్లము. దానిని మీరు ఒక పద్ధతి ప్రకారం చేసే వాళ్లం బాగుండేది. మేము ఇక్కడకు రావడం సింగిల్ ఏజెన్సీని ఇటీవల కాలంలో మార్చడం మార్చిన తరువాత గవర్నర్ అడ్రస్ వచ్చినప్పుడు, ఈ రోజున చేసిన ప్రొటస్టు ఏమి చూపించలేదని మిత్రులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీగారే చెప్పారు. ఇక్కడకు వచ్చి మళ్లీ మాట మార్చి మాట్లాడుతున్నారు. నేను ఆరోజు కూడా ఏమి మాట్లాడం అంటే ఏ ఏజన్సీకి ఇవ్వాలని కాని ఏ చానల్‌కు ఇవ్వాలని కాని మేము చెప్పలేదు. మేము ఇక్కడ మిమ్ములను అడిగింది 2,3 కెమేరాలు పెట్టవచ్చు మీరు ఆలోచించండి అని, తెలుగుదేశంప్రభుత్వం ఉన్నప్పుడు మీకు కంటే ముందు ఉన్న స్పీకర్లు అంతా ఇక్కడ ప్రయివేటు చానల్సు ఉండాలి, అంతా కాంపిటేషన్ ఉండాలి అని, మళ్లీ ఒకసారి ఆలోచన చేస్తే మనం తీసుకొనే నిర్ణయాలు కూడా ఆదర్శంగా తీసుకొని పార్లమెంటు స్పీకర్ అయితే ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌ని చైర్మన్‌గా పెట్టి, వేరే స్పీకర్సును మెంబర్సుగా పెట్టి బ్రాడ్‌కాస్టింగ్ ఏ విధంగా చేయాలి? భారతదేశం మొత్తం ట్రాన్సుపరెంటు ఎట్లా తేవాలి, ఈ సమాచారం ప్రజలకు ఏ విధంగా తీసుకుపోవాలి అని ఆలోచించి కమిటి వేశారు. ఈ విషయంలో మనం చాలా ముందు ఉన్నాము. మీరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. మీ దగ్గర ప్లేస్ తక్కువ వుంటే 2 కాని 3 కెమెరాలు పెట్టండి, ఆ విధంగా పెట్టి రొటేషన్‌లో పెడతారా మీరు గైడ్ లైన్సు డిసైడ్ చేయండి, ఇక్కడ జరిగిన ప్రొసీడింగ్సు ఏ మాత్రం సెన్సారు చేయకుండా ప్రజల దగ్గరకు పోనీయండని చెప్పి రెక్వెస్టు చేశాము. ఇప్పుడు సిపిఐ, సిపిఐ (ఎం), ఎంఐఎం,ఈ విషయం మాట్లాడారు, నిన్న కూడా బయట ఒక విషయం మాట్లాడారు. ఆ రోజు మేము మాట్లాడింది కనీసం ఈ రోజు అయినా సరే నిర్ణయానికి 2 రోజులు మీరు చేశారు. మేము ఏమి రైజ్ చేయలేదు, విధిలేని పరిస్థితులలో మేము రైజ్ చేశాము. ఇందులో మూడు ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛ, మేము మాట్లాడే హక్కు, ప్రజలకు సమాచారం తెలుసుకొనే హక్కు. ఈ మూడు ఉన్నాయి.ఫండ్‌మెంటల్ రైట్సు, ఇది మొత్తం వ్యక్తిగత సమస్య కాదు హౌస్‌లో వచ్చింది, మీరు సభాపతిగా ఈసమస్యను పరిష్కారం చేయాలి, పరిష్కారం చేసేటప్పుడు మేము కూడా మీతో సహాకరించాలి, అందరం కలసి సమస్యను పరిష్కారం చేయాలి, పరిష్కారం చేయడమే కాకుండా ప్రజలు మనం చేసింది కరెక్టు అనే పరిస్థితి ఉండాలి తప్ప ఇంకొకటి కాదు. నిన్న బిఎసిలో , ఇప్పుడు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, శ్రీ నోముల నరసింహయ్యగారు చెప్పారు, మేము వచ్చేసిన తరువాత, వారు కమిటి విషయం చెప్పారు మాకు అయితే తెలియదు. కాని ఈ హౌస్‌లో అనౌన్సు చేస్తే ఇంతకుమునుపే మేము,

మీకు కోపరేట్ చేసే వాళ్లం, కొన్ని సజిషన్సు ఉన్నాయి. ఈ రోజు టెక్నాలజీ స్ట్రాంగ్‌గా వచ్చింది. ఈ రోజు కెమారా ఒక ఏజెన్సీకి మీరు ఫిక్సు చేసుకొని తరువాత సజిషన్ వాళ్లు ఇచ్చారు. ఇప్పుడు ఉన్న ఏజెన్సీకి పెద్దఅనుభవం లేదని ఒక ఫీలింగ్ వున్నది. ఎలట్రానిక్ మీడియలో మంచి ఏజెన్సీలు ఉన్నాయి. ఆ ఏజెన్సీ మీరుఫిక్సు చేసి ఇక్కడ నుంచి 4 కెమెరాలు పెడితే 4 కెమెరాలు ఇన్‌పుట్, అవుట్‌పుట్‌తో నేరుగా ఆ కేమేరా టి.వి.లో వెళుతుంది. శ్రీ నోముల నరసింహయ్యగారు అదే చెప్పారు. నేను మిమ్ములను కోరేది ఇక్కడ ఏ మాత్రం సెన్సారు లేకుండా 4 కేమేరాలు పెట్టి ఇక్కడ ఇప్పుడే నేరుగా టి.వి.లకు ఇవ్వగల్గితే ప్రజలు చూస్తారు.
ఉ.11.40

టెక్నాలజి ఏవిధంగా పెరిగిందంటే ఒకవేళ టి.వి.లో చూపించకపోయినప్పటికీ ఇంటర్నెట్‌లో డైరెక్ట్‌గా లైవ్ పెట్టే పరిస్థితి ఉన్నది. అక్బరుద్దీన్ ఒవైసీగారు మాట్లాడారు. ప్రజాసమస్యలు చాలా ఉన్నాయి. ఎన్నో సమస్యలపై చర్చించాము. ఆయా సమస్యలపై చర్చలు ప్రజలు తెలుసుకోవాలి. ప్రింట్ మీడియాను మనం రెస్ట్రిక్ట్ చేయటంలేదు. అన్నీ చూసిన తరువాత వారు ఏవిధంగా కావాలంటే ఆవిధంగా వ్రాసుకుంటున్నారు. అదేవిధంగా ఏమాత్రం సెన్సార్ చేయకుండా ఎలక్ట్రానిక్ మీడియాకు నాలుగు కేమేరాలలో అవుట్‌పుట్‌ను నేరుగా టి.వి. ఛానల్స్‌కు ఇవ్వండి. వారు ఏది కావాలంటే అది బ్రాడ్‌కాస్ట్ చేసుకుంటారు. ఈరోజు ప్రింట్ మీడియాను మనం శాసించటంలేదు. చాలామంది రిపోర్టర్స్ ఉన్నారు. మినిట్ టు మినిట్ ఏమి జరిగిందో వ్రాస్తున్నారు. హౌస్‌లో ఏమి జరుగుతుంది, మూడ్ ఏవిధంగా ఉంది, ఎవరెవరు మాట్లాడుతున్నారు, వారి బాడీలాంగ్వేజ్ ఏవిధంగా ఉన్నది, వారు ఏ ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నారు ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉన్నది. హౌస్‌లో ఏయే ఎమ్.ఎల్.ఎ. ఏయే సమస్యలపై మాట్లాడారనే విషయాలన్నీ ప్రజలకు తెలియాలి. ప్రజాస్వామ్యయుతంగా ఏవిధంగా చేస్తారో, సెన్సారింగ్ లేకుండా ఏవిధంగా చేస్తారో, కమిటీని ఏవిధంగా వేస్తారో ఆ విషయాలన్నీ తెలియచేయండి. మేము కూడా శాటిస్‌ఫై అవుతాము. మీ మీద నమ్మకం పెరగాలంటే మమ్మల్ని కూడా మీరు విశ్వాసంలోకి తీసుకోవాలి. మేము ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నాము. ఒక నమ్మకంతో మీరు, మేము కలిస్తే తప్ప సభయొక్క హుందాతనం కాపాడలేము. దయచేసి మీరు ఏ నిర్ణయం తీసుకున్నారో ఆ నిర్ణయం చెప్పండి. దానికి మేము పూర్తిగా సహకరిస్తాము. నిర్ణయం చెప్పవలసినదిగా కోరుతున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, శాసనసభ పవిత్రత కాపాడే దిశగా దయచేసి మనందరం ఆలోచిద్దాము. ఈ పవిత్రత కాపాడటం మనందరి బాధ్యత, అందరూ ఆ దిశలో ఆలోచించాలి. శాసనసభకు సంబంధించినంతవరకు స్పీకర్ సర్వాధికారి. శాసనసభా ప్రాంగణంలో జరిగే కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రమేయంగాని, జోక్యంగాని, సలహా ఇచ్చే పరిస్థితిగాని లేదు. దయచేసి అర్థంచేసుకోండి. ఇదివరకు ఇక్కడ అనుసరించే పద్ధతులు మార్చారు అనే ఒక అపోహ, ఒక ఆరోపణ వచ్చింది. ఎలక్ట్రానిక్ మీడియాద్వారా జరిపే చిత్రీకరణ, సమాచారాన్ని బయటకు పంపే పద్ధతుల్లో మార్పు వచ్చిందనే భావన కొందరు మిత్రులకు ఉంది. ఈ మార్పులకు సంబంధించినంతవరకు సభ లోపలగాని, సభ బయటగాని తమతో మాట్లాడి ఎరుగను. నాకు తెలిసిన తరువాత, ఈ ఆరోపణ వచ్చిన తరువాత శాసనసభా వ్యవహారాలశాఖామంత్రిగా తెలుసుకోవలసిన బాధ్యత ఉంది కాబట్టి నేను పరిశీలనచేయించి ఏమైనా పొరపాటు జరిగిందా, మనం ఏమైనా మార్పుచేశామా అనే విషయాలు విచారిస్తే ఏ మార్పు కూడా లేదని తేలింది. నాకు తెలిసినంతవరకు ఒక్కటే మార్పు. ఇదివరలో ఒక ప్రైవేట్ ఏజన్సీ కేమేరాలు తీసుకువచ్చి ఆపరేట్ చేసేవారు. కాని ఇటీవల అతనకంటే తక్కువ ధరకు, అనగా రూ.36,000కు చేస్తున్నటువంటిదానిని రూ.34,000లకే చేస్తామని మరొకరు వస్తే మార్చి మరొకరికి ఇవ్వటం జరిగింది. కాని ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలి. వీటిని ఆపరేట్ చేస్తున్నవారు ఐ అండ్ పి.ఆర్. డిపార్ట్‌మెంట్ టెక్నీషియన్స్, కేమేరామెన్స్ తప్ప ప్రైవేట్ ఏజన్సీకి సంబంధించిన వారెవరూ లేరు. దీంట్లో చిదంబర రహస్యం ఏమీలేదు. నిన్నగాని, మొన్నగాని మాట్లాడుతున్నది ఏమిటి? బయట, ఇక్కడ, బి.ఎ.సి.లో ఏమి మాట్లాడారు? పద్ధతి మార్చారని అన్నారు. ఏమి మార్పు వచ్చిందని అడుగుతున్నాను. మొన్నటివరకు ఇంకొక కేమేరా, ఏదో ప్రైవేట్ ఛానెల్ ఉందని అంటున్నారు. అసలు ఆ ప్రైవేట్ ఛానెల్‌వారు శాసనసభా ప్రాంగణంలోకి వచ్చి ఎవరి పర్మిషన్‌తో కొంత కాలంపాటు ఆపరేట్ చేశారు? ఆనాటి స్పీకర్‌గారు ఆవిధమైన పర్మిషన్ ఇచ్చారా? బి.ఎ.సి.లో ఇచ్చారా? 2001వ సంవత్సరం అక్టోబర్ 3వ తేదీన ఆనాడు కేంద్రంలో

ఉన్నటువంటి ఎస్.పి. గుప్తా, ప్రిన్సిపల్ ఛీఫ్ పార్లమెంటరీ రిపోర్టర్‌కు వారు 25-09-2001 నాడు వ్రాసిన ఉత్తరానికి జవాబు వ్రాశాము. ఇక్కడి ప్రొసీడింగ్స్ ఏవిధంగా జరుగుతున్నాయో తెలియచేయాలని వారు కోరగా మన లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్‌ద్వారా ఆనాడు పంపించిన ఉత్తరం తమ అనుమతితో చదివి విన్పిస్తాను.

"I am to furnish herewith the following information regarding telecasting of the proceedings of the Andhra Pradesh State Legislative Assembly "LIVE" as desired by you.

I) LIVE telecasting of the proceedings of State Legislative Assembly being done in VHS format by using 4 Beta Camaras SEG 2000 Switcher, Vector Scope Wave form Monitor, Video equalizer and computers by providing 12 different Audio & Video outputs to enable other private T.V. Channels to telecast the proceedings LIVE through-out the State. For this purpose, this Secretariat is paying Rs. 36,000/- per Sitting to a private firm and the firm also records the proceedings in the format of VHS cassettes and VCDs which are handed over to this Secretariat at the end of each Session."

అంటే 2001లో లోక్‌సభలో ఉన్నటువంటివారికి మనం సమాచారం తెలియచేసేప్పుడు కూడా ఒక ప్రైవేట్ ఛానల్ మాత్రమే ఉన్నదని చెప్పాము. ఈరోజు కూడా ఒకటే ఉన్నది, రెండు లేవు. మార్పు ఏమి వచ్చింది? మీరుగాని, మేముగాని ఎవరైనా అవసరమైనప్పుడు సెన్సార్ చేయమని చెప్పాలి. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు మనం సహజంగా లోక్‌సభనుండి స్ఫూర్తిపొందుతాము. The guidelines for recording, telecasting and broadcasting of the proceedings in the Lok Sabha disclose that three or four cameras shall not be focussed on any interruption, dis-order or walk-out during the Address. In case of any such eventuality, the cameras shall be focussed only on the President/Dignataries. లోక్‌సభలో ఉన్నటువంటి నిబంధన అది. వారి ఆరోపణ ఏమిటి? గవర్నర్ ప్రసంగం జరిగినప్పుడు మా ఇంటరప్షన్స్ బాగా చూపలేదని. అసలు చూపలేదని అనటంలేదు. వారు కూడా తెలుసుకున్నారు. మొట్టమొదట అసలు చూపలేదని అన్నారు. మరలా వారే అట్లా కాదు, ఊరికే అట్లా చూపించి వదిలేశారని అన్నారు. దయచేసి ప్రతిపక్ష నాయకులుగాని, మిగిలినవారుగాని అర్థంచేసుకుని ఆలోచనచేయమని కోరుతున్నాను. మొన్నటి రోజున, అనగా 15వ తేదీనాడు పి.వి. నరసింహారావుగారి కండొలెన్స్ తీర్మానం పాస్‌చేశాము. దాని అవుట్‌పుట్‌ను తీసుకుని ఛానెల్స్‌వారు వారికి ఇష్టం వచ్చినట్లుగా ప్రసారంచేసుకున్నారు. వారిని ప్రశ్నించే హక్కు నాకుగాని, మా ప్రభుత్వానికిగాని లేదు. అటువంటి హక్కు కావాలని కూడా కోరుకోవటంలేదు. అవుట్‌పుట్ ఒక్కటే ఇచ్చారు. ఒక ఛానెల్‌లో పి.వి.గారికి సంతాపం తెలియచేసే తీర్మానంపైన ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు చేసిన ప్రసంగం మాత్రమే చూపించారు. మరొక ఛానెల్‌లో ఇంకొకరి ప్రసంగం కూడా చూపించారు. ఒక ఛానెల్‌లో సునామి బాధితులకు సంతాపం తెలియచేసే తీర్మానంపై మాట్లాడిన మెంబర్స్ ఎవరినీ చూపించలేదు. మరొక ఛానెల్‌లో దీనిపై మాట్లాడిన ముగ్గురిని చూపించారు. అదేవిధంగా ప్రస్తుత శాసనసభలో సభ్యులుగా ఉన్న మిత్రులు రవిగారు హత్యచేయబడితే వారికి సంతాపం తెలియచేసే తీర్మానంపై 5 మంది, 6 మంది మాట్లాడటం చూపించారు. అది వారి ఇష్టం. వారిని ఎవరు ప్రశ్నిస్తారు? పి.వి.గారి సంతాపంపైన మాట్లాడినవారిని మేము చెప్పారని చూపించారా? సునామి బాధితుల సంతాపంపై మాట్లాడినవారిని అసలు చూపించలేదు, ఇక్కడ 5 మందిని ఎందుకు చూపించారని అవివేకంగా ప్రశ్నించటానికి మేము తయారుగా లేము. అవుట్‌పుట్‌ను వారికి ఇష్టం వచ్చినట్లుగా వాడుకోవచ్చు. వారు వాడుకున్నదానికి స్పీకర్‌గారిని, శాసనసభను తప్పుపట్టమంటారా? సెన్సార్ చేశారని అంటారా? ఇప్పటికే enough of the House time has been wasted. ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయి. మీకు కూడా ఆసక్తి ఉన్నది. ప్రతిపక్షాలకు ప్రభుత్వంనుండి సమాచారం సేకరించాలని, అవసరం అయితే, తప్పు జరిగితే నిలదీయాలని మీకు కూడా ఆతురత ఉంటుంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. స్పీకర్‌గారి ఆదేశాలను శిరసావహిస్తామని ప్రభుత్వపక్షాన మేము తమకు సంపూర్ణమైన హామీ ఇస్తున్నాము. మూడు రోజులనుండి చూస్తున్నారు. ఎక్కడ ఏమిజరిగినా మేము ఓరిమితో కూర్చున్నాము తప్ప తిరిగి మాట్లాడే ప్రయత్నం చేయలేదు. దయచేసి పార్లమెంటరీ సాంప్రదాయాలను కాపాడుకుందాము. మీరు అర్థంచేసుకోండి. క్రొత్తగా మార్పు వస్తే ఎందుకు మార్పు వచ్చిందని స్పీకర్‌గారిని ప్రత్యేకంగా అడగాలి తప్ప శాసనసభను వేదికగా తీసుకుని దానిపై చర్చచేయటం సరైన పద్ధతి కాదు.

ఉ.11.50

ప్రభుత్వం పైన ఏమైనా వుంటే మాట్లాడండి కాని స్పీకర్ గారికి సంబంధించి కాని, వారి డొమినియన్‌కు సంబంధించి కాని మాట్లాడాలనుకుంటే వారి ఛేంబర్స్‌కు వెళ్లి ఇదివరకు మాట్లాడినట్లుగానే మరలా వెళ్లి మాట్లాడండి. కాని నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇప్పటికి అయిన చర్చ అయ్యింది. అందరి అభిప్రాయాలూ విన్నాం . కనుక దీనికి ఇక ఫుల్‌స్టాప్ పెట్టి ఇతర చర్చకు వెళదాం. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొని అన్ని విషయాల గురించి మాట్లాడండి. ఈ ప్రభుత్వం యొక్క ల్యాప్సెస్ గురించిమీ అభిప్రాయాలు చెప్పండి. ప్రభుత్వ కార్యక్రమాలు మెరుగుపరచుకునేలా మీ సలహాలు, అభిప్రాయాలు చెప్పాలని కోరుతున్నాను.

MR.SPEAKER: I would like to add one more. ఇప్పటికే ఈ విషయంపై చర్చ జరిగింది. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు కూడా వాటికి సంబంధించిన లెటర్ డేట్లతో సహా వివరాలు చెప్పడం జరిగింది. గతంలో కొనసాగిన పద్ధతినే కొనసాగిస్తూ దానిలో ఇంకా ఫర్దర్‌గా ట్రాన్స్‌పరెన్సీ కొరకు ఒక మార్పు తీసుకురావడం జరిగింది. ఆ మార్పు ఏమిటంటే ఈ టెలివిజన్ ఔట్‌పుట్ ను మానిటర్ చేయడానికి జనరల్ పర్పస్ కమిటీ వుంటుంది. ఈ కమిటీలో అన్ని ప్రతిపక్షాల వారు, కమిటీ ఛైర్మన్లు వుంటారు. వారందరూ చూసి రెగ్యులేట్ చేయడానికి మరియు to ensure total transparency in our telecast అనే దానిపై I am ensuring that. ఒక్కసారి మనం ఔట్‌పుట్ ఇచ్చిన తరువాత టెలివిజన్ ఛానల్స్ పైన ఉదయం ఎనిమిదిన్నర నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు జరిగే కార్యక్రమాలను చూపే విషయంలో వారికే అధికారం వుంటుంది. We cannot force them. ఎలాగూ ఈ విషయం ఇప్పుడు చర్చకు వచ్చింది కాబట్టి I can only make a suggestion to the Hon'ble Chief Minister to write a letter to the Union Ministry to consider as to whether Doordarsan can extend one exclusive channel to telecast the Andhra Pradesh Assembly like they are doing in the Parliament. అటువంటిది వస్తే బాగుంటుంది. May be the Government can write. From 8.30 a.m. to 1.30 p.m., if Doordarsan can come forward to telecast our proceedings totally, then it will also be in the larger interests of the House. We will close the issue here.

*(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)*

MR.SPEAKER: We have debated well enough. ఇంకా ఫర్దర్‌గా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే you can come to my Chambers. I am always open for suggestions. Now the issue is closed here. Now, we will go on to the Motion of Thanks to the Governor's Address.

(INTERRUPTIONS)

I have made my point very clear. We will leave it here. I have concluded on this. దీన్ని ఇంతటితో క్లోజ్ చేద్దాము. This is a matter where a decision has been taken. ఇంకా ఫర్దర్‌గా ఏమైనా చెప్పదలచుకుంటే చెప్పవచ్చు. If you have any further suggestions, you can meet me. How can you go on like this? It cannot be endless. Kindly respect the sentiments. I am asking you. You can meet me in my Chambers. I am sorry. Now, no more on this. I have allowed enough. You have told your opinion.

(AT THAT STAGE, SRI CHANDRA BABU NAIDU WANTED TO SPEAK)

MR.SPEAKER: Babu Garu, you have already told your opinion. Kindly understand. We will leave it here now. . If there is anything, I am open. ఇప్పటికే ఈ విషయంలో I have appointed a Committee. The Committee will monitor. If you want to meet me also, you can meet me. It is not something which will end today. ఈ రోజుతో అయిపోయే పని కాదు కదా ఇది! For any suggestion, you can meet me. Now, let us leave it here. Kindly understand. I have to stop it somewhere. This is enough. I have given opportunity to all the Members on the issue related to the Chair. Now, let us close this issue.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: How long do you want to continue like this? చెప్పాను కదా There is a Committee on General Purposes. They will also look into it.

SRI P.KESHAV: We want to thank the Chair.

MR.SPEAKER: There is no need to thank the Chair. It is deemed to be thanked. Now, no more on this. I cannot allow. దయచేసి కూర్చోండి. Chandra Babu Naidu Garu, you spoke almost for so long. Minister spoke for so long. అంతటితో క్లోజ్ అయిపోయింది. I have concluded this. I have appointed a Committee. I am open for discussion. I have closed it. There is no winding up on this. Please take your seats. The issue is closed. This is an issue which should not be discussed. But still I allowed you. There has been an elaborate discussion and we have concluded this. If you have any suggestions, you can come back to me. That is enough. Kindly understand.

SRI P.KESHAV: One minute sir.

MR.SPEAKER: It is not a question of one minute or two minutes. It is a question of giving opportunity to everybody. Everybody have expressed their views and I have closed the issue. I have said, I am open for suggestions also. What more do you want? Kindly understand. There are limitations. If it is an issue related to some other matter, I would have permitted. But this is a matter which cannot be taken beyond this. Kindly understand. This is not done. I have already gone beyond certain limits and permitted discussion here. You have to understand, respect and appreciate that. This is not done. You cannot go beyond that. This is not done.

SRI P.KESHAV: Take us into confidence.

MR.SPEAKER: We have to draw a line. No, I cannot allow like this. Please do not push the Chair beyond certain limits. Let the Chair do not go beyond certain limits. Kindly understand. If you want to protest, you can. You also have the option to protest. But this is not a matter for that. The issue is not closed. We have not concluded. It will be a dynamic process. It is always open for changes. It is open for suggestions. I have made my point clear. I have concluded on this issue. We will close it. Kindly take your seats. I cannot allow. I have taken the entire opinion on this. If you have any suggestions, you are welcome for suggestions. This House is not the venue for such suggestions. In spite of that, I have allowed. Again, if you have further suggestions, you are always welcome to me. You have so many options. Kindly understand. Now, please take your seats.

(INTERRUPTIONS)

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు.............

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR.SPEAKER: You are all Senior Members. You have to appreciate the fact. The House has to be run by certain guidelines and the issue related to the Chair cannot be discussed. In spite of that, I have permitted.

(INTERRUPTIONS)

Agency itself is private. Kindly take your seat. You have made your suggestions.
మ.12.00

Do not precipitate further. We are open for suggestions. What is this? We are still open for suggestions.

(INTERRUPTIONS)

Kindly understand. You are all senior Members. I have made my point very clear. Now, the issue is very clear. This is a matter which I have permitted beyond certain levels. Please take your seat. Do you want to protest? Can it be allowed? You are all senior Parliamentarians. Is this allowed anywhere? Can it be protested against the Chair? మీకు పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి పూర్తి అవగాహన వుంది, అలాంటప్పుడు How could you do this? Can there be a protest on the Chair? Already I have told many times. If you want to protest, you can. I have spelt out very clearly about the rules, procedures and practices. Even then, if you want to protest, you are welcome.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ సబ్జెక్టుపై నోముల నరసింహయ్యగారు, అదే విధంగా అక్బర్‌గారు, ప్రధాన ప్రతిపక్షంగా మేమూ చెబుతున్నాం . హౌస్ ప్రొసీడింగ్స్ కు సంబంధించి uncensored version ప్రజలకు వెళ్లాలని మేమంతా చెప్పాం . ట్రాన్స్‌పరెన్సీ ఉండాలని కోరుతున్నాం , మీరేమో ఒక కమిటీ వేస్తామని , యాజ్ ఇటీజ్‌గా పంపిస్తామని చెప్పారు. మేము ఈ సందర్భంగా ఒక సజెషన్ ఇస్తున్నాం . ఇప్పుడు ఏవైతే నాలుగు కెమరాలు అవుట్‌పుట్ తీసుకుంటున్నాయో, ఆ నాలుగు కెమరాలకు ఇచ్చే అవుట్‌పుట్‌ను డైరెక్ట్‌గా ఛానల్స్‌కు ఇవ్వండి. వాళ్లు ఏ అవుట్‌పుట్ కావాలంటే అది తీసుకుంటారని మేము సజెస్ట్ చేస్తుంటే మీరు దాని మీద రెస్పాండ్ కావడం లేదు. చాలా రీజనబుల్‌గా చెబుతున్నాం .

MR. SPEAKER : This is not a BAC meeting. Being the Leader of the Opposition, you are well versed with the Rules and Regulations. Kindly understand.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మేము మూడు, నాలుగు రోజుల నుంచి ఈ విషయం గురించి అడుగుతున్నాం . దాని మీద మీరు పాజిటివ్‌గా రెస్పాండ్ అయి వుంటే ఇప్పుడు మేము మాట్లాడే పరిస్థితి వచ్చేది కాదు కదా! మేము చెప్పినట్లుగా, అదే విధంగా ఇతర పార్టీల వారు చెప్పినట్లుగా ట్రాన్స్‌పరెన్సీ కావాలి, సెన్సార్ కాకుండా వెర్షన్ పోవాలి . మేము ఒక సజెషన్ ఇచ్చాం, ఇక్కడ నాలుగు కెమరాలు పెడుతున్నారు, ఆ నాలుగు కెమరాల అవుట్‌పుట్‌ను డైరెక్ట్‌గా ఛానల్స్‌కు ఇవ్వండని ఈ ఒక్క విషయాన్ని కోరాం, దానికి మీరు మామీద బాధ పడితే ఎలా? ఇది చిన్న విషయం , దీని మీద మీ స్పందనేమిటి? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను మీమీద బాధ పడడం లేదు. కేవలం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి చెబుతున్నాను. Please take your seat now. You have given your suggestion, that will be examined. I am not a technician to respond right now over this issue. I have appointed a General Purposes Committee which will look into this matter. గతంలో ఎలా ఉండేది, దాన్ని ఫర్‌దర్‌గా ఎలా ఇంప్రూవ్ చేయాలి, ఇంకా ట్రాన్స్‌పరెన్సీ రావలసిన అవసరం ఉందా అనే విషయాలను పరిశీలించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కు దూరదర్శన్ ద్వారా ఒక ప్రత్యేక ఛానల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ఒక లెటర్ వ్రాయమని ముఖ్యమంత్రిగారిని కూడా రిక్వెస్ట్ చేశాను. These are the things which have been going on . As far as your suggestion is concerned, there is a Committee to look into it. ఈరోజు ఒక సజెషన్ వచ్చింది, రేపొకటి వస్తుంది, వచ్చిన ప్రతి సజెషన్ మీద స్పీకర్ స్పందించాలంటే అది సాధ్యమవుతుందా? అందుకే ఒక కమిటీ ఏర్పాటు చేశాం . That Committee will look into it. Now, Motion of Thanks on Governor's Address.

## గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు

*శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ప్రతి సంవత్సరమూ శాసనసభ మొదటి సమావేశాలలో గవర్నర్‌గారు వచ్చి ప్రసంగించడం ఆనవాయితీ. గవర్నర్‌గారి ప్రసంగం ఏవిధంగా వుందో ఒకసారి ఆలోచిస్తే – ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయి, గత ప్రభుత్వాలు ఏవిధంగా పరిపాలన చేశాయి, వారి పాలనలో ఏవిధమైన లొసుగులున్నాయి, ప్రధానంగా వాటిని ఏవిధంగా సరిదిద్దుకోబోతున్నామో గవర్నర్‌గారు తన ప్రసంగంలో తెలియజేశారు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ఇటు మీకు, అటు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వ ప్రాధాన్యతలకు నిలువుటద్దం పట్టేవిధంగా గవర్నర్‌గారి ప్రసంగం ఉందని చెప్పక తప్పదు. వారు అనేక రకాల విషయాలు చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి, ప్రజాస్వామ్యంలో వుండే లక్షణాలు,పద్ధతులు తదితర వాటి గురించి చెబుతూ largest Democracy in the country అని కూడా చెప్పారు. ఈ రాజ్యాంగాన్ని అనుసరించి, ఈ డెమొక్రసీ సర్‌వైవ్ కావాలంటే పొలిటికల్ పార్టీ సిస్టం బాగా వుండాలని మనవి చేస్తున్నాను. రాజేంద్రప్రసాద్‌గారు గాని, ఇంకొకరుగాని, ఎవరేమి చెప్పినా మన రాజ్యాంగానికి సంబంధించినంత వరకు it is Federal in character and Unitary in spirit. ఈ ఫెడరల్ సిస్టం చాలా బాగుందని అనుకున్నపుడు సక్రమమైన పద్ధతులలో, నియమావళి ప్రకారం నడుచుకునే సైద్ధాంతిక పరమైన రాజకీయ పార్టీలు ఉండాలని అందరి భావన అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని దేశంలో వున్న ఇప్పటి రాజకీయ, ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకుంటే, దేశం మొత్తం మీద రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ప్రభావం అధికంగా వుంది. ముఖ కు ఒక పార్టీ పుడుతోంది, పుబ్బ కు ఒక పార్టీ పోతోంది. ఈవిధంగా చిన్నచిన్న పార్టీలు పుట్టుకొచ్చి ప్రజాస్వామ్య మనుగడకు, దేశ సుస్థిరతకు ప్రమాదం వాటిల్లే పద్దతులు, పరిస్థితులుంటే అది మంచిదా, చెడ్డదా? అని ఆలోచించవలసిన అవసరం మనకందరికీ ఉంది. ఎప్పుడైతే కేంద్రం బలంగా ఉంటుందో అప్పుడే మన దేశ సమగ్రత కాపాడడానికి అవకాశం ఉంటుందని నా అభిప్రాయం . కాని ఈనాడు కేంద్రంలో Coalition Governments వచ్చాయి. ఇందులో ప్రాంతీయ పార్టీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయనే విషయం మనకందరికీ తెలుసు . నలుగురు సభ్యులు, ముగ్గురు, ఇద్దరు, చివరికి ఒక్కరున్న పార్టీకి కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించాల్సిన పరిస్థితి వచ్చింది. ఎప్పుడు ప్రభుత్వం ఉంటుందో, ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి అందరూ కూడా best political system, two party system అనే దిశలో ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కొంతమంది పెద్దలు సలహాలు ఇచ్చారు. ఏ పార్టీకైతే 20 శాతం ఓట్లు వస్తాయో ఆ పార్టీకే పోటీ చేయడానికి అర్హత ఉండాలని, ఆవిధంగా ఎలిమినేట్ చేస్తూ పోతే, అల్టిమేట్‌గా two party system వస్తుందని చెప్పారు. అందువల్ల this principle has to be examined. I advocate this principle. National level లో కొన్ని గుర్తింపబడిన పొలిటికల్ పార్టీలున్నాయి . నేషనల్ లెవెల్‌లో కొన్నిప్రాంతీయ పార్టీలు కూడా పోటీచేస్తూ వున్నాయి. నా వ్యక్తిగత అభిప్రాయం చెబుతున్నాను, ప్రాంతీయ పార్టీలు నేషనల్ లెవెల్‌లో, పార్లమెంటు లెవెల్‌లో కాంటెస్ట్ చేయడం భావ్యంగా ఉండదేమో. ఆవిధంగా కాంటెస్ట్ చేయాలనుకుంటే నేషనల్ లెవల్ గుర్తింపబడిన పార్టీస్‌తో అలయన్స్ పెట్టుకుని , కామన్ మినిమమ్ ప్రోగ్రాము పెట్టుకుని, ఒక సింబల్‌తో మీరు ఎన్నికతో పోటీ చేయాల్సివుంటుంది. కేంద్రంలో ప్రభుత్వాలు పడిపోకుండా సుస్థిరమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలనే ఉద్దేశ్యంతోటే ఈవిధంగా చెబుతున్నానే తప్ప ప్రాంతీయ పార్టీలకు పోటీ చేసే హక్కు లేదనే పద్ధతిలో నేను మాట్లాడడం లేదు.

---

* An Astirisk before the name indicates conirmation by the Member.

అధ్యక్షా, గత ప్రభుత్వ విషయాల గురించి చర్చించుకోవలసిన అవసరం వుంది. చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎప్పుడూ ఒకటే చెబుతుండే వారు. ఏమిటయ్యా అంటే – ప్రజలే నా దేవుళ్ళు, సమాజమే నా దేవాలయం అనేవారు. ఈవిధంగా ప్రజలే నా దేవుళ్ళు, సమాజమే నా దేవాలయం అని చెప్పి నీరు–మీరు, క్లీన్ అండ్ గ్రీన్, జన్మభూమి, ఆదరణ, రోష్నీ అని అనేక రకాల పథకాలు ప్రవేశ పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. అన్ని పథకాలు పెట్టి చేసిందేమంటే, నామినేషన్ పద్ధతి మీద వర్క్స్ ఇచ్చి వాళ్ల పార్టీ జేబులు నింపుకోవడానికి పనికి వచ్చే పద్ధతులు అవలంబించారని చెప్పక తప్పదు. పనికి ఆహార పథకం గురించి మనకందరికీ తెలుసు . రూ. 5400 కోట్లు పనికి ఆహార పథకం క్రింద ఖర్చు చేశారు. అలాగే దాదాపు రూ. 2600కోట్లు నీరు–మీరు ప్రోగ్రాము క్రింద ఖర్చు పెట్టారు. అదే విధంగా రూ. 2వేల కోట్లు జన్మభూమి క్రింద ఖర్చు చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ క్రింద కూడా చాలా ఖర్చు చేశారు. అన్ని డిపార్టుమెంట్ల నుంచి ఫండ్స్ Mobalisation చేశారు. చివరికి దేవున్ని కూడా వదలి పెట్టలేదు, దేవుని ఆస్తులను వదలిపెట్టలేదు. మార్కెట్ యార్డ్స్, ఆర్.ఎఫ్ నిధులు వేటినీ వదలిపెట్టలేదు. ఎందుకు ఈవిధంగా నిధులు సమీకరించి నీరు–మీరు కార్యక్రమం పేరుతో వారిపార్టీ కార్యకర్తలకు ఈ వర్క్సను ఎంట్రస్ట్ చేసి వాళ్లు సంపాదించుకునే అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యమని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు నుంచి అంతరాయం )

దయచేసి ఓపిగ్గా వినండి. దొంగల దోపిడి, దారి దోపిడీ లాంటి కార్యక్రమము జరిగింది. ఈవిధంగా ప్రజాధనం దుర్వినియోగం అయిందని నేను చెప్పనవసరం లేదు, ప్రజలందరికీ తెలుసు . పనికి ఆహార పథకం క్రింద రూ. 5400 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టారు. అధ్యక్షా, నీరు–మీరు పై ఏర్పాటు చేయబడిన హౌస్ కమిటీతో మేము మొన్న చిత్తూరు జిల్లాకు వెళ్లాం . చిత్తూరు జిల్లాలో నీరు–మీరు కార్యక్రమం క్రింద రూ. 281 కోట్లు ఖర్చు పెట్టారని ఈ సదర్భంగా మనవి చేస్తున్నాను. అక్కడ కొన్ని వర్క్సను ఇన్‌స్పెక్ట్ చేశాం. ఒక ఊరిలో వాటర్‌షెడ్ పేరుతో 150 పనులు, 160 పనులు, 170 పనులు చేయడం జరిగింది. చేసిందే చేయడం, బిల్లులు డ్రా చేయడం జరిగింది. నీరు–మీరు పై వేసిన హౌస్ కమిటి రిపోర్టు వస్తుంది, అందులో అన్ని విషయాలు వెల్లడవుతాయి. అనుత్పాదక పథకాలకు నిధులు ఖర్చు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. రూ. 57వేల కోట్ల అప్పులు తెచ్చి చేసిందేమంటే – ఇటువంటి కార్యక్రమాలన్నింటినీ పెట్టి వారి కార్యకర్తలకు ఫలహారంలో పంచడానికేనని చెప్పక తప్పదు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ రాలేదు, ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు రాలేదు.

మ.12.10

ఒక్క పవర్ ప్రాజెక్ట్ రాలేదు. రు.16 వేల కోట్ల నుండి రు.57 వేల కోట్లు తీసుకువచ్చిన అప్పు డబ్బు ఏమయిందో అర్థం కాకాండా ఉంది. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసు పార్టీ హయాంలో ఇరిగేషన్ కోసం ఎక్కువ నిధులు ఖర్చు పెట్టడం జరిగింది. అనేక రకాల ప్రాజెక్టులు కట్టారు. తుంగభద్ర ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జున సాగర్, పోచంపాడు, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, ఎగువ సీలేరు, దిగువ సీలేరు, బలిమేల మొదలైన బహుళార్థ సాధక ప్రాజెక్టులన్నీ కట్టడం జరిగింది. కృష్ణా డెల్టా, పెన్నాడెల్టా, 150 సంవత్సరాల క్రితం కాటన్ దొర కట్టిన గోదావరి డెల్టా ఆనకట్ట కట్టారు. దురదృష్టమో, అదృష్టమో తెలియదు కాని గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రాజెక్టులలో నీరు లేకుండా పోయింది. అందువల్ల పంటలు పండలేదు. నాగార్జున సాగర్ 35 సంవత్సరాల క్రితం కట్టినది. అక్కడ కూడా మూడు, నాలుగు సంవత్సరాల నుండి నీరు రాలేదు. దానికి కారణమేమిటంటే.........

/అంతరాయం/

కరెంటు 24 గంటలు ఇస్తానని సుబ్బారాయుడుగారు ప్రజలకు ప్రామిస్ చేయడం జరిగింది. 24 గంటలు నీరు ఇవ్వాలంటే శ్రీశైలం డామ్‌లో అన్ సీజన్‌లో కరెంటు ప్రొడ్యూస్ చేయడం వల్ల నీరంతా నాగార్జున సాగర్ డామ్‌కు వస్తుంది. అక్కడ కూడా మరల కరెంట్ ప్రొడ్యూస్ చేయడం వల్ల ఆ నీరంతా కృష్ణా డెల్టాకు వస్తుంది. ఆ నీరు కృష్ణా డెల్టాలో నుండి సముద్రంలోకి

పోతుంది. అన్ సీజన్‌లో విద్యుత్ ప్రొడ్యూస్ చేయడం వల్ల చాలా ఇబ్బంది అవుతుంది. నీరు గ్రౌండ్ లెవెల్‌కు పోయింది. సాగర్‌లో 490 అడుగులకు, శ్రీశైలంలో 770 అడుగులకు పడిపోయింది. there is డిమాండ్. అదేమిటంటే శ్రీశైలం డాంలో 834 అడుగులు కనీసం ఉండాలని ప్రీవీయెస్ గవర్నమెంట్ చెప్పింది. ఇప్పుడు 854 అడుగులు స్టోరేజ్ కెపాసిటీ తక్కువ కాకుండా ఉండాలని ఈ ప్రభుత్వం నిర్ణయం చేసినారు. నాగార్జున సాగర్‌లో 510 అడుగులు ఉండాలని, demand ఉన్నది. దానివలన ఆయకట్టు దెబ్బతినకుండా చేయాలని మనవి చేస్తున్నాను. ఇండస్ట్రియల్ సెక్టార్‌లో బిహెచ్ఇఎల్, హెచ్ఎమ్‌టి, , హెచ్ఎఎల్, ఐడిపిఎల్, ఇసిఐఎల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలన్నీ కాంగ్రెసు హయాంలో స్థాపించినవి . జాతీయ రక్షణ పథకాలు , పరిశోధన రంగంలో విస్తృతమైన కృషి చేయడం వల్ల అన్ని రకాలుగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ జరిగింది. ఎపి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వార చాలా పరిశ్రమలు వచ్చాయి. అదే కారణము రెడ్డి ల్యాబ్స్, నాగార్జున కంపెనీ మొదలైనవన్నీ వచ్చాయి. ఎపి ఫైనాన్సు కార్పోరేషన్ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 40 పబ్లిక్ అండర్‌టేకింగ్సు ఉన్నాయి. వాటికి గాను పెట్టిన షేర్ క్యాపిటల్ రు.5242 కోట్లు including the prestigeous Nizam Sugar Factory ఖర్చు పెట్టడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్‌కు సంబందించినంత వరకు రు.3.5 లక్షలు ఉద్యోగులు పెట్టడం జరిగింది. వీటిలో లాస్ 1999-2000 లో రు.1860 కోట్లు నష్టాలు చూపించారు. 73 కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సు ఉన్నాయి. వాటిలో పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ రు.1000 కోట్లు పెట్టారు. కొన్ని పరిశ్రమలను ప్రయివేటైజ్ చేశారు. కొన్ని పరిశ్రమలను అమ్మడం జరిగింది. స్పిన్నింగ్ మిల్సు, షుగర్ ఫ్యాక్టరీలను కూడా అమ్మడం జరిగింది. అది కూడా గత ప్రభుత్వం చేసిన ఘన కార్యమేనని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఇన్‌వెస్టిమెంట్సు రు.502 కోట్లున్నాయి. ప్రజా వ్యతిరేక విధాన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కొన్ని ప్రధాన విషయాల గురించి ఆలోచించాలి. ఎన్‌టిఆర్ హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యపాన నిషేధం ప్రవేశ పెట్టాలని నిర్ణయించి, మొట్ట మొదటి సంతకం చేయడం జరిగింది. మీరు పాత చరిత్రను దూరదృష్టితో ఒకసారి ఆలోచిస్తే బాగుంటుంది. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడింది. 1956 వరకు ఆంధ్ర ప్రాంతంలో మద్యపాన నిషేధం ఉంది. ఇక్కడ నిషేధం లేదు. కుటీర పరిశ్రమలాగ మద్యం తయారు అయింది. దానిని ఎత్తి వేసి ఆంధ్ర ప్రాంతంలో కూడా మద్యం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారుణి వాహిని అనే పేరు పెట్టి సేల్స్ చేసి ఆదాయం సంపాదించాలని ఆలోచించి బాటిల్సు తయారు చేయించినారు. అప్పట్లో బాటిల్సు కుంబకోణం కూడా జరిగింది చంద్రబాబుగారికి బాగా తెలుసు. ఆయన ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని అనడం లేదు. రు.12 కోట్లు బాటిల్సు తయారు చేశారు. తరువాత సాచెట్సు తయారు చేసి బజారులో ఇష్టం వచ్చినట్టు అమ్మడం ప్రారంభించారు. అందువల్ల త్రాగడం ఎక్కువ అయింది. ఆ విధంగా తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత ఆదాయం కూడా పెరగడం జరిగింది. తాగుడు పెరిగింది దీనికి కారణమెవరో ఆలోచించాలి. ఎన్‌టి రామారావుగారు వచ్చిన తరువాత మద్యపాన నిషేధం ప్రవేశపెట్టారు. చంద్రబాబుగారు వచ్చాక డాక్టర్ సర్టిఫికెట్సు కకూడా వరద్దు చేశారు. చంద్రబాబుగారు మా మామ కంటే ఎక్కువ అమలు చేస్తానని అన్నారు. అప్పట్లో మీకు తెలుసు ఆ అక్రమ మద్యము వ్యాపారం ఎలా జరిగిందో. కాంగ్రెసు నాయకులు చేయవచ్చు లేకపోతే వేరేవారు చేయవచ్చు. దొంగ సారా వ్యాపారంలో 200 మంది ఉన్నారని తెలుగుదేశం నాయకులు, కాంగ్రెసు నాయకులు, పార్లమెంట్ సభ్యులు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని చంద్రబాబుగారు చెప్పడం జరిగింది. పేర్లతో సహా శాసన సభలో పేపరు పెట్టారు. అటువంటి వారి మీద ఏమి చర్య తీసుకున్నారు? No action has been taken so far. That is also a point for consideration. మద్యపానం గురించి చంద్రబాబుగారు చేసిన ప్రసంగాలు ఒకసారి జ్ఞాపకం చేస్తాను. ఎన్‌టి రామారావును తొలగించి చంద్రబాబుగారు తే.1.9.95న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆనాడు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలును మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పడం జరిగింది. దేవేందర్ గౌడ్‌గారు నవ్వుతున్నారు. ఆ రోజు వారు కూడా మంత్రి వర్గంలో ఉన్నారు. 1.3.96లో మద్యపానం అమలులో రాజీ లేదని చెప్పారు........

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నేను ఎందుకు నవ్వుతున్నానంటే......... వెంకట రెడ్డి గారంటే నాకు చాలా గౌరవం ఉంది. ఆయన ఈ హౌస్‌లో చాలా సీనియర్ మెంబర్. అధికారంలో ఉండి, పదవులలో ఉన్న వారికి ఇంకా అధికారంలోకి వచ్చామా లేదా?

అనే డౌటుతో ఉన్నారు. వారికి మమ్మలను విమర్శించడానికే సరిపోతుంది. మీరు ఏమి చేస్తారో చెప్పండి. ఏ కార్యక్రమాలు ఎలా చేస్తారో చెప్పండి. అది వదలి పెట్టి చెప్పినవే చెప్పడం బాగలేదు. అవన్నీ ఎలక్షన్లలో చెప్పినవే కదా. అయిపోయినవి కదా. ప్రభుత్వం ఏమి చేయాలి? గవర్నమెంట్ ఎలా ఫంక్షన్ చేయాలి? ఎలా ప్రామిసెస్ ఇచ్చారు. మీకున్న ఎక్స్‌పీరియన్సుతో అవి చెప్పండి. 93, 94, 95లో ఎలా జరిగిందో ఇప్పుడు చెప్పడం కాదు.

శ్రీ గాదె వెంకట రెడ్డిః ఇప్పుడు కరెంట్ టాపిక్ మద్యం గురించి. దీని బ్రహ్మాండమైన స్లోగన్సు, బ్రహ్మాండమైన కార్టూన్సు, బ్రహ్మాండమైన ఐక్య వేదికలు మరల ఫీల్డ్‌లోకి రావడం మరల పేపర్లలో వ్రాయడం, మరల ఆడవాళ్లంతా ముందుకు రావడం జరుగుతుంది.

మ.12.20

అధ్యక్షా, ఒక మాట జ్ఞాపకం చేసుకోమని నేను అంటున్నాను. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అంచల వారీగా అమలుపరుస్తామని చెబితే ఆనాడు శ్రీ విజయభాస్కర రెడ్డి గారు ......

( అంతరాయం )

ఈ మద్యపాన నిషేధానికి సంబంధించినంతవరకు ఒక పేపరు పేరు చెప్పదలచుకోలేదు. ఒక కాలమ్ పేరు పెట్టి ఈ మద్యపాన నిషేధం గురించి వ్యతిరేకంగా ప్రచారం చేశారనే విషయం మీకు తెలుసు. గౌరవనీయులు ఎక్కడకు వెళ్లారో తెలియదు కాని చనిపోయి వున్నారు, వారి గురించి పేరు ఈనాడు చెప్పకూడదు. ఆనాడు వున్న గవర్నర్ దీని విషయంలో వూరు, వూరు తిరిగి, పట్టణాలు, పట్టణాలు తిరిగి మద్యపాన నిషేదం గురించి చెప్పారనే మాట జ్ఞాపకం చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు అధికారానికి వచ్చిన తరువాత ఈ మద్యపాన నిషేధం సడలించడం జరిగిందని మీకు మనవి చేస్తున్నాను. సడలించిన తరువాత ఎక్కడా కాని, పేపర్లో కాని ప్రస్తావన జరగలేదనే విషయం మిలియన్ డాలర్ క్వశ్చన్ అని మనవి చేస్తున్నాను. it is a million dollar question. ఎప్పుడూ ఎందుకు క్రిటిసైజ్ చేస్తున్నారని అడుగుతున్నాను. వారు చెప్పిన మాటలకు, చేసిన పనులకు చాలా తేడా వుందనే పద్ధతిలో చెప్పడానికే ఈ విషయాలు మనవి చేస్తున్నాను. ఈనాడు కొత్తగా మద్యపాన నిషేధం పెట్టింది లేదు. మద్యపాన నిషేధానికి సంబంధించినంత వరకు ఇదివరలో 7,600 షాపులు వుంటే ఈనాడు 7,500 షాపులు పెట్టడానికి ఎందుకు అభ్యంతరము? దీని పైన పెద్ద ఉద్యమం తయారు చేసి ఏదో బెల్ట్ షాపులు వస్తున్నాయి, మద్యం పంచేస్తున్నారు అనే వాదన ఏదైతే వుందో అది తప్పుడు వాదన అనే మాట మనవి చేస్తున్నాను. ఏదో బార్ అంటున్నారు. మీ గవర్నమెంట్‌లో వున్న షాపుల కంటే ఈ ప్రభుత్వం ఎక్కువ షాపులు ఇచ్చిందా? అని ఒక ప్రశ్న వేస్తున్నాను. మధ్యవర్తులు, దళారులు, వ్యాపారస్తులు మొదలైన వారు రాష్ట్ర ఆదాయాన్ని పంచుకొని, వారి డబ్బును పెంచుకోడానికి ఈ పద్ధతి అవలంబిస్తున్నారు? ఇది తప్పా అని అడుగుతున్నాను. నిన్నటిదాకా ఏమి తప్పు, ఏమి ఒప్పు, ఎక్కువ షాపులు పెడితే ఏమి లేదు, ఈనాడు మేము మరలా అంగళ్లు పెడితే ఏమి? ఈనాడు ఐక్యవేదిక పేరుతో కొంత మవంది వస్తున్నారని అడుగుతున్నాను. కోపం వస్తే వచ్చుగాక? We are for you. I am behind you. You go and ask the Government. అని చెప్పటం సమంజసము గాదు. ఈ మాటలు చెప్పి ఎలా నాయకత్వం వహించి ఈ రాష్ట్రాన్ని పరిపాలించారో, ఏ విధంగా అధికారంలో వుండగా ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారో అర్థం కావటంలేదు. దీనిని ప్రజలు అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ విషయాలు ప్రప్రథమంగా చెప్పవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను. చెప్పే మాటలకు, చేసే దానికి పొంతన లేదు. అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేశారు. కాబట్టి 2004వ సంవత్సరము, మే నెల 11వ తారీఖున ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఇచ్చారు. అయ్యా, మీరు ఇక్కడ పనికి రారు. ఈ రాష్ట్రంలో ఇక్కడ పాలించడానికి మీరు పనికి రారు, మీరు అపోజిషన్‌లో కూర్చోమని ప్రజలు తీర్పు ఇచ్చారనే మాట మర్చిపోకూడదు. అధికారం పోయిన తరువాత దానిని జీర్ణించుకోలేక పోతున్నారు. నాగం జనార్ధన రెడ్డి గారు నవ్వుతున్నారు. నవ్వి ప్రయోజనం లేదు. జీర్ణించుకోలేక ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఏ విధంగా చేస్తున్నారో మీరు బాగా

ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. బురద చల్లే కార్యక్రమం పెట్టారు. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. దాదాపు అన్ని వర్గాల ప్రజల ఆమోదాన్ని పొంది నాయకుడు అయితే ఆయన క్యారక్టర్‌ను, కుటుంబము మీద అసత్య ప్రచారాలు చేసి ఆయన క్యారక్టర్‌పైన అసత్యాలు చెప్పి, పాడుచెయ్యాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేరు. అది అంటున్నారు, ఇది అంటున్నారు మీరు తొమ్మిది సంవత్సరములు, పది సంవత్సరములు రాష్ట్రాన్ని పరిపాలించిన వ్యక్తి. ఒక విధంగా సభా నాయకుడి గురించి చాలా చిన్నతనంగా మాట్లాడే పద్ధతి బాగాలేదు. ఈ విషయాలు మీరు చెప్పకూడదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఏ విధంగా దెబ్బతిందో ఒకసారి మనం ఆలోచించుకోవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. రెవిన్యూ రిసీట్స్ 1994వ సంవత్సరానికి సంబంధించినంతవరకు We were in surplus. 2003-04వ సంవత్సరము వచ్చేసరికి Rs. 3091 crores revenue deficit వచ్చింది అనే మాట మీకు గుర్తు చేస్తున్నాను. ఈ రెవిన్యూ డెఫిసిట్ ఏదైతే వుందో మేము అధికారంలోకి వచ్చిన తరువాత దీనిని ఏ విధంగా సరిదిద్దాలో, ఏ విధంగా సక్రమంగా చేయాలనేది ప్రభుత్వ ఆలోచనలో వుంది మరియు రోశయ్య గారు కూడా దీని గురించి ఆలోచిస్తున్నారు. అందువల్ల 1994-2004లో సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం రంగాలలో 44 శాతం రెవిన్యూ లోటు వుంది. అది 2004-05కి 26 శాతానికి తగ్గించాలని, 2005-06లో 19 శాతానికి తగ్గించిన రెవిన్యూ డెఫిసిట్ Not desirable in the interest of the financial situation of the State. దానిని గుర్తించాలని ప్రయత్నం చేస్తున్నారు. The step that you have taken in the right direction. I am congratulating the Government in this aspect. తరువాత 1994లో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆస్తులు, అప్పుల విషయానికి సంబంధించి దామాషా మీద ఆలోచిస్తే ఒక రూపాయికి సంబంధించి 63 పైసలు ఆదాయం వచ్చింది. 2003 నాటికి 63 పైసలు ఆదాయం వుంటే వంద పైసలు అప్పులు వున్న ఆర్థిక పరిస్థితిని మీకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసే పరిస్థితి ఏర్పాటు చేశారని మనవి చేస్తున్నాను. ఉపాధి కల్పనకు సంబంధించినంత వరకు 1993-94లో 2.4 శాతం వుండగా, 94 వచ్చేసరికి 1.1 శాతం పడిపోయింది. ఉపాధికల్పన అభివృద్ధి రేటు పడిపోయిందని చెప్పకతప్పదు. జీయస్‌డిపి.,కి సంబంధించి 1990-91లో జీయస్‌డిపి., అభివృద్ధి రేటు అదే కాలంలో స్థిరమైన ధరలతో 5.6 శాతముండగా ఇది జాతీయ స్థాయి ఆదాయం కంటే అధికం. You have risen to the power at that stage. 1995-2000 వచ్చేసరికి 5 శాతానికి రేటు పడిపోయింది. అదే సగటు కాలంలో జీడిపి., అభివృద్ధి రేటు 6.13 శాతం నేషనల్ లెవల్‌లో వుంది. 2000-04 సంవత్సరము వచ్చేసరికి 4.8 శాతానికి అబివృద్ధి రేటు పడిపోయింది. ఆనాడు జాతీయ సగటు రేటు 6.4 శాతంగా వుందనే విషయం మనవి చేస్తున్నాను. How the financial situation of the State has come down? అనే దానిని చెప్పడానికి నేను బ్రీఫ్‌గా రెండు, మూడు పద్ధతులలో మాట్లాడవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ విధమైన కారణాల వల్లనే రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేదు. మన రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి తగ్గింది. వ్యవసాయానికి సంబంధించినంతవరకు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి. గత పది సంవత్సరములలో వ్యవసాయాభివృద్ధి రేటు 1.07 శాతంగా వుంది. అంతకు ముందు దశాబ్ద కాలంలో అంటే గత పది సంవత్సరములకు ముందు 3.19 శాతంగా వుందని మనవి చేస్తున్నాను. How it has come down from 3.19% to 1.09% in so far as agricultural production is concerned? గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసే పరిస్థితి వుంది. అందుకని ఈ వ్యవసాయాభివృద్ధి రేటు ఇతర రాష్ట్రాలతో ఏ విధంగా వుందో, దక్షిణాది రాష్ట్రాలతో ఏ విధంగా వుందో మనం పోల్చి చూస్తే మన రాష్ట్ర పరిస్థితి ఎట్లా వుందో మనం ఒకసారి ఆలోచించుకోవాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 4.2 శాతంగా వుంది. Karnataka - 8.2%, Gujarat - 8%, Rajasthan - 7.7%, Tamil Nadu - 6.8%, Madya Pradesh - 7.1% and West Bengal - 6.8%. కాబట్టి గత పది సంవత్సరములలో రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని కంపారిటివ్ స్టడీ చేసుకున్నా కూడా మనం ఒరిస్సా, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలతో కంపేర్ చేసుకొని కూడా We are in a very, very bad condition. అని చెప్పడానికి ఈ గణాంకాలు చెప్పవలసిన అవసరం వచ్చింది. అధ్యక్షా, 1995-2000 సంవత్సరములో మన దేశానికి 50,103 కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు వచ్చాయి. దీనికి సంబంధించినంత వరకు ఆంధ్ర రాష్ట్రానికి ఏమి వచ్చాయి? అని మనవి చేస్తున్నాను. 50,000 కోట్ల రూపాయలు వచ్చే దానికి 1602 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయంటే ఏమిటన్న మాట. ఇది

నేను చెప్పింది కాదు. This report is given by Reserve Bank of India.-ఈ విధంగా ఆంధ్ర రాష్ట్రంలో వున్న ఆర్థిక పరిస్థితి కూడా కొంచెము అవగాహన చేసుకుంటే బాగుంటుంది. అందువల్ల ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలా దానిని సరిదిద్దుకోవాలో, ఎలా చేయాలో అనే ప్రధానమైన అంశాన్ని దృష్టిలో వుంచుకొని కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.
మ.12.30

పాపం ఆశ పడ్డాడు. అలిపిరి సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఒక సంవత్సరం ముందు ఎన్నికలు జరిపించారు. వారికి కథ గుర్తుందో లేదో, భస్మాసురుని కథ. భస్మాసురుడు ఏ విధంగా అయితే హతం అయ్యాడో, పాపం ఆలోచించాడు రాష్ట్రాన్ని మళ్లీ పరిపాలించాలి, 20 సంవత్సరాలు అధికారంలో ఉండొచ్చని చర్య తీసుకున్నారు. ఆయన అనుకున్నది ఏమిటంటే, నవంబర్‌లోనో, డిసెంబర్‌లోనో, జనవరి, ఫిబ్రవరిలోనో ఎన్నికలు జరుగుతాయి, ఈ అలిపిరి సంఘటనలను క్యాష్ చేసుకొని గెలవవచ్చు అని అనుకున్నారు. ఎలక్షన్ కమీషన్ వాళ్లు ఏప్రిల్ పెట్టారు. ఎలక్షన్ పెట్టే ముందు అనేక మాటలు చెప్పారు.

(ఇంటరప్షన్స్)

ఏమయ్యిందో ఆఖరికి, అందరికి తెలుసు! రాజశేఖర రెడ్డి గారు మన రాష్ట్రంలో పదహారు వందల కి.మి మండే ఎండల్లో పాద యాత్రలు చేసి, ప్రజల కష్టసుఖాలు తెలుసుకొన్నారు. ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ ఐకమత్యంగా ఉండి, బస్సు యాత్రలు కానివ్వండి అన్నీ, ఆ విధంగా మేము ఎన్నికల ప్రణాళికలు ఇవ్వడం జరిగింది. వారు చేసిందేమిటంటే, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు. అన్ని రకాల ప్రజలలో, కార్మికులలో, కర్షకులలో, ఎంప్లాయిస్ కాని అన్ని వర్గాల వారు ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ఆలోచించి అందరూ ఆలోచించి ఓట్లు వేశారు. బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచాము. ఆంధ్ర ప్రదేశ్‌లో, మే, 11వ తేదీన చారిత్రాత్మకమైన నిర్ణయం అని వారు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మేము ఎన్నికలలో వాగ్ధానాలు చేశాము. ఎన్నికల వాగ్ధానాలను ఎంతవరకు అమలుపరిచామనే విషయాన్ని కూడా ఒకసారి చెప్పాలని అనుకుంటున్నాను. పొద్దున్నే చర్చ జరిగింది. మహిళల చర్చ జరిగింది. అంతకు ముందున్న పరిస్థితి ఏమిటి? ఈ మహిళలకు సంబంధించినంతవరకు పొదుపు లక్ష్మి పథకాన్ని జ్ఞాపకం చేస్తున్నాను. ఈ పథకాన్ని 1993వ సంవత్సరంలో శ్రీ పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకముని మనవి చేస్తున్నాను. తరువాత బి.జె.పి వచ్చినతరువాత డ్వాక్రా అని పేరు మార్చారు. ఈనాడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఏమిటంటే, నాలుగు లక్షల నలభై రెండు వేల డ్వాక్రా సంఘాలు ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

ఎవరు పెట్టారు ఆడ వాళ్లకు ఈ పథకాలు? వారు ఏమి పెట్టింది లేదు. వారికి ఉన్న పరిస్థితి ఏమిటి? ఇక్కడ రెండు పద్ధతులు ఉన్నాయి. రివాల్వింగ్ ఫండ్, బ్యాంక్ టై అప్ . రివాల్వింగ్ ఫండ్ ఎన్ని సంఘాలకిచ్చారంటే, ముప్పై వేల సంఘాలకు ఇచ్చారు. ఇంకొకటి కూడా ఉంది. ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పారు. మహిళా సంఘాలు ఎవరైతే బ్యాంకులలో డిపాజిట్ చేస్తే , దానికి మూడు శాతమే వడ్డీ. కాని వాళ్లిచ్చినటువంటి అప్పులకు, మినిమమ్ పన్నెండు శాతం ఇంట్రస్ట్‌తో, పదిహేను శాతం పీనల్ ఇంట్రాస్ట్‌తో వసూలు చేసే పద్ధతులు ఉన్నాయి. ఈ విధమైన పరిస్థితి ఉన్నప్పుడు, మేము మహిళల అభ్యుదయానికి సంబంధించి ఎన్నికల ప్రణాళికలలో ఒకటి తయారు చేసాము.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, పావలా వడ్డీకే మేము రుణాలివ్వాలని అనుకున్నాము. పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేదని పొద్దున నుండి వారు మాట్లాడుతున్నారు, నేను వింటూనే ఉన్నాను. నా చేతులతో రెండు కోట్ల రూపాయలు సునామికి మా బాపట్ల ఏరియాలో ఇచ్చాము. ప్రతి మండలానికి ఒక కోటి రూపాయలు బ్యాంక్ టై అప్ పెట్టి, రివాల్వింగ్ ఫండ్ కానివ్వండి, బ్యాంకు రుణాలు కానివ్వండి, నా చేతులతో పంచాననే మాట కూడా మనవి చేస్తున్నాను. ఎక్కడా అమలు పరచలేదంటే, చాలా పొరపాటని నేను మనవి చేస్తున్నాను. మంత్రి గారి సమాధానంలో కూడా, ఈ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 742 కోట్ల రూపాయలు బ్యాంకు టై అప్ కాని, ఇవన్నీ ఇవ్వడం జరిగింది గత ఎనిమిది, తొమ్మిది మాసాలలో, అవన్నీ మరచిపోయి మాట్లాడితే, అసలు ఇవ్వలేదంటే, నమ్మదగ్గ విషయం కాదని మనవి చేస్తున్నాను. నా చేతులారా అన్ని మండలాలలో రుణాలను పంచామని చెబుతున్నాను. పంచాము, ఈ కార్యక్రమం బాగా జరుగుతుందని కూడా మనవి చేస్తున్నాను. తొంభై కోట్ల రూపాయల ఇంట్రస్ట్ డిఫరెన్స్ ఏదైతే ఉందో, అది చెల్లించాలని ప్రయత్నం చేస్తున్నారు, అది ప్రభుత్వం తప్పక చేస్తుంది. ఎన్నికల ప్రధానమైన అంశం ఏమిటంటే, మహిళల యొక్క ప్రాధాన్యతకు సంబంధించినదని విషయం తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ మహిళలకు ఏదో చేశాము అని ప్రచారం చేస్తున్నారు తప్ప చేసింది ఏమి లేదు. 1993వ సంవత్సరంలో ఏప్రిల్ 13వ తేదీన కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు , ఆడవాళ్లకు చౌకదుకాణాలను ఇవ్వాలని నిర్ణయించింది మా ప్రభుత్వమేనని మనవి చేస్తున్నాను. ఆడవాళ్ల పేరుతో ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని , ఆడవాళ్ల పేరుతో ఇళ్లు కట్టాలని చేసిన నిర్ణయాలు ఇవన్నీ మేము చేసిన కార్యక్రమాలే తప్ప, తెలుగుదేశం చేసింది ఏమి లేదని మనవి చేస్తున్నాను. ఏ కార్యక్రమాలు మహిళలకని వారు చేశారని అడుగుతున్నాను? ఏమి చేశారంటే ఆనాటి , ముఖ్యమంత్రి సభలకు ఆడవాళ్లను వాహనాలలో తీసుకొచ్చి, ఆర్.టి.సి వాళ్లకి ఇరవై ఏడు కోట్ల రూపాయలు బాకీ ఉన్నారంటే, మరచిపోయారా ఇవన్నీ కూడా! ఆ కార్యక్రమాలు చేసారు తప్ప, మంచి కార్యక్రమాలు చెయ్యలేదు. ఈనాడు శాసనసభలో ముప్పై మూడు శాతం రిజర్వేషన్ , స్థానిక సంస్థలలో, పంచాయితీలలో, మండలాలలో, జిల్లాపరిషత్‌లలో ఇవన్నీ ఎవరు చేశారంటే, స్వర్గీయ రాజీవ్ గాంధి గారని చెబుతున్నాను. రాజీవ్ గాంధి గారు పేరు చెబితే ఉలిక్కి పడతారు. ఇందిరా గాంధి గారు పేద ప్రజానీకం కోసం నిలబడ్డారు. ఆమె పేరు చెబితే గగ్గోలు పెడుతున్నారు. ఇందిరా గాంధి పేద ప్రజల కోసం నిలబడ్డారు, ఇందిరమ్మ రాజ్యం తేవాలని రాజశేఖర రెడ్డి గారు చెబుతున్నారు, ఈ 5 సంవత్సరాలలో ఖచ్చితంగా వచ్చి తీరుతుందని మనవి చేస్తున్నాను. ఇందిరా గాంధి గారు పేరు చెబితే చంద్రబాబు నాయుడు గారికి ఎందుకు ఎలర్జీయో నాకు అర్థం కావడం లేదు. ఆయన యువజన కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు, బలరామకృష్ణ మూర్తి గారు కూడా పనిచేశారు, ఆయన కూడా 1978లో ఇందిరా గాంధి పేరుతో గెలిచారు. అది వేరే విషయం.

(ఇంటరప్షన్స్)

ఇందిరా గాంధి గారి విగ్రహం ఇంతవరకు, 9 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి, హైదరాబాద్ సిటీలోనే లేదు. ఇందిరాగాంధి బొమ్మను పెట్టడానికే మీరు సాహసించకపోతే, ఆ పార్టీతో గెలిచి, ఆ పార్టీ అధికారంలో, ఆ పార్టీ రాజకీయంలోకి వచ్చిన వ్యక్తి ఇందిర క్రాంతి పేరు పెట్టగానే ఎలర్జీగా ఫీల్ అయ్యారనే విషయం మీ అందరికీ ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. పెట్టుకోవలసిన అవసరం లేదు. దేశానికి సేవ చేసిన వాళ్లు ఎంతో మంది ఉన్నారు. ఇందిరా గాంధి గారు దేశానికి సేవ చేశారు, రాజీవ్ గాంధి గారు సేవ చేశారు, దేశానికి సేవ చేసి, భారత దేశవ్యాప్తంగా 20 వ శతాబ్ధంలోకి తీసుకెళ్లిన వ్యక్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి రాజీవ్ గాంధి. ఆయన పేరు, ఇందిరా గాంధి గారు పేరు, కస్తూరిబా, మహాత్మ గాంధి పేర్లు పెడితే కష్టం వాళ్లకి. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా, ఏ త్యాగం చెయ్యకుండా మీరు పేర్లు పెట్టుకుంటే, మేమెప్పుడైనా మాట్లాడామా? దేశానికి సేవ చెయ్యలేదు. ఏ త్యాగం చెయ్యలేదు. స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదు. కాని పేర్లు పెట్టుకుంటున్నారు. బాబూ నమస్కారం.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: Please take your seats.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకట్ రెడ్డి: రెండవది, నక్సలైట్లతో చర్చలు జరపాలని. మొట్టమొదట, ఎన్నికల ప్రణాళికలో పెట్టాము. దానిప్రకారం, నక్సలైట్లతో చర్చలు జరపాలని ప్రభుత్వం ముందుకు వచ్చింది. అనేక సమస్యలను కూడా పరిష్కరించడం జరిగింది. వారి ప్రధాన సమస్యలు అన్నీ ఉన్నాయి. ఆ పర్యవసనంలోకి పోవడం లేదు. ప్రభుత్వ విధానాలు మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. We are for talks with Naxalites for the second time. We want peace. Semultanieusly. we want to maintain law and order. These are the basic points of the Government.

మ. 12.40

కానీ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం చర్చలకు వ్యతిరేకం కాబట్టి సలహా చెబుతున్నాము, మీరు వినాలి అనే దానిపై మా వాళ్లు కొందరు అంగీకరించినా నేను ఆ మాట అంగీకరించడం లేదు. ప్రభుత్వం చర్చలకు కట్టుబడి ఉంది అనే విషయం మొదటి నుంచీ చెబుతున్నాము. అప్పుడూ చెప్పాము. ఇప్పుడూ చెబుతున్నాము. ఇతర పార్టీల వారు చర్చలకు ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నారు అనడం సరైనది కాదు. ఇది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమే కాదు. సాంఘిక, ఆర్థిక సమస్యలను రికగ్నయిజ్ చేసి, సమస్యలు పరిష్కారం చెయ్యడానికి కృషి చేస్తున్నది ఈ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వమే అని మనవి చేస్తున్నాను. అందుకే జనవరి 26వ తేదీన బీద ప్రజలకు సంబంధించి 1 లక్షా, 55 వేల ఎకరాల భూమిని పంచడం జరిగింది. భూసంస్కరణలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వమే, జమీందారీ వ్యవస్థను అబాలిష్ చేసినా కాంగ్రెస్ పార్టీనే, ఇనాం భూములను రద్దు చేసినా కాంగ్రెస్ పార్టీనే, భూస్వామ్య విధానాలను వ్యతిరేకించినా కాంగ్రెస్ పార్టీనే. 1/70 యాక్టును గిరిజనుల రక్షణ కోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ తప్ప వారు ఎప్పుడూ కూడా చేసి ఎరగరు. దాని మీద వారికి నమ్మకం లేదు. ఎన్.టి.రామారావుగారి పార్టీకి దాని మీద నమ్మకమే లేదు. దాని విషయానికి పోదలుచుకోలేదు. 1, 55,000 ఎకరాలు ఒక్క రోజులో పంచడం అంటే కాంగ్రెస్ పార్టీ ఘనతే.

(తెలుగు దేశం పార్టీ నుండి అంతరాయం)

నేను మనవి చేస్తున్నాను. ఎన్నికల ప్రణాళిక పెట్టాము. పూర్తి చేస్తాము అనే మాట మనవి చేస్తున్నాను. ఒక పత్రిక కొంత వ్యతిరేకంగా వ్రాసినా, ఆ పత్రిక కూడా ముఖ్యమంత్రిగారు వాగ్దానాల పరంపర ఏ విధంగా చేశారు, ఏ రకంగా అమలు చేశారు అనే దానిలో ఏవి పాక్షికంగా అమలు చేశారు అనేది చెప్పింది. అమలు చేసినవి 12 అన్నారు. సంతోషం. పాక్షికంగా అమలు చేసింది 18 అన్నారు. విఫలమయినవి 10 అన్నారు. ఎన్నికల ప్రణాళిక అంటే 5 రోజులలోనో 10 నెలల్లోనో అయ్యేది కాదు. 5 సంవత్సరాల వరకూ మేము చేసిన వాగ్దానాలు నెరవేర్చాల్సి ఉంటుంది. తెలుగు దేశం పార్టీ ఎన్నికల వాగ్దానాలు పూర్తి చెయ్యలేకపోయినందుకే ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు. చేతల ప్రభుత్వం. 5 సంవత్సరాలు అయిన తరువాత '' మీరు ఈ వాగ్దానాలు చేశారు ఎన్నికల ప్రణాళికలో, వీటిని పరిష్కరించలేకపోయారు'' అని ప్రజలు తిరస్కరిస్తే అప్పుడు పోతాము. ఇక్కడ కూర్చుని 9 నెలలకే అది చెప్పారు, ఇది చెప్పారు, అది చెయ్యలేదు, ఇది చెయ్యలేదు , లా అండ్ ఆర్డర్ లేదు అంటూ ఢిల్లీ వరకూ యాత్రలు పెట్టి పారేశారు. ప్రభుత్వాన్ని డిస్మిస్ చెయ్యాలన్నారు. రాజశేఖర రెడ్డిగారు రాజీనామా చెయ్యాలని అనే దానికి పోయారంటే ఏమనాలి? ఈ విధానాలు మంచివి కాదు.

(ఇంటరప్షన్స్)

మరొకటి ఉంది. మేము ఎన్నికల సమయంలో ఒక వాగ్దానం చేశాము. అది ఉచిత విద్యుత్. ఒక మంచి హృదయంతో మేము ఉచిత విద్యుత్ రైతులకు ఇస్తామని చెప్పాము. క్రమేణా వచ్చిన లొసుగులు సరిచేసుకోవలసిన బాధ్యత ఉందని సరిచేసుకుంటున్నాము. కానీ పేద ప్రజలకు ఏ లక్ష్యంతో ఇచ్చామో, ఆ లక్ష్యానికి కట్టుబడి ఉన్నామనే మాట మనవి చేస్తున్నాను. సడలింపులు ఉన్నప్పటికీ 90 శాతం అమలు చేస్తున్నాము. రోశయ్యగారికి తెలుసు. ఆ రోజు కూడా నేను పి.సి.సిలో ఉన్నాను. మోడాలిటీస్ వర్కవుట్ చెయ్యాలని తీర్మానం చేశారు. కానీ ఎన్నికల ప్రణాళికలో పెట్టాము అని చెప్పి ముఖ్యమంత్రిగారు మొదటిగా

దాని మీదనే సంతకం చేశారు. లోపాలు ఉన్నాయి. క్రమేణా అమలులో కొన్ని లోపాలు వచ్చాయి. సర్దుబాట్లు చేస్తున్నారు. ప్రజలలో ఒక విధమైన వాతావరణం వచ్చింది. 20 పంపు సెట్లు ఉన్న భాగ్యవంతులకు ఎందుకు ఇవ్వాలనే ఆలోచన వచ్చింది. ఎవరయితే ఎఫర్డ్ చెయ్యగలరో వారు కట్టాలి. భాగ్యవంతులు పన్ను కట్టాలి. పేదలకు సహాయం చెయ్యాలనే నైతిక సిద్ధాంతం ప్రకారం భాగ్యవంతులయిన రైతులు, ఇన్‌కంట్యాక్స్ కట్టే రైతులు ఉన్నారు, వారి నుండి వసూలు చేస్తే తప్పా? మాది పొరపాటు ఉంటే ఉండు గాక. అందరికీ ఇస్తామని చెప్పి, మేము వెనక్కి పోతే పోవు గాక. ఎవరికి తీసివేశాము? భాగ్యవంతులకు తీసేశాము. ఇన్‌కంట్యాక్స్ కట్టే వారికి తీసేశాము. విధానాన్ని మెరుగు పరచే పాలసీ ఇది. వెనక్కి పోయారు, తీసేశారు అనే మాట చెప్పడం భావ్యం కాదు. మరొక మాట మనవి చేస్తున్నాను. ఎందుకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే పాయింట్ వస్తే, కృష్ణ, పెన్న , నాగార్జున సాగర్ డెల్టాలున్నాయి. దాని క్రింద వందల, వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు కట్టారు. వీటి క్రింద భూములు గల పంట పండిస్తున్నారు. వాటికి ఎకరాకు రు. 150, రు 200, రు. 250 ఈ రకంగా శిస్తు కడుతున్నారు. అగ్రికల్చర్ పంప్ సెట్స్ తెలుగు దేశం పార్టీ పుణ్యమా అని హార్స్ పవర్‌కు ఎంత పెంచేశారు? 5 సార్లు పెంచారు. ఒక హెచ్.పికి రు. 4 వేలు, రు. 5 వేలు వేసి, బహు భారం చేశారు. ఎకరానికి రు. 5 వేలు, రు. 6 వేలు ఖర్చు చేసే పరిస్థితి వస్తే,, తెలంగాణా ప్రాంతంలో 23 వేల పంప్‌సెట్స్ ఉంటే, మెట్ట ప్రాంతాలలో రాయలసీమలో 16, 17 లక్షల పంప్‌సెట్స్ ఉన్నాయి. మాగాణి ప్రాంతాలలో కూడా ఉన్నాయి. రు 200 శిస్తు కడుతూ, ఎకరానికి 20 బస్తాలు, 30 బస్తాలు పండించే రైతులు ఉన్నారు. రు. 4 వేలు, రు. 5 వేలు కడుతూ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అనే రైతాంగం ఉన్నారు. ఈ నాడు రైతాంగానికి సంబంధించి ఈ వ్యత్యాసం ఉంది. ఉచిత విద్యుత్ ఇవ్వాలనే దానికి అదే ప్రధాన కారణం. ఈ డిస్క్రిమినేషన్ ఉండరాదనే ఆ నాడు ఆ మాట చెప్పాము. విద్యుత్‌కు సంబంధించి మంచి కార్యక్రమం చేస్తున్నాము. ప్రధానంగా అగ్రికల్చర్‌కు సంబంధించి జయతీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. వారు అనేక రికమండేషన్స్ ఇచ్చారు. ఏ విధంగా ప్రజలకు న్యాయం చెయ్యాలి, సరైన ధర ఏ విధంగా రైతులకు వచ్చేట్లు చెయ్యాలి అనేది విత్తనాలు ఏ విధంగా సప్లయ్ చెయ్యాలి, ఫర్టిలైజర్స్ ఏ విధంగా సప్లయ్ చెయ్యాలి అనే దానికి రికమెండ్ చేశారు. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. రైతాంగానికి సంబంధించిన పక్షపాత ప్రభుత్వం అని చెబుతున్నారు. రైతులకు అన్ని సౌకర్యాలు చెయ్యాలనేది లక్ష్యం అనేది మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం అన్ని సంవత్సరాలు పరిపాలన చేశారే. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుల మందులు ఎన్ని వచ్చాయి? ఎవరినయినా, ఏ ఒక్కరినయినా అరెస్ట్ చేశారా? నకిలీ స్టాంపులు వచ్చాయి. దొంగ నోట్లు వచ్చాయి. వాటికి పొదలుచుకోలేదు. ఇవన్నీ తెలుగు దేశం పార్టీ గ్రహించాలి. అన్నీ కూడా పూర్తి చెయ్యాలనే వచ్చామనేది చూడాలి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నవ్వి ప్రయోజనం లేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చెయ్యాలి. అందుకే ఈ ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విత్తనాల ఉత్పత్తి, విత్తనాల విక్రయంలో క్రమబద్ధం చెయ్యడానికి మొదటిసారిగా దేశంలోనే legislation is being made for the seeds. లెజిస్లేషన్ తయారు చేశారు. కేంద్ర ప్రభుత్వ పర్మిషన్‌కు పంపారు. అందువల్ల ఈ సమగ్ర విత్తన క్రమబద్ధీకరణ కార్యక్రమం చేస్తున్నారు. అట్లాగే రైతాంగానికి సంబంధించి 2003-04లో రు. 5105 కోట్లు పరపతి సౌకర్యం కల్పించారు. 2004-05లో రు. 7,010 కోట్ల పరపతి సౌకర్యం కలుగచేశారు. ఇవన్నీ మంచి కార్యక్రమాలు చేస్తున్నాము అనే మాట మనవి చేస్తున్నాను. ఈశాన్య రుతు పవనాల వల్ల 40 శాతం వర్షపాతం తగ్గింది. కరవు వచ్చింది. నైరుతి రుతు పవనాల వల్ల 23 శాతం వర్షపాతం తగ్గింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని 795 మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చెయ్యడం జరిగింది. కెలామిటీ రిలీఫ్ ఫండ్ ఉంది. నేషనల్ కెలామిటీ రిలీఫ్ ఫండ్ కూడా ఉంది. దీని క్రింద 2004-05లో రు. 254 కోట్ల వరకూ ఇచ్చాము. 2, 20,000 టన్నుల ఆహార ధాన్యాలు - బియ్యం కరవు మండలాలలో ఇవ్వడం జరిగింది. నేషనల్ కెలామిటీ ఫండ్ ఉంది. 9 వ ఫైనాన్స్ కమిషన్‌లో కె.సి. పంత్ గారు క్రొత్తగా ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం రు. 145.45 కోట్లు ఇవ్వడం జరిగింది. కరవు వచ్చింది, ఏ విధంగా చెయ్యాలనేదానికి సజెషన్ ఇస్తున్నాను.

**మ 12.50**

కొన్ని మండలాల్లో రెయిన్‌ఫాల్ దృష్టిలో పెట్టుకుని ఆనాడు కొన్ని మండలాలు డిక్లేర్ చేయలేదు. న్యాయంగా వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న మండలాలు కానీ, వర్షపాతం కానీ దృష్టిలో పెట్టుకుని కొన్ని మండలాలలను కరవు మండలాలుగా డిక్లేర్ చేయాలి. దీనిని రీఎక్జామిన్ చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రీసెంట్‌గా ఇప్పుడు అనుకోకుండా ఈ సునామీ అని విన్నాము. కృష్ణా, గోదావరి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలు కానీ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాల్లో కానీ రావడం జరిగింది. ఎన్నో తుఫానులు చూశాము. ఎన్నో అవాంతరాలు, ఎన్నో కెలామిటీస్ చూశాము. ఎప్పుడు కూడా, ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా గంటలోనే ప్రభుత్వ మెషినరీ ఉపయోగించి సహాయ కార్యక్రమాలు అందించిన ప్రభుత్వం ఇంతవరకూ లేదు. అంతేకాదు ఆనాడు ముఖ్యమంత్రి 7.15, 7.45 గంటలకు తెలియగానే అధికారులను పిలిచి ఏ విధమైన కార్యక్రమాలు చేయాలో చెప్పారు. హెలికాప్టర్ తీసుకుని on the day itself within one hour, two hours ముఖ్యమంత్రి గారు తిరగడం ఎక్కడైనా జరిగిందా? 301 రెవిన్యూ విలేజెస్ దెబ్బ తిన్న విషయం మనం చూస్తున్నాము. అన్‌ఫార్చ్యునేట్లీ లాస్ ఎక్కువ ఇతర దేశాలలో ఉన్నప్పటికీ కూడా మన రాష్ట్రానికి సంబంధించి 105 మంది చనిపోవడం జరిగింది. చనిపోయిన వారికి రిలీఫ్ ఆపరేషన్‌లో 25 కిలోల బియ్యం ఇమీడియట్‌గా అందచేయడం జరిగింది. ప్రతి దెబ్బ తిన్న కుటుంబానికి, ఫిషింగ్‌మీద ఆధారపడిన జాలర్లకు ఇవ్వాలని ప్రభుత్వం ఇమీడియట్‌గా రిలీఫ్ ఆపరేషన్స్ టేకప్ చేయడం జరిగింది. అదే కాదు సముద్ర ప్రాంతంలో ఉన్న ఫిషర్‌మనే కాకుండా ఫిషింగ్ వృత్తి మీద బ్రతికే జాతులు ఉన్నాయి. వారికి కూడా మనం సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వెలుగు ప్రాజెక్టు క్రింద ఒక్క గుంటూరు జిల్లాలోనే నిజాంపట్నం కాన్‌స్టిట్యుయన్సీలో కానీ బాపట్ల కాన్‌స్టిట్యుయన్సీలో కానీ దాదాపు రు.4 కోట్లు కొత్తగా రుణ సౌకర్యం కలిగించాలని ఈ సునామీకి ఇవ్వాలని చెప్పడం జరిగింది. Within one month లో ఏ గవర్నమెంట్ కూడా చేయలేదు. వలలు పోయిన వారు ఉన్నారు. వారికి ఇమీడియట్‌గా రిలీఫ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 50 శాతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, 25 శాతం బ్యాంక్స్, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే విధంగా ఎవరికైతే వలలు పోయాయో, బోట్లు పోయాయో వారికి కూడా సౌకర్యం కలుగజేయాలని ఈ సునామీ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు చేశారు.

ఈనాడు హౌసింగ్ ప్రాబ్లమ్ ఉంది. మామూలుగా రు.22 వేలు ఇస్తున్నాము. దానిని రు.22 నుంచి 25 వేలకు పెంచాము. దానిని కూడా ఈ సునామీ కెలామిటీ క్రింద వచ్చినప్పుడు రు.40 వేలతో ఒక్కో ఇంటిని కట్టాలనే ఆలోచన వచ్చింది. అది చేస్తున్నాము.

1983 వరకు పవర్ కానీ, ఇరిగేషన్ ప్రాజెక్టులు కానీ ఏ పరిస్థితులలో ఉన్నాము అనుకున్నప్పుడు నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. 1996 లో బీమా లిఫ్ట్ ఇరిగేషన్ కానీ, కృష్ణా మోడరనైజేషన్ కానీ, పులిచింతల కానీ, శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కానీ, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కానీ పి.వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు అనుమతి లభించింది. ఇంతవరకు మీరు చేసిన కార్యక్రమాలు ఏమిటి? చెప్పండి. 1996 నుంచి 2004 వరకు మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిని కార్యక్రమాలు ఏమిటి?

With regard to projects, you did not spend a single pie on them. అందుకని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో 36 లక్షల ఎకరాలకు సాగునీరు ఈనాడు అందుతోంది. రు.40 వేల కోట్లు ఖర్చు పెట్టి ఆంధ్ర ప్రదేశ్‌ను హరితాంధ్ర ప్రదేశ్‌గా చేయాలని చెప్పి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఒక బ్రహ్మాండమైన జలయజ్ఞం తలపెట్టారు. దానిని మీరు సపోర్ట్ చేయాలి. చిన్న చిన్న తప్పులు వస్తుంటాయి. గొడవలు చేయడం, కోర్టులకు పోవడం వేరే విషయం. ఇది ఖచ్చితంగా అమలుపరచే పరిస్థితులలో సహకరించండి. 65 లక్షల ఎకరాలు సాగులోకి తెస్తున్నాము. 36 లక్షల ఎకరాలు స్టెబిలైజ్ అవుతోంది. దీనికి సంబంధించి మీరు కూడా కోఆపరేట్ చేసి ఈ ప్రాజెక్టులు రావడానికి సహకరించండి. అడ్డంకులు క్రియేట్ చేయకండి. డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది అన్నారు. డబ్బు ప్రపంచ బ్యాంకులు ఇమీడియట్‌గా సహాయం చేస్తాము అంటే అది అయ్యేదా, జరిగేదా అని కోర్టులో లిటిగేషన్ పెట్టి కొంత కాలయాపన చేయాలని చూశారు.

ఒకసారి రాజశేఖర రెడ్డి గారు మనవి చేసింది నేను మీకు చెబుతున్నాను. అసెంబ్లీలో మాట్లాడుతూ నేను చరిత్ర హీనుడిగా కాదలచుకోలేదు. ఈ ప్రాజెక్టులను కట్టి నేను చరిత్రలో నిలిచిపోవాలనే ఆలోచన ఉంది అని అన్నారు. తెలుగుదేశం నాయకత్వం చరిత్ర హీనులు అయ్యారు. అందువల్ల వారు చరిత్రహీనులు కాకూడదు అని ఈ ప్రాజెక్టులు పట్టుదలగా చేస్తున్నారు. ఇది మంచి సంకల్పం. భగవంతుడి సంకల్పం. ప్రజా సంకల్పం. మీరు ఎందుకు క్రింద కూర్చుని, పైన కూర్చుని అడ్డంకులు పెడితే ఆగేది కాదు. ఇది జరిగితీరుతుంది అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రానికి సంబంధించి హరితాంధ్ర ప్రదేశ్ రావలసిందే అన్న మాట మీకు మనవి చేస్తున్నాను.

ఇంకొకటి కూడా మనవి చేస్తున్నాను. గోదావరి నదిలో సర్‌ప్లస్ వాటర్ ఉంది. కృష్ణాలో సర్‌ప్లస్ వాటర్ లేదు. ఈ నదులను అనుసంధానం చేసి డెల్టాలో ఉన్న 13 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్‌లో ఉన్న 21 లక్షల ఎకరాలకు లేకపోతే రాయలసీమ లో గాలేరు-నగరి, హంద్రీనీవా , ఎస్ఆర్‌బిసి కానీ తెలుగుగంగ కానీ వీటి అన్నిటికీ నీటి సౌకర్యం కల్పించి ఏ విధంగా చేశారో మీకు తెలుసు. ఆల్‌రెడీ కృష్ణా వాటర్ మీకు తెలుసు. Unfortunately, we have lost opportunity and time with surplus regard to Krishna Waters. దురదృష్టవశాత్తు ఆల్‌మట్టి డ్యామ్ కట్టారు. నారాయణపూర్ డ్యామ్, తిప్పగిరి కట్టారు. అప్పర్ కృష్ణా పేరుతో ఈ మూడూ కట్టారు. అప్పర్ కృష్ణా పేరుతో పర్మిషన్ 10 లక్షల ఎకరాలకు తెచ్చి they want to increase the irrigation potential by twenty lakh acreas. మనకు వాటర్ ప్రాబ్లమ్ వస్తుంది అనే ఉద్దేశ్యంతో ఏదైతే సర్‌ప్లస్ వాటర్ గోదావరిఉందో అటు శ్రీశైలం డ్యామ్‌కు ఇటు కృష్ణా కు సంబంధించినంతవరకు దుమ్ముగూడెం నుండి కలిపారు. అలాగే పోలవరం కాలువచ్చి డెల్టాను సస్యశ్యామలం చేయాలని అదే విధంగా మన రైతాంగాన్ని సేవ్ చేయాలని ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. అది కాదు, ఇది కాదు అని చెప్పడం మంచిది కాదు. ప్రభుత్వంతో కోఆపరేట్ చేయాలని మనవి చేస్తున్నాను. ప్రాంతీయ విభేదాలకు అతీతంగా చేయాలి. అన్ని ప్రాంతాలను సమదృష్టిలో పెట్టుకుని ముముఖ్యమైంది చేస్తున్నారు. కొంతమంది చెప్పవచ్చు. ముఖ్యమంత్రి రాయలసీమకే అంతా చేస్తున్నారు, లేకపోతే కోస్తా ప్రాంతాలకు వ్యతిరేకం చేస్తున్నారు అని పేపర్లలో స్టేట్‌మెంట్స్ రావచ్చు. కానీ ఎప్పుడు మాట్లాడినా రాజశేఖర రెడ్డి గారే కాదు ఈ ప్రభుత్వం తరఫున చెబుతున్నారు. అటు రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తి కావాలి. కోస్తాలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కావాలి. నాగార్జున సాగర్ ఆయకట్ స్టెబిలైజ్ కావాలి. తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టంపాడు, జూరాల ఇవన్ని చాలా ఉన్నాయి. అన్ని పేర్లు చెప్పలేము. అందువల్ల మనవి చేస్తున్నాను. ఈ మూడు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి ఈ ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని బలపరచండి. సంతోషంగా స్వీకరించండి. అడ్డంకులు క్రియేట్ చేయవద్దు అని మీ అందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేకాదు. 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అన్ని రకాల ప్రజలను కలిశారు. వారి కష్టాలు ఏ విధంగా ఉన్నాయో, వారు ఏ పరిస్థితులలో ఉన్నారో, పేద ప్రజలు, దళితులు, కర్షకులు, కార్మికులు ఎలా ఉన్నారో అన్ని విషయాలు తెలుసుకుని వారందరికీ గ్రామీణాభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ పల్లెబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాజీవ్ పల్లెబాట కార్యక్రమంలో పేద ప్రజానీకానికి ఇళ్లు కట్టించడం, ఇళ్ల స్థలాల కార్యక్రమం కానీ, సమీక్షా కార్యక్రమాలు కానీ, పేద ప్రజానీకం సమస్యలు పరిష్కారం చేయడంలో 23 జిల్లాల్లో రాజీవ్ పల్లెబాట పూర్తి అయింది. కానీ ఈనాడు వాగ్దానాలు మాత్రం చేస్తున్నారు అని చెబుతున్నారు. అందుకని ఆయన ఇది అంతా కూడా కంపైల్ చేస్తున్నారు. ఏవైతే వాగ్దానాలు చేస్తున్నారో, ఎక్కడైతే అప్లికేషన్స్ వస్తున్నాయో కంప్యూటర్‌లో కంపైల్ చేసి నాకు ఇన్‌ఫర్మేషన్ ఉన్నంతవరకూ దాదాపు 40 శాతం వాగ్దానాలు, వ్యక్తిగత కోర్కెలు తీర్చలేకపోవచ్చు కానీ 40% of the promises made by the Chief Minister have already taken care of and they are in the various stages and are in the process of the execution అన్న మాట చెబుతున్నాను. ఈ విధంగా కాకుండా మన రాష్ట్రం యొక్క అభివృద్ధికి సంబంధించినంతవరకు అంతర్జాతీయ విమానాశ్రయం కట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. ఓడరేవులకు సంబంధించి గంగవరం ఓడరేవు 2007 నాటికి పూర్తి అవుతుంది. రైల్వే లైన్ డెవలప్ చేయడం

జరుగుతుంది. ఆర్ అండ్ బి రోడ్స్ నాబార్డ్, సి ఆర్ఎఫ్ కానీ రు.600 కోట్లు ఖర్చు పెట్టి కొత్త రోడ్లు వేస్తున్నాము. శాంక్షన్ అయింది అనే మాట మనవి చేస్తున్నాను. పంచాయతీరాజ్‌కు సంబంధించి దాదాపు రు.300 కోట్లతో taken over roads అన్నీ కూడా తీసుకోవాలని, దానిని కూడా చేయాలనే ఆలోచన ఉంది. దానిని కూడా చేస్తున్నారు. పల్లెల్లో మీరు జన్మభూమి పేరుతో పెట్టిన రోడ్లు పోతున్నాయి. 70 శాతం క్యాష్ కాంపోనెంట్, 30 శాతం రైస్ కాంపోనెంటు తో మేము ఏ కార్యక్రమం చేయడం లేదు. రు.25 లక్షలతో పల్లెల్లో కానీ ప్రతి నియోజక వర్గంలో సిమెంట్ రోడ్లు వేయడానికిప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

షుగర్ ఫ్యాక్టరీలు ఏవైతే మూత వేశారో, మీరు అమ్మేశారో, కొన్ని అమ్మకుండా ఉన్నాయో వాటిని రివైవ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది అన్న మాట మనవి చేస్తున్నాను.
మ.1.00

వీవర్స్ విషయం చాలా ప్రధానమైనది. రాష్ట్రంలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ కమ్యూనిటి. రాష్ట్రంలో 50 లక్షలకు పైగా వున్న వీవర్స్ కొరకు ఉపాధి కల్పనా పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టడం జరిగింది. పథకాన్ని ఎలా అమలుచేయాలనే విషయంలో ఆర్థికశాఖా మంత్రి అధ్యక్షతన కమిటీని వేశారు. ' శారీ, ధోతీ' పథకం ద్వారా వారిని ఆదుకొని వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా చేయడం కోసం ప్రయత్నం జరుగుతోంది. ' ఇందిరా ప్రభ' కార్యక్రమం గురించి ముఖ్యమంత్రిగారు పొద్దున చెప్పారు. ఎన్నో సంవత్సరాల క్రితం భూములకు పట్టాలు యిచ్చినప్పటికీ ఆర్థిక స్థోమత లేక పేదలు భూములను సాగు చేసుకునే పరిస్థితిలో లేరు. దళితులకు, పేదలకు, బలహీనవర్గాలకు భూములు పంచి పట్టాలు యివ్వడం జరిగింది. ఆర్థిక స్థోమత లేక కల్టివేట్ చేయని భూములను సశ్యశ్యామలం చేయడం కోసం , ఆర్థిక పరిపుష్టి కోసం పెట్టుబడి పెట్టడం, బోర్స్ వేయించడం మొదలైన కార్యక్రమాల కోసం రు. 5500 కోట్లు నాబార్డ్ ద్వారా అందించడం జరుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ భూములను అభివృద్ధి చేస్తామనే మాట చెప్పలేదు. రు. 5,500 కోట్లు తెచ్చి భూములను అభివృద్ధిపరిచే కార్యక్రమం మంచిదో, చెడ్డదో చెప్పమనండి. ఇందిరా ప్రభ కార్యక్రమం ప్రిస్టేజియస్ కార్యక్రమం అని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

హౌసింగ్ ప్రోగ్రామ్ గురించి మనవిచేయదలచుకున్నాను. హౌసింగ్ ప్రోగ్రామ్ మేమే పెట్టాము, మేమే పెట్టాము అని వారు అంటున్నారు. దానికి నేను ఒప్పుకోవడంలేదు. బ్రహ్మానందరెడ్డిగారు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా వుండగా సైక్లోన్ వస్తే యల్ఐసి రుణం తీసుకొని ఫస్ట్‌టైమ్ హౌసింగ్ యింప్లిమెంట్ చేయడం జరిగింది. ఇందిరాగాంధీ గారి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గురించి మనవి చేస్తున్నాను. ఇళ్ల స్థలాలు వున్నవారికి రు. 1000, రు.1500తో గుడిసెలు వేసుకొని వుండడం కోసం హటింగ్ ప్రోగ్రామ్ ఆనాడు చేపట్టడం జరిగింది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా రు. 4000తో హౌసింగ్ ప్రోగ్రామ్ చేపట్టడం జరిగింది. తరువాత రు. 6000కు, రు. 10,000కు పెంచడం జరిగింది. చంద్రబాబునాయుడు గారు అధికారానికి వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని రు. 12,000 చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా అది రు. 10,000 వుంది. అంటే రు. 5000 సబ్సిడీ, రు. 5000 అప్పు. చంద్రబాబునాయుడు గారు అధికారానికి వచ్చిన తరువాత డబ్బు పెంచినా సబ్సిడీ పార్ట్ మాత్రం రు. 7000గానే వుంచారు. రు. 14,000, రు. 22,000 అని పెంచినా అప్పు పార్ట్ పెంచారే తప్ప సబ్సిడీ ఏమాత్రం పెంచలేదు. నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఈ స్కీమ్‌ను రివైజ్ చేయవలసిన అవసరం వుంది. యస్‌సి, యస్‌టి, బిసి లకు సంబంధించి సబ్సిడీ పార్ట్ పెంచవలసిన అవసరం వుంది. దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండగా గృహ నిర్మాణానికి సంబంధించి సబ్సిడీ 50 శాతం, అప్పు 50 శాతం వుండేది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత రు. 2000 సబ్సిడీ పెంచారే గాని, అప్పు శాతం విపరీతంగా పెంచారు. రు. 22,000, రు. 25,000 చేశారు. We have not increased the subsidy portion. The Hon'ble Chief Minister has to take personal care about this. We are giving these houses to the poorest of poorer sections, such as SCs, STs and BCs. We have to take necessary steps to increase the subsidy portion. పేదలకు సంబంధించిన గృహాల విషయంలో సబ్సిడీ పోర్షన్ ఎంత అనేమాట చెబుతున్నాను. The

Subsidy Portion has not been increased...అనేమాట తెలియజేస్తున్నాను. గృహ నిర్మాణం కోసం రు.30,000, రు. 40,000 యిచ్చే విషయం చెబుతున్నాను. ప్రపంచబ్యాంకు ఆదేశానుసారం కానీయండి, యితర కారణాలవల్ల కానీయండి ఈ దేశంలో ఎంప్లాయ్‌మెంట్ పరిస్థితిని గురించి ఆలోచిస్తే ఎన్నో పోస్టులు ఫిలప్ కాకుండా వుండిపోతున్నాయి. ప్రతి సంవత్సరం 1.9 శాతం పోస్టులను తీసివేయాలని వరల్డ్ బ్యాంక్ చెబితే మీరు యాక్సెప్ట్ చేశారు. కొన్ని వందల , వేల పోస్టులు ఫిలప్ కాకుండా వుండిపోయాయి. ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత మొట్టమొదటి చర్యగా గ్రూప్ వన్ సర్వీసెస్, గ్రూప్ టు సర్వీసెస్ పోస్టులు, జూనియర్ లెక్చరర్స్ పోస్టులు, మీరు ఫిలప్ చేయనివి 2504 పోస్టుల విషయంలో నోటిఫికేషన్ యివ్వడం, పరీక్షలు కండక్ట్ చేయడం, యింటర్‌వ్యూలకు పిలవడం జరిగింది. ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థుల బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. హైర్ అండ్ ఫైర్ సిస్టం కాదు మాది. హైర్ అండ్ ఫైర్ సిస్టంతో ప్రపంచబ్యాంకు విధించిన షరతులను అమలుచేయడంలో ఎంప్లాయ్‌మెంట్ విషయంలో మీరు పొరబాటు చేశారు. The Government is now initiating steps to fill up the regular posts. It is taking necessary steps in this direction.

చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్స్ విషయంలో మేము ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2, 3, 4 సంవత్సరాల చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్స్‌కు సంబంధించి చరిత్రలో ఎవరూ చేయని విధంగా మేము చేశాము. హార్ట్ ఆపరేషన్స్‌కు సంబంధించి రాష్ట్రంలో 5550 రిజిస్టర్డ్ కేసులు వున్నాయి. 590 మందికి ఆపరేషన్స్ చేయడం జరిగింది. రు. 15 కోట్లు దీనికొరకు అట్టిపెట్టడం జరిగింది. ఇది మీరు చేయలేదు. కనీసం మేము చేస్తున్నందుకు అప్రిషియేట్ చేయలేకపోతున్నారు.

మైనారిటీస్‌కు సంబంధించినంతవరకు 1992-93 సంవత్సరంలో ఆనాడు 14 శాతం రిజర్వేషన్స్ విద్యా సంస్థలలో యివ్వాలనే మాట వచ్చింది. దురదృష్ట వశాత్తు మా ప్రభుత్వ విధానాన్ని హైకోర్టులో కొట్టివేశారు. తరువాత వచ్చిన మీ ప్రభుత్వం కూడా కదలకుండా కూర్చుంది. రాష్ట్రంలోని మైనారిటీస్‌కు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలనే ఆలోచన, దృక్పథం మాకుంది. This Committee is committed to the welfare of minorities. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ కమిషన్‌ను వేయడం జరిగింది. వారు నివేదికను తయారు చేయవలసివున్నది. మైనారిటీస్ కమిషన్‌ను కూడా త్వరలో వేయబోతున్నాము. భారతదేశం మొత్తంమీదనే బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కొరకు ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్‌ను, 1969లో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలుచేయడం జరిగింది. యస్‌సి, యస్‌టిలకు పంచాయతీరాజ్ సంస్థలలో రిజర్వేషన్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించింది. నగరపాలక సంస్థలలో శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం, రోడ్స్ ప్రాబ్లం వున్నప్పుడు – మీలాగా షరతులతో కాదు – పద్ధతి ప్రకారం నడిచే పద్ధతిలో షరతులు లేకుండా ' రాజీవ్ నగరబాట' పేరుతో గ్రామాలను, మునిసిపాలిటీలను కార్పొరేషన్స్‌ను కలుపుకొని చేయాలనే ఒక ఆలోచన మాకు వుంది. పట్టణ ప్రాంతాల మంచినీటి అవసరాలను తీర్చడం కోసం రు. 436 కోట్ల వ్యయంతో 38 నీటి సరఫరా పథకాలు అమలులో వున్నాయి. ఇవి త్వరలోనే పూర్తవుతాయి. జంటనగరాల ప్రజల దాహార్తినరి తీర్చడం కోసం రు. 1000 కోట్ల వ్యయంతో కృష్ణా మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ రెండవ దశను వేగవంతం చేయడం జరుగుతోంది.

( బెల్ )

అధ్యక్షా, మరొక 10, 15 నిముషాలు అవకాశం యివ్వండి. మంచినీటి సరఫరా పథకాలు వున్నాయి. సుజల ధార పథకం వుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రు. 675 కోట్లు మంచినీటి కోసం ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఫ్లోరైడ్ కంటెంట్ నీరు గల గ్రామాలు రంగారెడ్డి జిల్లాలో వున్నాయి. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ కంటెంట్ గల గ్రామాలు 440 వున్నాయి. రాష్ట్రంలో ఫ్లోరైడ్ కంటెంట్ గల గ్రామాలు చాలా వున్నాయి. ఈ ప్రభుత్వం లక్ష్యం, ఆలోచన ఏమంటే ఫ్లోరైడ్ గ్రామాలన్నింటికీ రక్షిత మంచినీరు అందించాలనేది. ఫ్లోరైడ్ వున్న నీటిని త్రాగడం వల్ల దొడ్డి కాళ్లు వచ్చి, నడుములు వంగి పోతాయి.

మ.1.10

కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే రాజశేఖర్‌రెడ్డిగారు ***రాజీవ్ పల్లెబాట కార్యక్రమం*** కింద నల్గొండ జిల్లాలోని 400 ఫ్లోరైడ్ బాధిత గ్రామాల్లో వెంటనే స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందనే మాట చెప్పారు. అదే రాజీవ్ పల్లెబాటలో ఉన్న గొప్పతనం. అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడంలో, వెంటనే చర్యలు తీసుకుని, శాంక్షన్ చేయడంలో ఇది ఒక మంచి కార్యక్రమమని చెప్పకతప్పదు. అట్లాగే ***నగరబాట*** కార్యక్రమం కూడ చేపట్టారు. ఇది కూడా సక్రమంగా, బాగా జరుగుతుందనే విశ్వాసం మా అందరికీ ఉందనే మాట మీకు మనవి చేస్తున్నాను.

అయ్యా ! అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంత వరకు మనం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలయింది. కాని కొన్ని పత్రికలు రాస్తున్నాయి అడ్మినిస్ట్రేషన్ మీద ఇంకా గ్రిప్ లేదని. గ్రిప్ ఉందా లేదా అన్నది ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలుస్తుంది. అయితే నేను ఒక మాట మనవి చేయదలచుకున్నాను. అడ్మినిస్ట్రేషన్‌ను ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉందనేది నా అభిప్రాయం. బయట ఉన్న ఒక అభిప్రాయం ఏమిటంటే, అధికారులే రాజ్యమేలుతున్నారని, ఐఏఎస్‌లే రాజ్యమేలుతున్నారని, బ్యూరోక్రసీదే ప్రభుత్వం అనే క్రిటిసిజమ్ కూడా ఉంది. కాబట్టి దీని విషయంలో మరో అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ కమిటీని వేస్తారో, ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేస్తారో, లేకపోతే, the relationship between the politicians and the administrators అంటారో, the relationship between the Ministers and the Secretaries అంటారో, ఏదో ఒక రకమైన పరిష్కార మార్గం కనుగొనాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి "put up" అని వ్రాసినా ఫైల్స్ నెలల తరబడి రాకపోవడం చాలా దురదృష్టకరం. ఫైల్స్ ఎందుకు రావడం లేదని అడుగుతున్నాను. కాబట్టి ఏదో ఒక పద్ధతిలో అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉందనే మాట మనవి చేస్తున్నాను.

ఇక విలేజ్ అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే, మున్సబులు, కరణాలు పోయారు. ఆ తరువాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వి.ఎ.ఓ.లు వచ్చారు, వారూ పోయారు, ఆ తరువాత విలేజ్ సెక్రటరీలు అన్నారు. ఆ సెక్రటరీలకు రికార్డులు ఎక్కడ ఉన్నాయో తెలియదు, కొలతలు తెలియదు, సర్వే చేయడం తెలియదు, ఎవరు ఏ పనులు చేయాలో తెలియదు. ఈ విధమైన అయోమయ పరిస్థితులో విలేజ్ అడ్మినిస్ట్రేషన్ ఉందనే మాట మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ విషయంలో కూడా మనం కొంచెం ఆలోచించి, సర్వే తెలిసినటువంటి వాడిని, రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ తెలిసినటువంటి వాడిని నియమించాలనే పాయింట్‌ను మీరు దృష్టిలో పెట్టుకోవాలనే మాట మనవి చేస్తున్నాను. థింకింగ్ అని రెవిన్యూ మినిస్టర్‌గారంటున్నారు. ఆఖరుకు వర్క్ ఇన్‌స్పెక్టర్లను కూడా విలేజ్ సెక్రటరీలుగా నియమించారు. కొన్ని చోట్ల సెక్రటరీలు లేరు. అందువల్ల దీని విషయమై కూడా రెవిన్యూ రిఫామ్స్ తీసుకొని రావలసిన అవసరం ఉంది. ఇంకొక విషయం కూడా మనవి చేయాలి. చాలా సంవత్సరాలుగా డిమాండ్ ఉంది. 1987లో ఆనాటి రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. మండల వ్యవస్థను మేమేమి కాదనడం లేదు. కాని మండలంలో ఉండే గ్రామాల జనాభాను దృష్టిలో పెట్టుకోకుండా, ఒక గ్రామాన్ని ఒక మండలంలోను, దాని దగ్గరే ఉన్న మరో గ్రామాన్ని దూరంగా ఉన్న మరో మండలంలోనూ చేర్చారు. ఇంకా కొన్ని గ్రామాలను అయితే రాజకీయ కారణాలతో దూరంగా ఉన్న మండలాల్లో తీసుకొని వెళ్లి కలిపారు. ముఖ్యంగా నాకు తెలుసు ఈ విషయం. కాబట్టి, readjustment of the boundaries of the mandals అనే దాని గురించి కూడా ఆలోచించి, ఒక కమిటీని వేసి, రెవిన్యూ రిఫామ్స్‌ను తీసుకొని రావలసిందిగా రెవిన్యూ మినిస్టర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అంతేకాదు, ఒక గ్రామంలోని ఒక బజారును ఇంకొక రెవిన్యూ విలేజ్‌లోనూ, అదే గ్రామంలోని మరో బజారును మరో రెవిన్యూ విలేజ్‌లోనూ కలిపిన సందర్భాలు కూడా ఉన్నాయి. అట్లా చాలా గ్రామాలున్నాయి. వాటిని సరిదిద్దవలసిన అవసరం ఉందని మాట మనవి చేస్తున్నాను.

తరువాత పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించినంత వరకు, మనమంతా యాజిటేట్ చేశాము మనం అధికారంలో లేనప్పుడు. స్థానిక సంస్థలకు నిధులు, విధులు ఇవ్వాలనే పాయింట్ మీద మనం ఆనాడు చెప్పాము. ఆ లైన్‌లోనే మనం కూడా ఇప్పుడు ఆలోచించవలసిన అవసరం ఉంది. తొమ్మిది మాసాలయిపోయింది మనం అధికారంలోకి వచ్చి. తొందరలోనే నిర్ణయం తీసుకుంటే మంచిది. తప్పకుండా ఈ ప్రభుత్వం ఆ మేరకు నిర్ణయం తీసుకుంటుందనే విశ్వాసం మాకు ఉంది. గతంలో 29 అధికారాలకు గాను కేవలం 15,16 అధికారాలను మాత్రమే తెలుగుదేశం పార్టీ ఇచ్చింది. ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చే నిధుల్ని వాడుకున్నారు. అది వేరే విషయం. టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన నిధులన్నింటిని ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేసేశారు. అది సెపరేట్ ఇష్యూ అనుకోండి. అయితే, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులయితేనేమి, ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చే నిధుల విషయం అయితేనేమి సక్రమంగా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. మనం ఏ గ్రామ స్వరాజ్యం కావాలని కోరుకున్నామో, గ్రామ పంచాయితీలు వంటి స్థానిక సంస్థలకు నిధులు, విధులు కావాలని కోరుకున్నామో, ఆ దిశగా మనం తు.చ. తప్పకుండా చర్యలు చేపట్టి, అమలు చేయవలసిన బాధ్యత మన మీద ఉందనే మాట నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఆలోచన చేస్తున్నారు. తప్పకుండా చేస్తారనే విశ్వాం ఉంది. తొందరలోనే ఏదో ఒక కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా మనం గ్రూప్ I, II, IV పోస్టులను ప్రస్తుతం భర్తీ చేస్తున్నాము. అది మంచి నిర్ణయమే. అయితే సర్వీస్ కమీషన్ మెంబర్ల ఖాళీలు ఉన్నాయి. There are 5-6 vacancies of Members అని అంటున్నారు. అందువల్ల స్పీడ్ అప్ కావడం లేదనే పద్ధతిలో చెపుతున్నారు. I request the Government and the Hon'ble Chief Minister to take steps to fill up the posts of Members of Public Service Commission. Even though, it is a discretionary matter, it can be done at any time but I request the Government to look into it.

ఇక కంప్యూటరీకరణ విషయానికి వస్తే, I would like to say one or two words on computerization. ఎక్కడకు వెళ్లినా సరే, సెక్రటేరియట్‌కు వెళ్లినా కంప్యూటర్లే కనపడుతున్నాయి. నేను అంటున్నాను, ఈ కంప్యూటర్ల ద్వారా కిందిది పైకి పోవచ్చు, పైది కిందకు పోవచ్చు. సర్వీసు కమీషన్‌లో అలా మార్పులు చోటు చేసుకున్నాయి. అయితే నేను అంటున్నాను -- కంప్యూటరీకరణ చేస్తూనే, manual file ను కూడా నిర్వహించే ఆలోచన పెట్టుకుంటే మంచిదని మీకు మనవి చేస్తున్నాను. రేపొద్దున ఏ రికార్డు ఎట్లా తారుమారు అయినా, ఏ ఆర్డర్ కిందా మీదా అయినా, మనకు సమస్య ఉండదు. నాకు తెలుసు --పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌లో మొన్న ఇలాగే జరిగింది. మనం చెప్పింది ఒకటి, జరిగింది ఒకటి. అందువల్ల కంప్యూటర్ ఫైల్‌తోపాటు, manual script ను కూడా మేయిన్‌టేయిన్ చేసే సిస్టమ్‌ను రూపొందించాలి. కంప్యూటర్లకు నేను వ్యతిరేకం కాదు. ఏదో 20,30,40 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. కొత్తగా బ్రాడ్ బ్యాండ్ అంటున్నారు. నెట్‌వర్క్ అన్నారు. దీని విషయంలో హైకోర్టు స్టే ఇచ్చింది. దాని గురించి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా, ఒక పర్టిక్యులర్ సెక్షన్ మీద అనేక ఎ.సి.బి. కేసులు నమోదు చేయబడ్డాయి. ఒక సెక్షన్ మీద విపరీతంగా కేసులు వచ్చాయి. ఈ కేసులన్నీ దాదాపు ఏడు నుంచి పది సంవత్సరాలు దాకా పెండింగ్‌లో ఉండిపోయాయి. మంచివాడా, చెడ్డవాడా, అవునా, కాదా, పనిష్మెంట్ ఇవ్వాలా వద్దా ఏదో ఒకటి త్వరగా ఎ.సి.బి. తేల్చేటట్లు చూడండి. There are large numbers of cases. ఒక పర్టిక్యులర్ వీకర్ సెక్షన్ మీద కేసులున్నాయి. I request

the Government to review the A.C.B. cases as to why they are pending for a long period అనేది కూడా ముఖ్యమంత్రిగారు ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు మీరు ఏ మెషినరీ ఏర్పాటు చేస్తారో, ఎలా చేస్తారో నాకు తెలియదు, కాని you have to think over the matter and see that the cases are disposed off very quickly. పనిష్మెంట్ ఇవ్వదలచుకుంటే ఇవ్వండి we are not asking you to exonerate them అనే మాట మీకు మనవి చేస్తున్నాను. But disposal of cases should be done very quickly.

తరువాత మరో ప్రధానమైనటువంటి అంశం ఏమిటంటే, ఎం.ఎల్.ఏ.లకు, ఆఫీసర్లకు మధ్య ఎక్కడ తేడా వస్తున్నదంటే, వారిద్దరి మధ్య ఒక అండర్‌స్టాండింగ్ రావడం లేదు. ఆఫీసర్లు ఏమనుకుంటారంటే, ఆ ....ఎం.ఎల్.ఏ.ల్లో కొంత మందికి ఏమీ తెలియదు, మనం ఏమి చెప్పినా చెలామణి అవుతుంది అని అనుకుంటున్నారు. వాస్తవాలు చెపుతున్నాను. ఎం.ఎల్.ఏ. ఏదైనా చెప్పితే, చేస్తామంటారు, చూస్తామంటారు, లేకపోతే ఫైల్ కనిపించడం లేదనో, ఫైల్ చూసి చెపుతామనో అంటారు. లేకపోతే మీ నంబరు ఇవ్వండి సార్, మేము తర్వాత తెలియపరుస్తామని అంటారు. అంతే ...........సంగతులు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, I request the Chief Minister to give direction to all the concerned people to give reply as to the action taken on the matters raised by the Ms.L.A.

(అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : మంత్రులే ఆన్సర్స్ ఇవ్వడం లేదు, ఇక ఆఫీసర్లు ఏమి ఇస్తారు?

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఎం.ఎల్.ఏ. వ్రాసిందీ ప్రతీది చేయాలని ఏమీ లేదు. అది గుర్తు పెట్టుకోండి. అందులో రీజనబుల్, అన్ రీజనబుల్ కూడా ఉండొచ్చు. అందుకని నేను ఏమంటున్నాను అంటే, అన్‌రీజనబుల్ అయితే, they can reject it and communicate it to the concerned M.L.A. If it can be done let the officials take it up immediately. అంతేకాని ఎం.ఎల్.ఏ. ఇచ్చిన ప్రతి రిప్రెజెంటేషన్ జరిగి తీరాలని మీరు అనుకోవద్దు. ఆ విధంగా చాలా విషయాలున్నాయి. అందువల్ల ఈ విషయాలన్నింటిని మనం కొంచెం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉందని మనవి చేసున్నాను.

తరువాత judiciary కు సంబంధించి ఒక మాట చెప్పాలి. There are large numbers of vacancies in judiciary. హైకోర్టులో వేకన్సీలున్నాయి. అట్లాగే జిల్లాకు సంబంధించి, డిస్ట్రిక్ట్ మున్సిఫ్ పోస్టులు, సబ్ జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మ.1.20

దానికి తోడు you have to contact High Court or the concerned people or by following the prescribed procedure you have to fill up these posts అనే మాట మనవి చేస్తున్నాను.

తర్వాత ఇంకొకటి, ట్రిబ్యునల్సు పెట్టారు. I may be permitted to say about the Tribunals also. ట్రిబ్యునల్ ఆర్డర్సును ఎప్పుడైనా చూస్తే they never give any specific order. They say to consider the matter. ఎంప్లాయీస్ ఏం జరిగినా ట్రిబ్యునల్‌కు పోతారు. డిసిప్లినరీ యాక్షను తీసుకుంటే పోతారు. ట్రాన్స్‌ఫర్ ఇచ్చినా ట్రిబ్యునల్‌కి పోయే పరిస్థితి ఉంటే, I am requesting the Government to go against the officers or the persons, who approach the

Tribunal or High Court about the transfer matters. Why he should go to the court even for transfer matters? కోర్టుకు పోయి స్టే తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితులలో ఎంప్లాయీస్ ఉంటే ఒకసారి ఆలోచించుకోవలసి ఉంది. అసలు ట్రిబ్యునల్ అవసరమా? తర్వాత హైకోర్టుకు పోయే అవకాశం ఉంది. You have to review whether there is any necessity of A.P. Administrative Tribunal. తర్వాత Judicial Activism ఉన్నాయి. ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను.

Last but not the least. ఇక హాస్పిటల్సు ఉన్నాయి. ఇది vast subject. ప్రైమరీ హెల్త్ సెంటర్సున్నాయి. In large number of cases కట్టిన క్వార్టర్సు పడిపోయేలా ఉన్నాయి. డాక్టర్సు ఉండరు. మందులు దొరకవు. 10 నుంచి 30 పడకల వసతి ఉన్నవి ఉన్నాయి. వీటికి ఏదో పద్ధతి ఆలోచించాలి. వీటిల్లో మందులు దొరకవు. బయటకు అమ్ముతారు. వీటిని స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరం ఉంది. నేను క్రిటిసైజ్ చేయడం లేదు. ఇవన్నీ ఫ్యాక్ట్స్. వీటిని చూడాల్సిన అవసరం ఉంది.

అట్లాగే రేషన్ కార్డ్స్. చాలా సంవత్సరాల నుంచి చెబుతున్నాను. ఎలక్షన్ల ముందు ఒక కోటీ 12 లక్షలున్నాయి. చంద్రబాబు నాయుడు గారు కోటి వరాలిచ్చారు. వాటిలో 30 లక్షలు మరుగుదొడ్లు. రేషను కార్డులు 25 లక్ష లున్నాయి. ఇంకా పేద వాళ్లకు కార్డులు లేవు. న్యాయంగా ధర్మంగా రావలసిన వాళ్లున్నారు. వాళ్లకి లేవు. ఉన్న వాళ్లకి ఎక్కువ ఉన్నాయి. ఒక వూళ్లో 100 ఇళ్లుంటే వారికి లేవు. అందుకే మినిస్టరు గారు రేషను కార్డుల గురించి ఎప్పుడూ చెబుతూవుంటారు, ఎంతవరకూ నిజం అనేది తెలియదు గానీ, I request the concerned Minister and the Chief Minister to take necessary action because this is a burning issue concerning the poor people అనేది మీరు ఆలోచించాలి. ఇది పెద్ద ఇష్యూ కాదు. నాకు తెలుసు, కార్డుల ఎన్యూమరేషను అడిగితే పంతుళ్ల చేత చేయిస్తారు. ఆయన వూరికి పోయి మధ్యలో కూర్చుని కరణాన్ని పిలిచి 'చెప్పవయ్యా రాసుకుంటాను' అంటాడు. సర్వే ప్రాపర్‌గా చేయాలి. అర్హులైన పేదవాళ్లకు కార్డులు ఇవ్వాలి. చాలామంది అర్హులున్నారు. ఈ రేషను కార్డులను ఆసుపత్రులో సౌకర్యాల కోసం 10-20 ఎకరాలున్న వాళ్లు, ఉద్యోగస్థులు తీసుకుంటున్నారు. దీన్ని ఆలోచించండి.

కిరసనాయిలు బయట బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. 'దీపం' వాళ్లకు కిరసనాయిలు లేదన్నారు. దీపాలు లేవు. కిరసనాయిలు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. There must be some regulating system - how we are going to control this? అనే పద్ధతి మనవి చేస్తున్నాను. These are burning issues of the public.

ఇక లైబ్రరీస్ ఉన్నాయి. ఎప్పుడో కట్టినవి ఇవి. అక్కడుండే మనిషి పుస్తకాలు, పేపర్లు ఉన్నాయి చదువుకోండి అంటాడు. నేను గవర్నమెంట్ రికగ్నయిజ్డ్ లైబ్రరీస్ గురించి చెబుతున్నాను. ప్రైవేటువి కావు. వాళ్లకు ఏ రూ.200 లేక రూ.300 ఇస్తారు. ఇక్కడ మినిస్టరు రాజ్యలక్ష్మి గారున్నారు, ముఖ్యమంత్రి గారున్నారు. లైబ్రరీస్‌ని మంచి పద్ధతిలో పెట్టాలని మనవి చేస్తున్నాను.

Education has become very costly affair today. ఇక పిల్లల్ని రూ.20 వేలు,30 వేలు, 40 వేలు పెట్టి మమ్మీ డాడీ స్కూల్సుకి పంపిస్తున్నారు. ఎంతమంది ప్రజానీకం అంత డబ్బు పెట్టి తమ పిల్లల్ని చదివించ గలరు? There must be some regularization of private education. ఇది ప్రైవేట్ ఎడ్యుకేషన్ గురించి. మా మనవడిని చేర్చుదామంటే రూ.30 వేలు, 40 వేలు అడిగితే నాకు చేత కాదన్నాను. LKG, UKG, 1st Class లకు ఈ పరిస్థితి. డబ్బున్న వాళ్లు చదివించుకుంటారు. కాని ఈ ఎడ్యుకేషన్ సిస్టం స్కూల్సు, హైస్కూల్సు, గ్రామరు స్కూల్సు -- whether it is school or college, we must regularize the education system. ఇది రెగ్యులేట్ చేయకపోతే విద్య వ్యాపారం అయిపోతుంది. పాపం అప్పట్లో ఎన్.టి. రామారావు గారు విద్య వ్యాపారం అయిపోయిందని బాధ పడ్డారు. తర్వాత ఇంజనీరింగు కాలేజీలు, డెంటల్

కాలేజీలు చాలా పెట్టారు. ఆయన చెప్పింది చంద్రబాబు నాయుడు చెయ్యలేదు. విద్య వ్యాపారం అయిపోయిందనే అభిప్రాయం చాలా మందికి ఉంది. ఇది ఖచ్చితంగా రెగ్యులేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ చాలా ఉన్నాయి.

Lastly, I am confident and I hope and trust that under the dynamic leadership of Dr.Y.S. Rajasekhara Reddy, we will fulfill the promises that Congress Party has made to the people. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆయన కోరుకుంటున్నాడు. ఆ రాజ్యం స్థాపిస్తానని చాలా మీటింగ్సులో పదే పదే చెబుతున్నాడు. ఆమె ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలు జయప్రదం చేస్తారని నమ్మకం ఉంది. I request the Government and the Chief Minister to have cohesive, transparent, responsive and accountable type of Government to the public అనే మాట కూడ మనవి చేస్తున్నాను. ఎన్నో ఆశలతో దళితులు, పేద వర్గాలు రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అవుతారు, మన కష్టాలు తీరుతాయని ఓటు వేశారు. అందువల్ల 185 సీట్సు గెలిచాము. తె.రా.స, కమ్యూనిస్టు పార్టీలు కాకుండా. రాజశేఖర రెడ్డి గారూ, డే అండ్ నైట్ వర్కవుట్ చేయండి. చరిత్రలో చిరస్థాయిగా ఉంటారు. ఏదో ముఖ్యమంత్రి అయ్యాం అంటే కాదు. ఏమీ అనుకోవద్దు ఇలా చెబుతున్నానని. వెనకటికి రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయి ఈ పనులు చేశారని చెప్పుకోవాలి. అశోకుడు, రెడ్డి రాజులు, వెలమ దొరలు పరిపాలించారు వెనకటికి. మంచి పరిపాలన చేసి, మంచి కార్యక్రమాలు చేస్తే అవి చెప్పుకుంటారు. సంజీవరెడ్డి గారి టైములో శ్రీశైలం డ్యాం వచ్చింది. బ్రహ్మానంద రెడ్డి గారి టైములో నాగార్జున సాగరు వచ్చింది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని, మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నాను.

ఇక చివరగా, it may be objectionable to some people here. I am a strong integrationist. ఆంధ్రప్రదేశ్ వచ్చి 50 ఏళ్లు అయింది. ఇంతకాలం కలిసి ఉన్నాం. న్యాయం, అన్యాయం ఎక్కడైనా జరిగితే, we are prepared to rectify it. గతంలో ఇందిరా గాంధీ గారు చెప్పారు. అప్పుడు 1969 యాజిటేషను వచ్చింది. 1971లో తెలంగాణా, ఎ.పి. యాజిటేషను వచ్చింది. పార్లమెంటులో ఇందిరా గాంధీ గారు ప్రసంగం చేశారు. I am not going to divide the state because if you consider one state, one district, ultimately other people will also raise such demands, then it will become like princely states. సమగ్రత చెడిపోతుంది. బ్రిటిషు వాళ్లు మనలో ఇంటిగ్రేషను లేకుండా చేసి ఆనాడు ఎన్ని చేసినా మనం కలిసి ఉన్నాం. ఇంటిగ్రేషన్ దెబ్బ తినకుండా ఉండాలి. అన్నీ ఉండాలంటే I stand for integration of the state. Further, with the permission of the Chief Minister, I would like to tell that the Congress Party has taken a decision to appoint the second S.R.C. We are for Second States Reorganization Committee. Thank you very much.

MR. SPEAKER: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow Friday, the 18th February, 2005

{Then the House adjourned at 1.30 p.m., to meet again at 8.30 a.m., on Friday, the 18th February, 2005}